# ప్రాథమిక విద్యలో డిప్లమా (D.El. Ed)

**కోర్సు - 506**

## సమ్మిళిత దృక్కోణంలో బాలల అవగాహన

నాల్గొవ భాగం

## బాలికలు మరియు బాలల హక్కులు


**జాతీయ సార్వత్రిక విద్యా సంస్థ**

A-24/25, ఇన్‌స్టిట్యూషన్ ఏరియా, సెక్టార్-62, నోయిడా

గౌతమ బుద్ధ నగర్, ఉత్తరప్రదేశ్- 201309,

వెబ్‌సైట్ : www.nios.ac.in

# కోర్సు - 506 "సమ్మిళిత దృక్కోణంలో బాలల అవగాహన"



క్రెడిట్ పాయింట్లు (8 = 6 + 2)

| భాగం | యూనిట్ | యూనిట్ పేరు | పాఠ్యాంశ అధ్యయన తరగతులు | | |
|---|---|---|---|---|---|
| | | | పాఠ్యాంశం | కృత్యం | ఆచరణాత్మక అభ్యసనం |
| భాగం-1 బాలల పెరుగుదల మరియు వికాసం : మౌలిక అంశాలు | 1 | బాలల అవగాహన | 6 | 3 | మీ పాఠశాల పిల్లల పెరుగుదల & వికాసంపై ప్రభావం చూపే కారకాలను గుర్తించడం |
| | 2 | అనువంశికత మరియు పరిసరాలు | 6 | 3 | – మీ తరగతిలోని అభ్యాసకులపై అనువంశిక ప్రభావాన్ని చూపే పట్టిక తయారీ<br>– మీ పాఠశాలలోని ఒక కుటుంబానికి చెందిన తోబుట్టువులపై పరిసరాల ప్రభావం చూపే లక్షణాలను గుర్తించండి. |
| భాగం-2 పిల్లల్లో వ్యక్తిత్వ వికాసం | 3 | మూర్తిమత్వ వికాసం – అంచనా | 8 | 4 | మీ తరగతిలోని అభ్యాసకుల మధ్య గల మూర్తిమత్వ లక్షణాలలోని వ్యత్యాసాలను గుర్తించండి. |
| | 4 | ఆలోచనా/చింతన నైపుణ్యాలు – అభివృద్ధి | 8 | 4 | మీ అభ్యాసకునిలో ప్రశ్నించే నైపుణ్యాన్ని వృద్ధి చేయడానికి చేపట్టిన చర్యలను గుర్తించండి. |
| | 5 | స్వీయ అభివృద్ధి | 10 | 5 | స్వీయ భావన అభివృద్ధిలో తరగతి గది స్థితిని గుర్తించడం |
| | 6 | పిల్లల్లో సృజనాత్మకత – అభివృద్ధి | 9 | 7 | మీ తరగతి గదిలో ఒక ఉపాధ్యాయునిగా సృజనాత్మకతను వృద్ధి చేయడానికి మీరు కల్పించిన పరిస్థితుల పట్టిక తయారీ |
| భాగం-3 సహిత విద్య | 7 | సహిత విద్య – ఉపోద్ఘాతం | 6 | 3 | మీ పాఠశాలలో సహిత విద్యను ప్రభావితం చేస్తున్న కారకాలపై పట్టిక తయారీ |
| | 8. | ప్రత్యేక అవసరాలు గల పిల్లలు – భావన | 7 | 4 | మీ పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల అభ్యసన ఆవశ్యకతను గుర్తించడం |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | 9. | ప్రత్యేక అవసరాలు గల పిల్లలు – విద్య | 9 | 6 | గృహ ఆధారిత విద్య యొక్క కార్యాచరణ ప్రణాళిక తయారీ |
| | 10. | అవలంబన నైపుణ్యాల అభివృద్ధి (DAS), సహాయ పరికరాలు (AS), ప్రత్యేక చికిత్సలు (ST) | 9 | 3 | మీ పాఠశాలలో ఏవైనా వైకల్యాలు గమనించినట్లయితే దానికి సంబంధించిన ప్రత్యేక చికిత్సలపై సెమినార్ నిర్వహణ |
| భాగం–4 బాలికలు మరియు బాలల హక్కులు | 11 | విద్యలో లింగ వివక్ష | 9 | 6 | లింగ సంబంధ అంశాలపై మీ పాఠశాల పాత్రను గుర్తించడం |
| | 12 | బాలికలను సాధికారపరచుట | 9 | 6 | మీ పాఠశాలలోని బాలికలలో జీవన నైపుణ్యాల అభివృద్ధిలో మీ పాత్ర గురించి పట్టిక తయారీ |
| | 13 | బాలికలు మరియు బాలల హక్కులు | 9 | 6 | మీ పాఠశాల మరియు పరిసర ప్రాంతాల్లో ఏవైనా బాలల హక్కుల ఉల్లంఘన జరిగి ఉంటే వాటిని గుర్తించడం |
| | | **బోధన** | **15** | | |
| | | **మొత్తం** | **120** | **60** | **60** |
| | | **పెద్ద మొత్తం** | **120+60+60 = 240 గం॥లు** | | |

## నాల్గొవ భాగం

## బాలికలు మరియు బాలల హక్కులు

**భాగం - యూనిట్లు**


యూనిట్ - 11 : విద్యలో లింగ వివక్ష

యూనిట్ - 12 : బాలికల సాధికారపరచుట

యూనిట్ - 13 : బాలికలు మరియు బాలల హక్కులు

## భాగం పరిచయం

### బ్లాక్ 4: బాలికలు మరియు బాలల హక్కులు

అభ్యాసకునిగా మీరు బ్లాక్ 4లో నేర్చుకునేవి: బాలికలు మరియు బాలల హక్కులు విద్యలో 'జెండర్' అంశాలకు సంబంధించి ఈ బ్లాక్‌లో మూడు యూనిట్లు ఉన్నవి. అవి 1. 'విద్యలో జెండర్' అంశాలు. 2. బాలికలను సాధికారపరచుట 3. బాలికలు మరియు బాలల హక్కులు. ప్రతి యూనిట్‌లోనూ విభాగాలు మరియు ఉప విభాగాలు ఉన్నవి. ఇంతకముందరి విభాగంలో బ్లాక్‌లలో మీరు ఈ క్రింది అంశాలు చదివారు. 1. బాలల పెరుగుదల మరియు అభివృద్ధికి సంబంధించిన ప్రాథమిక అంశాలు. 2. బాలల యొక్క వ్యక్తిత్వ అభివృద్ధి 3. ఉమ్మడి విద్య.

### యూనిట్ 11: విద్యలో లింగ వివక్ష

ఈ యూనిట్ చదివిన తర్వాత మీరు 'జెండర్' భావనను, జెండర్ మరియు లైంగికతల మధ్య భేదాన్ని అర్థం చేసుకోగలుగుతారు. లింగ వివక్ష మరియు మూలాలను, రూపాలను, దానికి గల కారణాలను గుర్తించగలుగుతారు. లింగ వివక్ష యొక్క పుట్టుకను మరియు చరిత్రను తెలుసుకోవడంతోపాటు జెండర్ సూచికలు, అనగా లింగ నిష్పత్తి, విద్య, ఆరోగ్యం మొదలగువాటిని గుర్తిస్తారు. లింగసమానతల గల సమాజాన్ని ఏర్పరరచడంలో ఉపాధ్యాయుని, యొక్క పాత్ర గురించి విపులంగా చర్చిస్తారు.

### యూనిట 12. బాలికలను సాధికారపరచుట

'సాధికారత' అనే భావనను క్షుణ్ణంగా అర్థం చేసుకునేలా ఈ యూనిట్ మిమ్ముల్ని సాధికారపరుస్తుంది. బాలకలను సాధికారపరచవలసిన ఆవశ్యకతను తెలియజేస్తుంది. బాలికలను సాధికారపరచడంలో విద్య యొక్క పాత్ర మీరు తెలుసుకుంటారు. బాలికలను సాధికారపచరుటకు అవసరమైన గుణాలను, ప్రమాణాలను మీరు గుర్తిస్తారు. స్త్రీలను మరియు బాలికలను సాధికారపరచడంలో వివిధ ఏజెన్సీల పాత్ర గురించి మీరు చర్చించగలుగుతారు.

### యూనిట్ 13: బాలికలు మరియు బాలల హక్కులు

మానవ హక్కులు మరియు బాలల హక్కులను గురించి తెలుసుకోవడానికి ఈ యూనిట్ మీకు సహాయపడుతుంది. బాలల హక్కులకు సంబంధించి ప్రధానంగా ఐక్యరాజ్య సమితి చేసిన ప్రయత్నాలు మరియు ప్రతిపాదనలను మీరు విశ్లేషించగలుగుతారు. విద్యాహక్కు చట్టం ఆర్.టి.ఇ. 2009 గురించి మీరు చర్చిస్తారు. లింగ వివక్షను నిర్మూలించవలసిన ఆవశ్యకతలను, బాలకార్మిక వ్యవస్థను రూపుమాపవలసిన బాధ్యతను గురించి చర్చిస్తారు. లింగ వివక్షను నిర్మూలించవలసిన ఆవశ్యకతను, బాలకార్మిక వ్యవస్థను రూపుమాపవలసిన బాధ్యత గురించి చర్చిస్తారు. బాలల హక్కులను పరిరక్షించడంలో మరియు ఉపాధ్యాయుని విధులు నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ఉపాధ్యాయులు ఎంత జాగ్రత్తగా ఉండవలెనో, ఎలాంటి ప్రముఖులైన పాత్ర పోషించవలెనో ఈ యూనిట్‌లో విపులంగా చర్చించబడుతుంది.

# విషయసూచిక


| క్రమ సంఖ్య | యూనిట్ పేరు | పేజీ నెంబరు |
|---|---|---|
| 1. | యూనిట్ - 11 : విద్యలో లింగ వివక్ష | 1 - 42 |
| 2. | యూనిట్ - 12 : బాలికలను సాధికారపరచుట | 43 - 65 |
| 3. | యూనిట్ - 13 : బాలికలు మరియు బాలల హక్కులు | 66 -91 |

నోట్స్

# యూనిట్-11: విద్యలో లింగ వివక్ష

## నిర్మాణం


11.0 పరిచయం

11.1 అభ్యసన లక్ష్యాలు

11.2 జెండర్ భావన

11.2.1 లైంగిక మరియు జెండర్ మధ్య వ్యత్యాసం

11.2.2 ఒక వ్యక్తి యొక్క జైవిక మరియు జెండర్ అర్హతలు

11.2.3 సాంఘిక సాంస్కృతిక నిర్మాణంగా జెండర్

11.3 లింగ వివక్ష

11.3.1 వివక్ష మరియు లింగ వివక్ష యొక్క అర్థం

11.3.2 లింగవివక్ష యొక్క మూలాలు మరియు రూపాలు

11.3.3 లింగవివక్షకు కారణాలు

11.3.4 లింగవివక్ష యొక్క మూలాలు మరియు దాని పుట్టుక

11.4 లింగ వివక్ష యొక్క స్థితి సూచికలు

11.4.1 లింగ నిష్పత్తి

11.4.2 విద్య

11.4.3 ఆరోగ్యం

11.4.4 శ్రమ జీవులలో భాగస్వామిగా ఉండటం

11.4.5 దురాగతాలు మరియు నేరం

11.4.6 లింగ వివక్షను అధిగమించుట

11.4.7 తరగతి గదులలో లింగ వివక్ష

11.4.8 లింగ వివక్షలేని సమాజాన్ని నిర్మించుటలో ఉపాధ్యాయుల పాత్ర

11.5 సారాంశం

11.6 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

11.7 ప్రాజెక్ట్ పని మరియు ప్రశ్నలు

11.8 సంప్రదింపు గ్రంథాలు

11.9 అభ్యసన కృత్యాలు

నోట్స్

## 11.0 పరిచయం

గత అధ్యాయాలలో మీరు పలురకాల నష్టపోతున్న సమూహాల గూర్చి, వారి సమస్యల గూర్చి చదివియున్నారు. ఉపాధ్యాయులు శ్రద్ధ పెట్టాల్సిన అవసరమున్న అలాంటి మరొక సమూహము 'బాలికలు మరియు స్త్రీలు'. కేవలం స్త్రీ లైంగికత కారణంగా బాలికలు మరియు స్త్రీలు తీవ్రమైన సాంఘిక అననుకూలతను ఎదుర్కొంటున్నారు. ఇది సమాజం పట్ల సరైన దృష్టి కలిగిన వారందరూ సమాజంలో, దేశంలో, ప్రపంచంలో చాలా పెద్ద మొత్తంలో అత్యధిక పరిగణలోకి తీసుకోవలసిన విషయం. స్త్రీలు ఎదుర్కొంటున్న అననుకూలతలు పలురకాలుగా భిన్నంగా ఉన్నవి. అందువల్ల మనం వాటిని వేరువేరుగా చర్చించాలి. మన కుటుంబాలను, సమాజాన్ని, దేశాన్ని మానవత్వం మరియు న్యాయం పరంగా మరింత సమున్నతపరచుకొనేందుకు ఈ సమస్యలను వెలికి తీసుకురావడం చాలా ముఖ్యం. సామాజిక, నైతిక మరియు ఆర్థికాభివృద్ధి దృష్ట్యా ఇలా చేయడం అనేది చాలా కఠినమైనదే అయినా అది తగు ఫలాలనిస్తుంది.

ఈ అధ్యాయంలో మనం స్త్రీ పురుషుల మధ్యనున్న అసమానతలు, వాటికి గల కారణాలు మరియు వాటి రూపాలను గురించి నేర్చుకుందాం. స్త్రీ పరుషులకొరకు మరింత మెరుగైన, సమానత్వంగల సమాజాన్ని నిర్మించుటకై మనం ఎంపికచేసుకోవలసిన పద్ధతులు, పనులు, తదితరాల గురించి కూడా చర్చిద్దాం. అలాగే స్త్రీ పురుషులు సమాన గౌరవాన్ని, సమాన అవకాశాలను పొందగల మెరుగైన ప్రపంచానికై కృషి చేయటంలో ఉపాధ్యాయులు మరియు పాఠశాల నిర్వహించాల్సిన అరుదైన, అద్భుతమైన పాత్ర గురించి కూడా చర్చిద్దాము.

## 11.1 అభ్యసన లక్ష్యాలు

ఈ అధ్యాయం చదివిన తరువాత మీరు చేయగలిగేవి:

- లైంగికత మరియు లింగ వివక్ష మధ్య వ్యత్యాసాన్ని చెప్పడం
- జైవిక అవసరాలకు మరియు జెండర్ అవసరాలకు ఉదాహరణలివ్వడం
- ఇచ్చిన ప్రవచనాల నుండి లైంగిక సంబంధిత మరియు జెండర్ సంబంధిత అంశాలను వర్గీకరించడం
- బాలురు మరియు బాలికల యొక్క ముఖ్యమైన సాంఘిక, సాంస్కృతిక యోగ్యతల యొక్క జాబితా తయారుచేయడం
- లింగ వివక్షకు అర్థాన్ని, కారణాల్ని వివరించడం
- లింగ వివక్షను ఖండించవలసిన అవసరాన్ని నొక్కిచెప్పడం
- సమాజంలో నెలకొని ఉన్న లింగ వివక్షను చూపడానికి చిత్రణ/వర్ణన/వాదన/ వాస్తవంల ద్వారా నిదర్శనాల్నివ్వడం
- లింగ వివక్షలేని సమాజాన్ని సృజించడంలో ఉపాధ్యాయుని యొక్క పాత్రను వివరించడం

## 11.2 జెండర్ భావన

### 11.2.1 లైంగిక మరియు జెండర్ మధ్య వ్యత్యాసం

'జెండర్' అనే పదాన్ని మీరెప్పుడైనా విన్నారా? కొంత మంది ఈ పదాన్ని ఒక వ్యక్తి యొక్క లైంగికతను తెలుపడానికి వాడతారు. అయినప్పటికీ ఈ రెండు పదాల అర్థాల మధ్య ఒక స్పష్టమైన విభజన ఉంది. ఏదైనా దరఖాస్తు ఫారం నింపేటపుడు దానిలో మీరు లైంగికతను పేర్కొనవలసియుంటుంది. మీరు మీ యొక్క లైంగికతను స్త్రీ అనిగానీ, పురుషుడు అనిగానీ సూచిస్తారు. అనగా 'లైంగికత' అనేది ఒక వ్యక్తి బాలుడా, బాలికా లేక స్త్రీయా, పురుషుడా అనే విషయాన్ని తెలియజేస్తుంది. ఆ వ్యక్తి బాలికా, బాలుడా, బాలికా, లేక స్త్రీయా, పురుషుడా అనే విషయం, వారి మధ్య తేడా ప్రత్యేకించి ఆయా వ్యక్తుల యొక్క పునరుత్పత్తికి సంబంధించిన అవయవాల మీద ఆధారపడి చెప్పబడుతుంది. ఉదాహరణకు స్త్రీలు గర్భసంచిని కలిగియుంటారు. ఇది వారియొక్క జీవసంబంధమైన అంశాలలో ఒక భాగం. అదే విధంగా పురుషులు ప్రొస్టేట్ గ్రంథిని కలిగియుంటారు. ఇది పురుషుల శరీరంలో ఒక భాగం. స్త్రీల, పురుషుల శరీరాల మధ్య ఇలాంటివే మరికొన్ని వ్యత్యాసాలున్నాయి. పునరుత్పత్తికి మరియు ఇంకా ఇతర శరీర విధులకు సంబంధించిన ఈ వ్యత్యాసాన్ని ప్రకృతియే ఏర్పరచింది. ఈ విధంగా ఒక వ్యక్తి లైంగికత అనేది ఆ వ్యక్తి యొక్క జీవసంబంధమైన లక్షణాల ఆధారంగా ఆ వ్యక్తిని స్త్రీగానో, పురుషునిగానో తెలియజేస్తుంది.

> 'లైంగికత' అనేది ఒక వ్యక్తి బాలుడా, బాలికా లేదా స్త్రీయా, పురుషుడా అనే విషయాన్ని తెలియజేస్తుంది. ఈ వ్యత్యాసం స్త్రీలలోగానీ, పురుషులలోగానీ జన్మతః సంక్రమించేది. ఇది వారి శరీరాలలో ఉన్న భేదాల మీద ఆధారపడి ఉన్నట్టిది. ఈ భేదాలు జైవికమైనవి మరియు సాధారణంగా మార్చలేనివి.

> మనం బాలురను, బాలికలను ఎలా వేరువేరుగా పరిగణిస్తున్నామో అదే 'జెండర్. ఇది వారు ఎదగడానికి వారికి మనం వేరువేరుగా కల్పిస్తున్న అవకాశాలకు సంబంధించినది. ఇది వారి పురోభివృద్ధి, సాంఘికత, సంస్కృతిలతో ముడిపడి ఉన్నట్టిది.

ఇప్పుడు మనం 'జెండర్' అనే పదాన్ని అర్థం చేసుకుందాం. ఈ సమాజం బాలికల నుండి బాలుర నుండి వేరువేరు రకాల ప్రవర్తనను ఆశిస్తుంది. సాధారణంగా బాలురు ధైర్యంగానూ, పౌరుషంగాను, దూకుడుగానూ ఉండాలని కోరుకుంటుంది. పురుషులు బయట తిరగాలని, పనిచేసి సంపాదించాలని అనుకుంటుంది. అతడు 'స్వయంపోషకుడు'గా తన కాళ్ళమీద తాను నిలబడాలని, తన కుటుంబాన్ని పోషించాలని సమాజం ఆశిస్తుంది. స్త్రీలు సాధారణంగా పిరికితనంతో ఉండాలని, అణకువగా, విధేయంగా ఉండాలని సమాజం కోరుకుంటుంది. స్త్రీలు 'ఇంటిని చక్కదిద్దేవారు'గా చూడబడతారు. ఇది సమాజంచేత తయారు చేయబడిన ఒక సాంఘిక ఏర్పాటు. అంతేకాని ఇది ప్రకృతి సహజంగా వచ్చినటువంటిది కాదు. సమాజం స్త్రీలకూ పురుషులకూ వేరు వేరు పనులను

నోట్స్

పురమాయించింది. పనిని 'స్త్రీలపని'గా 'పురుషుల పనిగా' (ఆడపని, మగపనిగా) విభజించింది. ఆయా పనులవల్ల లభించే విలువలు స్త్రీలకు, పురుషులకు వేరువేరుగా ఉంటూ అవి ఆయా హోదాలను, బాధ్యతలను, గౌరవాలను వారిరువురికి భిన్నంగా ఇస్తూ ఉంటాయి. దాంతోపాటు సమాజం స్త్రీలమీద, పురుషులమీద విభిన్నమైన ఆంక్షలను కూడా విధిస్తుంది. ఈ విధమైన సాంఘిక పరిస్థితుల వల్ల స్త్రీలలో, పురుషులలో ఉద్భవించే, కనిపించే వ్యక్తిత్వాన్నే మనం 'జెండర్' అని పిలుస్తున్నాము. ఆ విధంగా జెండర్ అనేది మనుగడలోనున్న ఒక సమాజం స్త్రీలనుండి, పురుషులనుండి వారి వారి అర్హతలను, పాత్రలను, విధులను ఏవిధంగా ఆశిస్తుందో తెలియజేస్తుంది. జెండర్ కాలాన్నిబట్టి, ప్రాంతాన్ని బట్టి, సంస్కృతినిబట్టి మారుతూ ఉంటుంది.

ఇప్పుడు మనం లైంగికత మరియు జెండర్‌ల మధ్య ప్రధానమైన భేదాలను అర్థం చేసుకుందాం.

| లైంగికత | జెండర్ |
|---|---|
| జీవసంబంధమైన నిర్మాణం కలిగినట్టిది | సాంఘిక-సాంస్కృతిక నిర్మాణం కలిగినట్టిది |
| ప్రకృతి చేత ఏర్పరచబడింది | సమాజం చేత ఏర్పరచబడింది |
| స్థిరమైనది | మార్పుచెందేది |
| వ్యక్తిగతమైనది | వ్యవస్థాపరమైనది |
| ఆధిపత్యరహితమైనట్టిది | ఆధిపత్యసహితమైనట్టిది |
| మార్పులేనట్టిది | మార్పుగలిగినట్టిది |

## 11.2.2 ఒక వ్యక్తి యొక్క జైవిక మరియు జెండర్ అర్హతలు

**ఒక వ్యక్తి యొక్క జైవిక అర్హతలు:** మనిషి సాధారణంగా స్త్రీగా లేదా పురుషునిగా జన్మిస్తాడు. ప్రకృతి స్త్రీకి గర్భధారణ, పిల్లల్ని కనడం (ప్రసవించడం) మరియు ఆ పిల్లలకు పాలివ్వడం వంటి అవకాశాలనిచ్చింది. ఈ విధుల కొరకు ప్రత్యేక అవయవాలు అవసరమయ్యాయి. అలాంటి అవయవ నిర్మాణం పురుషులలో లేనందువల్ల ఆ పనులు పురుషులకు ఇవ్వబడలేదు. అయినప్పటికీ పునరుత్పత్తి ప్రక్రియలో తమవంతు పాత్రను పోషించే అవయవాల నిర్మాణం పురుషులలో కూడా ఉంటుంది. ఈవిధంగా స్త్రీ పురుషులిరువురిలో పునరుత్పత్తి అవయవాలకు సంబంధించిన భేదాలు ప్రకృతి సహజమైనవి. స్త్రీలలో, పురుషులలో పునరుత్పత్తి ప్రక్రియతో సంబంధం కలిగిన కొన్ని అవయవాలు పటం1లో చూపబడినవి. పటాన్ని జాగ్రత్తగా పరిశీలించి, స్త్రీలలో, పురుషులలో పునరుత్పత్తి ప్రక్రియకు సంబంధించిన అవయవాల జాబితాను విడిగా వ్రాయండి.



నోట్స్




పటం 1: స్త్రీ, పురుషుల శరీర అవయవాల భేదాలు

ఇప్పుడు మనం స్త్రీపురుషుల మధ్య లైంగిక భేదాలకు సంబంధించిన అవగాహనను పెంచుకొనేందుకు ఉపకరించే కొన్ని ఉదాహరణల్ని పరిశీలిద్దాము. ఒక వయోజనుడైన పురుషుడు వీర్యకణాల్ని ఉత్పత్తిచేస్తాడు. అలాగే వయోజనురాలైన స్త్రీ అండాలను ఉత్పత్తి చేస్తుంది. ఈ అంశము సమాజంతోగానీ, సంస్కృతితోగానీ ఏవిధమైన సంబంధం లేనట్టిది. ఇది పూర్తిగా ప్రకృతి సహజమైనది. ఇది దేశం నుండి దేశానికి లేదా భిన్నమైన సంస్కృతిగల సమూహాల మధ్య కూడా మారనట్టిది. ఇప్పుడు మనం ఒక స్త్రీ మరియు ఒక పురుషుని మధ్య గల మరొక జీవ సంబంధమైన మార్పును పరిశీలిద్దాం. మనుషులలో xx క్రోమోజోముల జత అమరిక ఆ వ్యక్తి స్త్రీ కావడానికి, xy క్రోమోజోముల జత అమరిక ఆ వ్యక్తి పురుషుడు కావడానికి కారణమవుతాయి. స్త్రీలలో గర్భసంచి ఉండగా, పురుషులలో అది ఉండదు. శుక్రకణాలను ఉత్పత్తిచేసే సామర్థ్యం స్త్రీలలో ఉండదు. ఇప్పుడు మనం స్త్రీ పురుషుల మధ్య గల మరికొన్ని జీవసంబంధమైన భేదాలను పరిశీలిద్దాం.

**పురుషుడు**

1. యవ్వన ప్రారంభంలో గొంతు గంభీరంగా మారిపోతుంది.
2. ముఖం మీద వెంట్రుకలు (గడ్డం, మీసాలు) మొలుస్తాయి
3. శరీరంలో కండలు వచ్చే అవకాశముంటుంది
4. ఋతుక్రమం ఉండదు
5. ఇతరరములేవైనా....
6. .......................

నోట్స్

స్త్రీ

1. యవ్వన ప్రారంభంలో గొంతు, మధురంగా, కీచుదనంగా మారిపోతుంది.
2. యవ్వనంలో ఛాతీభాగం (రొమ్ములు) వృద్ధి చెందుతుంది
3. శరీరం మృదువుగా మారుతుంది
4. యవ్వనదశలో ఋతుక్రమం మొదలౌతుంది
5. ఇతరములేవైనా....
6. ......................

**ఒక వ్యక్తి యొక్క జెండర్ అర్హతలు:**

జైవిక భేదాలు, ఒక వ్యక్తి స్త్రీయా, లేక పురుషుడా అనే వాస్తవం ఆ వ్యక్తి ఏదైనా ఒక సాంఘిక కృత్యం లేదా పనిలో పాల్గొనుటలోగానీ, ఆ పనిలో విజయం సాధించుటలోగానీ ఎలాంటి పరిమితిని విధించవు. అయినప్పటికీ జీవనక్రమంలో అధికశాతం పురుషుల్ని ఒక విధమైన కార్యక్షేత్రంలోనూ, అధికశాతం స్త్రీలను వేరొక విధమైన కార్యక్షేత్రంలోనూ మనం చూస్తున్నాం. ఎందుకిలా జరుగుతోంది? కొన్ని రకాల పనులు పురుషులు మాత్రమే చేయాలని, మరికొన్ని పనులు స్త్రీలు మాత్రమే చేయాలని సమాజం యోచిస్తోంది. ఉదాహరణకు వ్యవసాయంలో హలం పట్టుకుని పొలందున్నే పనిలో స్త్రీలను చాలా అరుదుగా మాత్రమే మనం చూడగలం. చాలా మంది పొలం దున్నటాన్ని 'పురుషుల పని'గా భావిస్తారు. అదే విధంగా ఇంట్లో పిల్లల యొక్క, కుటుంబ సభ్యుల యొక్క బట్టలను ఉతికేపనిని పురుషులు చేయడం మనం చాలా అరుదుగా చూడగలం. సాధారణంగా ప్రజలు దీనిని 'స్త్రీల పని'గా భావిస్తారు. ఇంటికి సంంధించిన పనులు చక్కబెట్టడం అనేది బాలికలు, స్త్రీల పనిగా మరియు బయటకు వెళ్ళి చేసే ఏపనైనా, వ్యవహారమైనా బాలురకు, పురుషులకు సంబంధించినదిగా వాడుకలో ఉంది. అలాగే 'కష్టమైన పనులను' పురుషులు చేస్తారని, 'తేలికైన పనులను' స్త్రీలు చేస్తారని మనం నమ్ముతుంటాం. అంతేకాదు, నర్స్‌గా, టీచర్‌గా, ఆయాగా పనిచేసే ఉద్యోగాలు ఆడవారికి తగినవని కూడా మనం విశ్వసిస్తాం. మరికొన్ని ఇతర ఉద్యోగాలు మగవారు చేస్తేనే బాగుంటుందని అనుకుంటాం. వీటి మీద మీ దృక్పథం ఏమిటి?

మనకు స్త్రీ, పురుషుల లక్షణాల మీద కూడా కొన్ని భావనలున్నాయి. ఈ భావనలు వ్యక్తియొక్క లైంగికతతో ఏవిధంగానూ సంబంధం అవసరం లేనటువంటివి. సమాజం మాత్రం ఈ విధమైన పాత్రల్ని, పనులను, లక్షణాలను, ఊహల్ని ఒక వ్యక్తి యొక్క లైంగికతను బట్టి నిర్దేశిస్తుంది. సమాజం చేత, సంస్కృతిచేత నిర్దేశించబడి వ్యక్తులు పోషించే పాత్రలలో, భావజాలంలో, పనులలో భేదాలు 'జెండర్ వ్యత్యాసాన్ని' నెలకొల్పుతున్నాయి. మరికొన్ని ఉదాహరణల ద్వారా దీనిని మనం మరింత లోతుగా అవగాహన చేసుకోగలం.

నోట్స్

సాధారణంగా ఈ సమాజం ఆడపిల్లలు మృదువుగా, మర్యాదగా, పొందికగా, విధేయంగా, అణకువగా తదితర లక్షణాలతో ఉండాలని వాంఛిస్తుంది. అదే సమయంలో మగ పిల్లలు మాత్రం ధైర్యంగా, పౌరుషంగా, బలంగా, దూకుడుగా, పట్టుదలగా, తదితర లక్షణాలతో ఉండాలని వాంఛిస్తుంది. ఎందుకు మనం ఇలా అబ్బాయిల ప్రవర్తన, అమ్మాయిల ప్రవర్తన కంటే భిన్నంగా ఉండాలని ఆశిస్తున్నాం? ఈ భేదాలు ప్రకృతి సహజమైనవి కావు. సమాజం చేత చొప్పించబడినటువంటివి. ప్రకృతి సహజమైనవి కాకుండా, ఈ విధంగా బాలికలు, బాలుర మధ్య సృష్టించబడిన భేదాలనే 'జెండర్ భేదాలు' అంటారు. బాల్యంలో బాలురు, బాలికల మధ్య పుట్టుకతో వచ్చిన భౌతిక లక్షణాలలో తప్ప, ఏవిధమైన ఇతర వ్యత్యాసం కనిపించదు. అయినప్పటికీ యవ్వనదశ వచ్చేసరికి ఇరువురి మధ్య శారీరక భేదాలు చాలా స్పష్టంగా కనబడతాయి. ఇంకా, వారు పెరిగి పెద్దవారవుతున్నకొద్దీ వారి వారి సామాజిక, మానసిక లక్షణాలు ప్రస్ఫుటమవుతాయి. అలాంటి కొన్ని లక్షణాలు ఈ క్రింది పట్టికలో ఇవ్వబడినవి.



పటం 2: బ్యాటు, బంతి, కారు లేదా జీపు వంటి ఆటవస్తువులు బాలురకు మరియు అమ్మాయి బొమ్మలు, చిన్న బిందెలు, వంట సామగ్రి వంటి ఆట వస్తువులు బాలికలకు.

| కారకాలు | పురుషులు | స్త్రీలు |
|---|---|---|
| లైంగిక | బలమైన | పొందికైన మరియు బలహీనమైన |
| శారీరక | మొరటుగా, బలంగా, వజ్రసదృశముగా, రాటుదేలినదిగా | నునుపుగా, బలహీనంగా, మృదువుగా మరియు సున్నితముగా |
| సాంఘిక | ప్రధాన సంపాదనాకర్త, కుటుంబ యజమాని, సమాజంలో నాయకుడు, నడిపించుటకు, నాయకత్వం వహించుటకు పుట్టినవాడు, నియంత్రించేవాడు, నిర్ణాయకుడు, గంభీరకంఠము, ఆలోచనలోనూ, | ఆదర్శమాతృమూర్తి, ఇల్లాలు, చెల్లెలు, త్యాగమూర్తి, సేవలు చేయుటకు ఉద్దేశించబడినది, నియంత్రించబడేది. వనరులను వినియోగించేది, మధుర మైన కంఠము, ఆలోచనలోను, పనిలోను, పురుషునిపై ఆధారపడేది |

| | | |
|---|---|---|
| | పనిలోనూ సర్వస్వతంత్రుడు, యాంత్రికమైన, బరువైన పనులలో దిట్ట, గణితంలో, విజ్ఞానశాస్త్రంలో పట్టు ప్రాపంచికంగా జ్ఞాని .... | దయామయి, సున్నితమైనది, అందమైనది, ఒక అంతర్భాగంగా ఒదిగిపోయే స్వభావం, యాంత్రికమైన, బరువైన పనులలో బలహీనురాలు, అజ్ఞాని .......... |
| మానసిక | ఉన్నతమైన హేతువాది, సాంఘిక ప్రజ్ఞలో ఉన్నతుడు, మోసపూరిత స్వభావం, అసహనం, అంతరాయం, తొందరపాటు. నిర్లక్ష్యధోరణి, శరీరంపట్ల లెక్కలేని తనం, తెంపరితనం, శక్తివవంతుడు, చూడటానికి బాగుండాలనికోరుకుంటాడు. | అతి ఉద్రేకపరురాలు, సాంఘిక ప్రజ్ఞలో నిమ్నత, ఉద్రేకపడే స్వభావం, సహనం, సంయమనం, మౌనం, జాగ్రత్తపరురాలు, తన శరీరంపట్ల చైతన్యవంతురాలు, సర్దుబాటు ధోరణి, క్రుంగిపోవుట, డబ్బు మరియు హోదాలను కలిగి ఉండాలని కోరుకుంటుంది. |

సమాజం బాలికలను, బాలుడిని వేరువేరు విలువలతో చూస్తుంది. ఉదాహరణకు చాలా మంది ఇండ్లలో అబ్బాయి పుట్టుక ఒక వేడుకను తలపిస్తుంది. కానీ, అమ్మాయి పుట్టుక అంత సంతోషకరమైన సందర్భం కాదు.

ఇది ఇలా ఎందుకుంది? మనం అబ్బాయిలను, అమ్మాయిలను వేరువేరుగా పెంచుతున్నాం. మనం శిక్షించడానికిగానీ, మెచ్చుకోవడానికిగానీ అబ్బాయిలను, అమ్మాయిలను వేరువేరు సందర్భాలలో పరిగణిస్తాం. ఒకే కారణానికి ఒకరిని అభినందిస్తాం, ఒకరిని నిందిస్తాం. అబ్బాయిని మెచ్చుకునే ఒక కారణానికి వ్యతిరేకమైన అంశంలో అమ్మాయిని మెచ్చుకుంటాం. ప్రజలు ఈ విధంగా ప్రవర్తించడానికి కారకులెవరు? ఇది మళ్ళీ జెండర్ సంబంధమైన వ్యత్యాసం. ఆడ పిల్లలు క్రికెట్ బ్యాటు, బంతిలతో మరియు కారు, జీపు బొమ్మలతో ఆడగలరు. అమ్మాయిల బొమ్మలతో, వంట సామగ్రి బొమ్మలతో మగపిల్లలు కూడా ఆడగలరు. వాళ్ళకది సంతోషాన్నిస్తుంది కూడా. అయినప్పటికీ వారలా చేయడానికి, ఆయా విషయాలలో వారికి ప్రోత్సాహం చాలా అరుదుగా లభిస్తుందనే చెప్పాలి.

ఇల్లుదాటి బయటికి వెళ్ళి చేసే పనులలో పాల్గొనే అవకాశం ఆడపిల్లలకు, మగపిల్లల కన్నా ఎక్కువ దూరంలో ఉంది. అబ్బాయిలను బయటికి వెళ్ళి తిరిగిరావాలని ప్రోత్సహించే తల్లిదండ్రులు, అమ్మాయిలను మాత్రం ఇంట్లోనే ఉండిపోవాలని ప్రోత్సహిస్తారు. ఇవన్నీ కూడా అబ్బాయిల, అమ్మాయిల వ్యక్తిత్వాల మీధ ప్రభావాన్ని చూపుతాయి.



నోట్స్

### 11.2.3 సాంఘిక సాంస్కృతిక నిర్మాణంగా జెండర్

జెండర్ భేదాలనేవి సాంస్కృతికంగా ప్రభావితం చేయబడి, సాంఘికంగా నిర్మాణం చేయబడినట్టివి. ఈ కారణంగానే రకరకాల సంస్కృతుల నడుమ ఈ జెండర్ భేదాలు, అవి పోషించే పాత్ర భిన్నంగా ఉండటాన్ని మనం చూడవచ్చు. ఉదాహరణకు, మనం దేశంలోని చాలా ప్రాంతాలలో సాధారణంగా స్త్రీలు చీర ధరిస్తారని, అలాగే పొడవాటి జుట్టు పెంచుకుంటారని, జడవేసుకుంటారని భావిస్తాము. కానీ కొన్ని కొన్ని రకాల సంస్కృతులలో పొట్టిబట్టలు ధరించడం (మిడ్డీ, లంగా, చొక్కా వంటివి) మరియు జుట్టు కత్తిరించుకోవడం స్త్రీలకు పరిపాటి. ప్రజలు తమ జీవనవిధానం మెరుగవుతున్నకొద్దీ జెండర్ పోషించే పాత్రను, జెండర్ పట్ల గల అంచనాల్ని వారికివారే క్రొత్తగా నిర్వచించుకుంటూ ఉంటారు.

పిల్లలు వారి జీవితపు తొలిదశలోనే జెండర్‌పరంగా తమనుతాము వర్గీకరించుకుంటారు. ఇలా మొదలైన నేర్చుకోవడంలో భాగంగా పిల్లలు వారివారి 'పురుషత్వ' గుణాలను మరియు 'స్త్రీత్వ' గుణాలను ప్రదర్శించడం అలవాటు చేసుకుంటారు. బాలురు తమతమ భౌతిక మరియు సాంఘిక వాతావరనాన్ని నియంత్రించడానికి తమ యొక్క శారీరక దృఢత్వము మరియు ఇతర నైపుణ్యాల ద్వారా ప్రదర్శించడం నేర్చుకుంటే, అదే సమయంలో బాలికలు తమనుతాము ఇతరుల చేత ప్రదర్శనా వస్తువులుగా చూడబడటాన్ని నేర్చుకుంటారు. ఇదివరకే సమాజంలో మనుగడలో నున్న విధానాల్ని తాము ఇతరులతో ప్రత్యేకంగా గుర్తించినపుడు వాటిని అనుసరించడం ద్వారా పిల్లలు తమ యొక్క సొంత మరియు ఇతరుల యొక్క జెండర్ ప్రవర్తనల్ని తమకు తామే సమానంగా మలచుకుంటారు. మరియు నియంత్రించుకుంటారు. అలా వారు అనుసరించే ఇతర వ్యక్తులలో ముఖ్యమైనవారు తల్లిదండ్రులు, ఇరుగుపొరుగువారు, ఉపాధ్యాయులు, స్నేహితులు, ఇంకా సినిమాలు, వార్తాపత్రికలు, వార్తలు, ప్రకటనలు, కార్యక్రమాలు తదితర ప్రచార ప్రసార సాధనాల ప్రదర్శనలు ముఖ్యమైనవిగా ఉంటాయి. జెండర్ వేర్పాటు పనులు అనేవి స్త్రీ పురుషులలో జెండర్ భేదాలు తప్పనిసరి అవసరమనే నమ్మకాన్ని సృష్టిస్తాయి. సమాజము, సంస్కృతి, స్త్రీ పురుషులకు వేరువేరు విలువల్ని ఆపాదించి పెట్టినందువల్ల, తదనుగుణమైన అలవాట్లు, ఆచరణ, నమ్మకాలు, నియమ నిబంధనల ద్వారా ఈ జెండర్ భేదాలు ఇంకా శక్తివంతంగా తయారవుతాయి. స్త్రీ పురుషులను రెండు భిన్న వ్యతిరేక వర్గాలుగా పరిగణించడం వల్ల, అది వారిరువురూ కూడా ఒకరినొకరు ఈ జెండర్ భేదాలను తిరిగి ప్రవేశపెట్టుకోవడానికి దారితీస్తుంది. బాలురు, బాలికల నడుమ ఈ జెండర్ భేదాలనేవి అత్యధికంగా వారు నేర్చుకున్న ప్రవర్తన నుండే అబ్బుతాయి. ఇది సామాజికీకరణ మరియు సంస్కృతీకరణల యొక్క ఒక ఫలితం. అందువల్లనే మనం 'జెండర్' ను ఒక సాంఘిక–సాంస్కృతిక నిర్మాణంగా పేర్కొంటాము.

నోట్స్

### మీ ప్రగతిని సమీక్షించుకోండి 11.1

1. ఈ క్రింది ప్రవచనాలు సత్యమో, అసత్యమో పేర్కొనండి. వాక్యానికి చివర ఇవ్వబడిన ఖాళీ స్థలంలో మీ యొక్క స్పందనను వ్రాయండి.

అ) జెండర్ లక్షణాలనేవి ప్రకృతి సహజైన భేదాలు -------

ఆ) స్త్రీగా లేదా పురుషునిగా ఉండటం అనేది ఒక జీవ సంబంధమైన యోగ్యత -------

ఇ) జెండర్ యోగ్యత ఒక సమాజం నుండి మరొక సమాజానికి మారుతూ ఉంటుంది -------

ఈ) ఒక వ్యక్తి యొక్క లైంగికత మారేది కాగా జెండర్ మాత్రం స్థిరంగా ఉంటుంది -------

ఉ) జెండర్ అనేది సామాజికీకరణ మరియు సంస్కృతుల ఉత్పాదన -------

ఊ) ఒక స్త్రీగా ఉండటం అనేది ఒక వ్యక్తికి దానికదే నష్టం కలిగించే అంశం -----

2. ఈ క్రిందివానిని జైవిక యోగ్యతలుగా మరియు జెండర్ యోగ్యతలుగా వర్గీకరించండి.

అ) స్త్రీల కంటే పురుషులు తెలివైనవారు.

ఆ) పిల్లల ఆలనాపాలనా భారాన్ని స్త్రీలే భరించాలి.

ఇ) స్త్రీల కంఠస్వరము, పురుషుల కంఠస్వరము కంటే మృదువుగా, కీచుదనంగా ఉంటుంది.

ఈ) స్త్రీల కంటే పురుషులలో ఆత్మవిశ్వాసం ఎక్కువ.

ఉ) కొన్ని రకాల సాంఘిక పనులు స్త్రీలకు తగినవిగా ఉండవు.

ఊ) బాధను, నొప్పిని తట్టుకోగలిగే శక్తి స్త్రీ కంటే పురుషులకు ఎక్కువ.

ఎ) పురుషులు ఇఎ క్రోమోజోములను, స్త్రీలు ఇఇ క్రోమోజోములను కలిగియుంటారు.

ఏ) ఒక స్త్రీకి ఆమె రూపం మరియు వ్యక్తిత్వం మిగతా అన్నింటికంటే చాలా ముఖ్యమైనవి.

ఐ) కొన్ని ఉద్యోగాలు పురుషులకంటే స్త్రీలకు ఎక్కువ తగినవిగా ఉంటాయి.

ఒ) ఇంటి పని అనేది బాలికలందరి మరియు స్త్రీలందరి కర్తవ్యం.

ఓ) స్త్రీకి మారుపేరు అసూయ.

## 11.3 లింగ వివక్ష

మనం బాలికలను, బాలురను సమానంగా చూడటం లేదు. సామాజిక, రాజకీయ, ఆర్థిక మరియు విద్యాసంబంధమైన తదితర కార్యకలాపాలలో పాల్గొనుటకు స్త్రీ పురుషులకు సమాన అవకాశాలు లభించడం లేదు. ఎందుకు? మీరెప్పుడైనా దీని గురించి ఆలోచించారా? మానవ జీవితంలోని ఈ

రంగాలలో పురుషులతో సమానంగా నిలబడటానికి స్త్రీలు అనర్హులా. అసమర్థులా? ఒక బాలికగా లేదా స్త్రీగా ఉండటం అనేది ఏ విధంగానూ వారి సామర్థ్యాన్ని అడ్డుకోదు. కానీ, దీనికి వ్యతిరేకంగా అనేక రంగాల్లో స్త్రీలు బాగా చేయదగిన పనులు విషయంలో కూడా వారిని అడ్డుకుంటున్నారు. అవకాశాలను అడ్డుకోవడం, పక్షపాతంతో వాటని లాగేసుకోవడం అనేది వివక్షత. ఇప్పుడు మనం ఈ భాగంలో జెండర్ పక్షపాతం యొక్క అర్థాన్ని మరియు అది బాలబాలికలపైన ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందనే విషయాన్ని అధ్యయనం చేద్దాం.

## 11.3.1 వివక్ష మరియు లింగ వివక్ష యొక్క అర్థం

ముందుగా 'వివక్ష' అనే పదం యొక్క అర్థాన్ని ఒకటి, రెండు ఉదాహరణల ద్వారా అర్థం చేసుకుందాం. ఒక గ్రామంలో షెడ్యూల్డ్ కులానికి చెందిన ప్రజలను ఊరిలోని బావి వద్ద నుండి నీరు తోడుకొని వెళ్లడానికి అనుమతించరు. కానీ మిగతా అందరూ ఆ బావినుండి స్వేచ్ఛగా నీరు తోడుకొని వెళ్తారు. ప్రజలందరికీ నీరు అనేది ఒక ప్రాథమిక అవసరం. కానీ, కొందరిని మాత్రం సమీపంలోని బావి నుండి నీరు తోడుకోనివ్వకపోవడం అనేది ఆ ప్రజల మధ్య ఒక వ్యత్యాసాన్ని, నిష్ప్రయోజనాన్ని నెలకొల్పుతుంది. ఇది కులపరమైన వివక్ష. మనం ఇంకొక ఉదాహరణను చూద్దాం. ఇద్దరు వ్యక్తులు సమాన సామర్థ్యాలను కలిగి, వారిలో ఒకరు నలుపురంగు చర్మాన్ని, మరొకరు తెలుపురంగు చర్మాన్ని కలిగియున్నారనుకుందాం. మనం ఒక పని కొరకు వారిరువురిలో ఒకరిని ఎంపిక చేసుకోవాలి. అపుడు కేవలం చర్మం యొక్క రంగు కారణంగా ఒక వ్యక్తిని ఎంపిక చేసుకోకపోవడం అనేది వివక్షాపూరితమైన చర్య అవుతుంది.

ఐక్యరాజ్యాల స్థితిపత్రం వివక్ష గురించి ఒక నిర్వచనాన్ని చేర్చింది. అదేమిటంటే "వివక్షకు సంబంధించిన ప్రవర్తనలు అనేక రూపాల్లో ఉంటాయి. కానీ అవన్నీ ఒక ప్రత్యేకతనివ్వడం లేదా తిరస్కరించడం అనే ప్రక్రియ నిర్మాణంలో నిమగ్నమవుతాయి." ఈ విధంగా వివక్ష అనేది ఒక వ్యక్తినిగానీ, ఒక సమూహాన్నిగానీ "వారు ఒక ప్రత్యేక సమూహానికి చెందినవారు" అనే ఏకైక కారణం వల్ల వారిని భేదంగా చూడటం లేదా వ్యత్యాసంగా పరిగణించడం అవుతుంది. వివక్ష అనేది వ్యక్తుల యొక్క ప్రతిభను, శక్తిసామర్థ్యాలన్ని, అవసరాలను, ప్రాముఖ్యతను నిర్లక్ష్యం చేస్తుంది. వివక్ష అనేది ఒక నిగూఢమైన వ్యతిరేకార్థమును కలిగినటువంటిది. ఇది అన్యాయంగా, పక్షపాతంతో ఒక ప్రత్యేక సమూహాన్ని ఇతర సమూహాలకంటే తక్కువ భావనతో, నిరాదరణతో, చులకనగా చూస్తుంది. మరియు అలా చూడటాన్ని ప్రేరేపిస్తుంది. మీరు మీ ప్రాంతంలో ఏదైనా వివక్షను గుర్తించారా? గుర్తించినట్లయితే వివక్ష గల అంశాలను ఒక జాబితాగా వ్రాయండి. ఇలాంటి వివక్షాపూరిత ఆచరణకు దారితీస్తున్న పరిస్థితులను, కారణాలను, ప్రత్యేకించి పక్షపాతమును గురించి ఆలోచించండి.

ఇప్పుడు మనం లింగ వివక్ష గురించి చర్చిద్దాం. లింగ వివక్ష అనేది ఒక వ్యక్తి యొక్క లైంగికత కారణంగా చూపబడుతున్న పక్షపాతము వల్ల ఏర్పడుతున్న వివక్ష. ఇది కేవలం లైంగికత అనే ఏకైక అంశాన్ని ఆధారంగా చేసుకొని వ్యక్తులను అనుమానంగా పరిగణించడానికి సంబంధించినది. లింగ వివక్షను కొన్నిసార్లు లైంగికతత్వం లేదా జెండర్ అని కూడా పరిగణిస్తారు. పరస్పర భిన్నమైన

నోట్స్

లైంగికత కలిగిన వారి మధ్య లైంగికత కారణంగా తద్విరుద్ధమైన పరిగణించకూడని అసమాన ధోరణి (ఒకవేళ ఆ వ్యక్తి వేరొక లైంగికత కలిగియుంటే దానిని అనుభవించవలసిన అవసరం రానట్టిది) సంభవించడానికి ఎక్కడ అవకాశముందో అలాంటి ఏ సాంఘిక పరిస్థితులలోనైనా లైంగికత్వము లేదా లింగ వివక్ష సంభవిస్తుంది. ఒక నిర్దిష్టమైన లైంగికత కలిగినవారిపట్ల అవలంబించే చులకన భావం, నిరాదరణ, తప్పుడు విధానం, అలవాటు లేదా నమ్మకం అనేవి స్త్రీ పురుషుల మధ్య సమానత్వాన్ని ధ్వంసం చేస్తాయి. తత్ఫలితంగా ఒక నిర్దిష్ట సమూహం యొక్క అవకాశాలు అడ్డుకోబడటం మరియు వారిపై అవసరం లేని ఆంక్షలు విధించబడటమే లింగవివక్ష అవుతుంది. ఇది పక్షపాతం యొక్క రూపాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. అలాగే, ఆయా సందర్భాలను, పరిస్థితులను బట్టి చట్టవిరుద్ధం కూడా అవుతుంది. కొన్ని సందర్భాలను చాలా నిశితంగా పరిశీలించవలసియుంటుంది. బాలబాలికలకు విడివిడిగా మరుగుదొడ్లను నిర్మించడం అనేది వివక్ష పరిధిలోనికి చేర్చబడదు. దానికి బదులుగా ఆ పని లైంగిక సున్నితత్వాన్ని పరిగణలోకి తీసుకోవడాన్ని సూచిస్తుంది.




పటం 3లో చూపినట్లుగా కొన్ని సార్లు వివక్ష స్పష్టంగా ఉండదు. అది ఏ అంశానికైనా ఎంపికలు జరుగుతున్నప్పుడు బయటపడుతుంది. అక్కడ వివక్షకు ఏ కారణము, హేతుబద్ధత ఉండనక్కర్లేదు. మీకెప్పుడైనా వివక్షాపూరిత ప్రకటనలు తారసపడ్డాయా?

ఒక కుటుంబంలోని ఒక బాలిక తన స్నేహితుని/సేహితురాలి ఇంటికివెళ్ళి తన ప్రాజెక్టు పూర్తిచేసుకోవాలి అనుకుంటుంది. ఆమె అలా వెళ్ళుటకు నిరాకరించబడుతుంది. లేదా చీకటిపడకముందే తొందరగా ఇల్లుచేరాలనే నిబంధనతో అనుమతించబడుతుంది. బాలుర విషయంలో ఇలాంటి ఆంక్షలు ఉండవు. ఒక్కమాటలో చెబితే, కేవలం ఆమె 'బాలిక' అయినందువల్లనే అలాంటి పనులకొరకు అనుమతించబడటం లేదు.

ఇంకొక విశేష సందర్భాన్ని పరిశీలిద్దాము. కొన్ని సంస్కృతులలో స్త్రీలు వాహనాల్ని నడుపకూడదు. అందేకాదు, తమ అతిదగ్గరి సంబంధీకులైన స్త్రీలను తప్ప పురుషులు ఇతర స్త్రీలను తమ వాహనంపై తీసుకెళ్ళడానికి అనుమతించరు. ఇక్కడ గందరగోళం ఏమిటంటే, మరి మగవారు నడిపే బస్సులలో ఆడపిల్లలనెలా బడికి పంపడం. బస్సులో వెళ్ళే ఆడపిల్లలను తీసుకెళ్లడానికి ఇతరు పురుషులకు అనుమతి లేకుంటే, ఆ బస్సును నడపడానికి స్త్రీలకు అనుమతి ఇవ్వకుంటే మరి ఆ స్కూలు బస్సులనెవరు నడుపుతారు? అక్కడ ఆ బాలికల విద్య పరిస్థితి ఏమౌతుంది?

బాలురు వారికి కావలసినన్ని ఆటవస్తువులతో విశాలమైన ఆట స్థలాలలో స్వేచ్ఛగా ఆడుకోవడాన్ని మనం సర్వసాధారణంగా చూస్తుంటాం. మరోవైపు బాలికలు కేవలం ఇంటిలోపలే ఆడే ఆటలకు మాత్రమే అనుమతించబడతారు. అదీ అంతంతమాత్రం ఆటవస్తువులతోనే. ఒక్కోమారు బాలికలు ఇంట్లో ఆడే ఆటలకు కూడా దూరం చేయబడతారు. ఇదెందుకు జరుగుతోంది? ఇది న్యాయమైనదేనా?

లింగ వివక్షకు బాలురు మరియు పురుషులు కూడా గురౌతారు. ఉదాహరణకు ఒక బాలుడు ఆడుకునే సమయంలో గాయపడితే, అతడు పెద్దగా, బిగ్గరగా ఏడ్వకూడదని భావించబడతాడు. ఎందుకు? కేవలం అతడు 'బాలుడు' అయినందుకేనని చాలా తేలికగా చెప్పగలం. అతడు 'బాలుడు' కనుక ఏ విషయంలోనూ అతడు ఓటమిని అంగీకరించకూడదనే భావన అతడికి నూరిపోయబడుతుంది. ఒక పురుషుడు వేరే ఏ ఇతర పనిని చేయకుండా కేవలం ఒక 'గృహస్థు'గా ఉండిపోవడానికి అంగీకరించబడడు. పురుషుడు పూర్తిగా ఇంటిపనులను చక్కబెట్టేవాడిగా అనుమతించబడడు. ఇది కూడా లింగ వివక్షే. ఏది ఏమైనప్పటికీ ఈనాడు వివక్ష అనేది అత్యధికంగా బాలికలు మరియు స్త్రీల మీదనే ఉందనేది వాస్తవం. ఈ కారణంగా మనం బాలికలమీద మరియు స్త్రీల మీద వివక్ష చూపబడుతోన్న విషయాలపట్ల శ్రద్ధను చూపుతున్నాం... చూపవలసిన అవసరం కూడా ఉంది. అందువల్ల ఈనాడు మనం లింగవిక్షను సాధారణంగా బాలికల మరియు స్త్రీల మీద కొనసాగుతున్న వివక్షగానే అవగాహన చేసుకుంటున్నాం.

## 11.3.2 లింగవివక్ష యొక్క మూలాలు మరియు రూపాలు

వివక్ష అనేది ప్రత్యక్షంగాగానీ లేదా పరోక్షంగా గానీ ఉండవచ్చు. అలాగే ఆడంబరంగా, బాహాటంగా లేదా పైకి కనిపించనిదిగా, సూక్ష్మమైనదిగా కూడా ఉండవచ్చు. ప్రత్యక్షమైన వివక్ష అనేది ఒక ప్రత్యేక కారణం చేత కొందరిని వివక్షకు గురిచేస్తున్న సందర్భాలలో కనిపిస్తుంది. ఇది సమాజంలో పలుచోట్ల సంభవిస్తుంది. ఇప్పుడొక ఉదాహరణను చూద్దాం. మీరు మీ తరగతిలో ఒక 'తరగతి నాయకుడి'ని ఎంపిక చేయాలని అనుకున్నారు. ఒక ఉపాధ్యాయునిగా మీరు, తరగతిని క్రమశిక్షణలో ఉంచడానికి నాయకుడిగా ఒక బాలిక కంటే, ఒక బాలుడు ఉండటమే మంచిదని భావించవచ్చు. అందువల్ల మీరు ఒక బాలికకు బదులుగా ఒక బాలుడిని ఆ స్థానం కొరకు ఎంపిక చేస్తారు. ఇది ప్రత్యక్ష వివక్ష. ఒక ఉద్యోగినిని లేదా ఒక శ్రామికురాలిని ఆమె యొక్క గర్భధారణ కారణంగా పనినుండి తొలగించడమేనది ప్రత్యక్ష వివక్ష.

పరోక్ష వివక్ష అనేది కొన్ని ప్రత్యేక సౌకర్యాల కొరకు, అలవాట్ల కొరకు బాలికలను మరియు స్త్రీలను 'నిష్ప్రయోజనత'లో ఉంచుతున్న సందర్భాలలో సంభవిస్తుంది. ఉదాహరణకు ఒక యజమాని తన వద్ద పనిచేసే పరుష ఉద్యోగులకు మాత్రమే కావలసిన వస్తుసామగ్రిని సౌకర్యాల నిమిత్తం తెప్పించుట అనేది పరోక్ష వివక్ష. ఒకే కార్యాలయంలో పనిచేస్తున్న స్త్రీ పురుషులలో, పురుషులను మాత్రమే పిలుచుకొని వారికి విందు ఏర్పాటు చేయడం ఒక పరోక్ష వివక్ష. పరోక్ష వివక్ష కూడా సమాజంలో పలుచోట్ల, పలు సందర్భాలలో సంభవిస్తూనే ఉంది.




పటం 4: లింగ వివక్ష మూలాలు మరియు రూపాలు

బాలికలు మరియు స్త్రీలపట్ల చూపదుతోన్న లింగవివక్ష అనేక రూపాల్లో ఉంది. ఒక సంస్కృతి నుండి మరొక సంస్కృతికి అది భిన్నంగా ఉన్నప్పటికీ, దాని వ్యాప్తి మాత్రం విస్తృతంగానే ఉంది. లింగవివక్ష ఉద్భవించడానికి అనేక మూలాలు, వనరులు ఉన్నవి. అది కుటుంబం నుండి ప్రారంభమై పాఠశాలకు, ప్రజాస్థలాలకు, శ్రమస్థలాలకు, ఉద్యోగ నియామకాలకు, పోలీస్ స్టేషన్లు, కోర్టులు, రాజకీయ పార్టీలు, పార్లమెంటు, చట్టసభలు, తదితరాల వరకు వ్యాపించి ఉంది. లింగ వివక్షకు కారణమైన పలు మూలాలను, వనరులను, వివక్ష రూపాలను అర్థం చేసుకోవడానికి పటం 4 మీకు దోహదపడుతుంది. పటాన్ని జాగ్రత్తగా అధ్యయనం చేయండి. అందులోని ప్రతి అంశానికి లింగవివక్షకు సంబంధించిన కనీసం రెండు అలవాట్లను, పనులను, ఉదాహరణలుగా నిత్య జీవిత సందర్భాలనుండి గుర్తించండి.




పటం 5: ఆడశిశువుల భ్రూణ హత్యలు మరియు బాలికల బాల్యాన్ని దోచుకొనుట

లింగ వివక్ష అనేది ఆడపిల్ల ఈ భూమ్మీదికి రాకముందునుండే ప్రారంభమవుతోంది. ఈ విషయాన్ని లెక్కలేనన్ని 'ఆడపిల్లల భ్రూణహత్యలు' నిరూపిస్తున్నవి. చట్టాలు వీటికి వ్యతిరేకంగా ఉన్నప్పటికీ ఇవి ఆగడం లేదు. ఈ సమాజం, తల్లిదండ్రులు 'మగబిడ్డ'కు ప్రాధాన్యతనివ్వడం అనేది అందరికీ తెలిసిన విషయమే. కుటుంబంలో బాలురు ప్రత్యేక సౌకర్యాలను అనుభవిస్తుండగా, బాలికలు మాత్రం నిర్లక్ష్యానికి గురవుతున్నారు. బాలికలకు సంబంధించిన ఆహారం, పోషణ, ఆరోగ్యం తదితరాలు మరియు వారి అవసరాలు చాలా ఎక్కువగా నిర్లక్ష్యం చేయబడుతున్నవి. పర్యవసానంగా బాలికలు మృత్యువాత పడటం అనేది హెచ్చు అవుతున్నది. విద్యావకాశాలలో అడ్డంకులు, బాలికలు తమకు నచ్చిన విద్యను ఎంచుకొని చదువుకునే విషయంలో నిరుత్సాహపరచడం, ఉన్నత విద్యావకాశాలను అందిపుచ్చుకోవడంలో అమ్మాయిలను నిరోధించడం, వారికిష్టం లేకున్నా వివాహం చేయడం అనేవి ఈ రోజుల్లో సర్వసాధారణం. ఉద్యోగావకాశాల పరిధిలో చాలా తరచుగా స్త్రీలకంటే పురుషులు అధిక ప్రాధాన్యతను పొందుతుంటారు.

ప్రాథమికంగా అసమానత్వం అనేది కుటుంబంలోపలే మొదలవుతుంది. కుటుంబ సంబంధాలలో చాలా తరచుగా ఇది ప్రస్ఫుటమవుతుంది. ఈ అసమానతలు ఆ తరువాత అనేక రూపాలలోకి మారుతాయి. ఉదాహరణకు, ఇంటిపనిని మరియు చంటిబిడ్డల సంరక్షణా బాధ్యతను పంచుకోవడంలో బాలుర మరియు బాలికల, పురుషుల మరియు స్త్రీల నడుమ ఉన్న అసమానతలు బాలికలమీద, స్త్రీలమీద పెనుభారాన్ని మోపుతున్నవి. ఈ అంశం బాలికల మరియు స్త్రీల విద్య, ఉద్యోగం, పదోన్నతి, వ్యాపకం, అభిరుచి వంటి విషయాలలో తనదైన గట్టి ప్రభావాన్ని చూపుతుంది. అంతేకాకుండా, ఆ పనిభారం అనేది బాలికలు మరియు స్త్రీలు బయటి ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి తగిన సమయాన్ని వెచ్చించలేని పరిస్థితి తెచ్చి, ఆ విషయంలో పరిమితి విధించబడి, వారు వెనుకబడుటకు కారణమవుతున్నది. అనగా వారి సాంఘిక ప్రగతిని అడ్డుకుంటున్నది. ఇదే కారణం స్త్రీలు భిన్నరకాలైన పనులు చేయడానికి కావలసిన జ్ఞానము, అవగాహన, నైపుణ్యములను పొందడంలో ప్రభావం చూపి, వారు చేరకోవలసిన గమ్యాలను సుదూరం చేస్తోంది.

చాలామంది బాలికల పరిస్థితి ఏమిటంటే, ఇంటిపనిలో తల్లికి సహాయపడవలసి రావడంతోపాటు, ఇంట్లో ఉన్న తమ తోబుట్టువులైన చంటిబిడ్డలను సంరక్షించే బాధ్యత వహించడం ఈ కారణాలవల్ల బాలికలు పాఠశాలకు వెళ్లవలసిన సమయంలో ఇంటివద్దనే ఉండమని బలవంతపెట్టబడుతున్నారు. దానివల్ల వారి చదువుపై, భవిష్యత్తుపై ప్రభావం పడటమే కాకుండా, సహజమైన మరియు సంతోషకరమైన బాల్యానికి ఆ బాలికలు దూరమవుతున్నారు. బాలికలు రుతుక్రమంలోకి ప్రవేశించగానే పెద్దలు వారిని పాఠశాల మాన్పించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. కొన్ని సంస్కృతులలో జననాంగ భాగాలను కత్తిరించే సంప్రదాయం మనుగడలో ఉంది. మగబిడ్డకు జన్మనివ్వనందుకు స్త్రీలను వేధించడం కూడా జరుగుతోంది. చాలామంది ఆడశిశువులు పౌష్టికాహారలోపంతో చనిపోతున్నారు. తల్లిదండ్రులు తమకు పుట్టిన ఆడశిశువులను తామే నిరాకరించిన, పారవేసిన లేదా చంపివేసిన ఉదాహరణలెన్నో ఉన్నాయి. ఇవన్నీ సమాజంలో బలంగా గుర్తించబడిన లింగవివక్షకు సంబంధించిన కొన్ని ఉదాహరణలు మాత్రమే.

నోట్స్

తాము చదవవలసిన కోర్సును ఎంపిక చేసుకోవలసి వచ్చినపుడు ఆడపిల్లల విషయంలో లింగ వివక్షత అనేది నిశ్శబ్దంగా తన పని తను చేసుకుపోతోంది. కొన్ని కోర్సులను ఎంపిక చేసుకోవడంలో, ప్రత్యేకించి తమతమ తల్లిదండ్రులను వదిలిపెట్టి, తమ నివాస ప్రాంతాలకు దూరంగా ఉన్న ప్రాంతాలలోకి వెళ్ళి చదువవలసిన కోర్సులనుఎంపిక చేసుకునే విషయంలో ఆడపిల్లలు నిరాశపరచబడుతున్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ వంటి కోర్సులు ఆడపిల్లలు చదవడానికి తగినవి కావని చాలామంది భావిస్తారు. క్లర్కు, టీచరు, నర్సు వంటి ఉద్యోగాలు మరియు ఇంటిపని వంటివి మాత్రమే ఆడపిల్లలకు చాలా బాగా తగినవనే ఒక అన్యాయమైన ఆలోచన సమాజంలో ఉంది. ఆడపిల్లలు తాము ఉన్నచోటు నుండి దూరం ప్రయాణించడానికి పెద్దలు అంగీకరించకపోవడం, సొంత సంపాదనతో తమకాళ్ళ మీద తాము నిలబడటానికి సహకరించకపోవడం, బయటి వ్యక్తుల తుంటరి చేష్టలు, ఈవ్ టీజింగ్, వేదింపులు, గృహహింస, కార్యాలయాల హింస, నిందలు, అనుమానాలు, అవమానాలు మొదలగునవన్నీ లింగవివక్ష యొక్క పలు రూపాలు. పనిచేసే చోట పరిస్థితులు, సౌకర్యాలు పురుషులతో సమానంగా కాకుండా స్త్రీలకు వేరుగా, తక్కువగా ఉండటం కూడా లింగవివక్ష కోవలోనికే వస్తుంది. వేతనాల విషయంలో, వాహనాలు మరియు అలవెన్సులు మంజూరు చేసే విషయంలో, బోనస్ లేదా పదోన్నతి కొరకు పరిగణించే విషయంలో ఇలాంటి వివక్ష కనబడుతుంది. విద్యాసంబంధమైన సంస్థలు, కార్యాలయాలు, ఆటలు, పదవులు వంటి చోట్ల, అడ్మిషన్లు, ఎంపికలు, స్థానాల కేటాయింపులు తదితర అంశాలలో కూడా లింగవివక్షను పాటించే అవకాశముంది.

యాజమాన్య హక్కులు మరియు సంపదను ఉపయోగించడం వంటి అంశాలలో సమాజంలో ఉన్న లింగవివక్షను మనం చూడవచ్చు. ప్రాథమిక ఆస్తులైన ఇల్లు, భూమి వంటి పంపకాల విషయంలో అమ్మాయిల మరియు అబ్బాయిల నడుమ అసమానత పాటించబడుతోంది. సంపదలో భాగస్వామ్యానికి గొంతెత్తడానికి అనుకూలత లేకపోవడంవల్ల, చట్టంలో ఉన్నా ఆచరణలో స్త్రీల చేతుల్లో ఆస్తిపాస్తులు లేకపోవడం వల్ల స్త్రీల ప్రాబల్యం తగ్గించబడుతున్నది. ఇదే అంశం స్త్రీలు, వాణిజ్య, వ్యాపార, ఆర్థిక రంగాలలో ప్రవేశించి తమ సామర్థ్యాన్ని చాటుకోకుండా చేస్తున్నది. సాంఘిక కార్యకలాపాలలో ఆమెను ఎదగనివ్వకుండా కూడా చేస్తున్నది. ఆయా స్థాయిలను చేరుకోవడానికి స్త్రీలు చాలా కష్టపడవలసివస్తున్నది. స్థానికంగా కొన్ని తేడాలున్నప్పటికీ ఈరకమైన అసమానత ప్రపంచంలోని చాలా ప్రాంతాలలో మనుగడలో ఉంది. ఉదాహరణకు భారతదేశంలోని అనేక ప్రాంతాలలలో ఆస్తిహక్కు విషయంలో అబ్బాయిలవైపే ఎక్కువ మొగ్గుచూపడం అనేది వారసత్వంగా, సంప్రదాయకంగా కొనసాగుతున్నది. ఏది ఏమైనప్పటికీ, అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు ఆస్తిహక్కు ఇవ్వడం కొరకు, గడచిన కొద్ది సంవత్సరాలలో చట్టపరమైన మార్పుల రూపంలో ప్రయత్నాలైతే జరిగాయి.

అమ్మాయిలు, అబ్బాయిల నడుమ అసమానతలు నెలకొని ఉండటానికి, కొనసాగడానికి ఒకరకంగా విద్యావ్యవస్థ కూడా కారణమవుతుంది. మొదట పాఠశాలల్లో ఉపయోగించే పాఠ్యపుస్తకాలు, ఇవి అబ్బాయిలను దృఢంగా, బలంగా దైర్యవంతులుగా, సాహసవంతులుగా, మానసికంగా మరియు శారీరకంగా అనేక నైపుణ్యాలు కలిగిన వారిగా వర్ణిస్తూ, అదే సమయంలో బాలికలను మాత్రం

మృదువుగా, సాత్వికంగా, సున్నితమనస్కులుగా, భయస్తులుగా, బిడియపడేవారిగా, ఇంటిపని చేయడంలోనే సంతృప్తి చెందేవారిగా వర్ణిస్తుంది. కనీసం యూనిఫాం విషయంలో కూడా బాలురకు, బాలికలకు నడుమ సమానత్వం లేదు. పాఠశాలల్లో అమ్మాయిలకు ఉద్దేశించిన యూనిఫాం తరచుగా వారు పాఠశాలలోని సహపాఠ్య, లేదా పాఠ్యాంశేతర కార్యకలాపాలలో, కృత్యాలలో పాల్గొనుటకు తగినదిగా లేదు. ఉదాహరణకు స్వేచ్ఛగా ఆడుకోవడం, చెట్లెక్కడం వంటి విషయాలలో అది అనుకూలంగా ఉండటం లేదు. ఇక రెండవ విషయం, పిల్లలు పాఠశాలకు రావడం ప్రారంభమయ్యాక ఇంటి నుండి, సమాజం నుండి వారు కొన్ని అసమానతలతోనే పాఠశాలలో అడుగుపెడతారు. అయితే పాఠశాల అంతకుముందే పిల్లల్లో నెలకొని ఉన్న అసమానతలను ప్రోత్సహించకుండా, అవి కొనసాగకుండా, వాటిని తొలగిస్తూ సమానత్వంవైపు పిల్లల్ని నడిపించాలి. ఈ విషయం విద్యావ్యవస్థ చేత నిర్లక్ష్యం చేయబడుతున్నది. మూడవ అంశం, పాఠశాల పరిసరాలలో బాలిక తన లైంగికత కారణంగా బాధితురాలిగా ఉండే అవకాశముంది. కొన్నిసార్లు బాలురు లేదా పురుషులు ఆమెపై లైంగికంగా ఆధిపత్యం చెలాయిస్తూ, అందుకుగానూ ఆమెకు డబ్బును, వస్తువులను, మార్కులను ఎరగా చూపే అవకాశముంటున్నది. ఈ విషయంలో ఫిర్యాదు చేయడంలో విఫలమయ్యే పరిస్థితులున్నందువలన అది హింసకు దారితీస్తున్నది.

వీటన్నిటిలోని ముఖ్యమైన విషయమేమిటంటే, లింగవివక్ష అనేది బాలికల మరియు స్త్రీల స్వేచ్ఛావకాశాలను, పురోగతిని అడ్డుకుంటున్నది.

సామాజిక క్షేత్రంలో నెలకొని ఉన్న లింగవివక్షతకు మనకు చాలా ఉదాహరణలు కనిపిస్తాయి. చాలా సంస్కృతులలో వధూవరుల ప్రమేయం లేకుండా ఏర్పాటు చేయబడిన వివాహాలు లేదా బలవంతపు వివాహాలు ఈనాడు కూడా సాధారణంగానే కొనసాగుతున్నవి. ఇవి లైంగిక దుర్వినియోగానికి, హింసకు దారితీస్తున్నవి. విడాకుల విషయంలోగానీ, వారసత్వం, సంపదల విషయంలోగానీ చాలా సందర్భాలలో స్త్రీలు, పురుషులతో సమానమైన హక్కులను పొందడం లేదు. బహుభార్యత్వము (ఒకరికంటే ఎక్కువ మంది భార్యలను కలిగియుండుట) అనే విధానం కూడా లింగవివక్షతకు ఒక కారణం. స్త్రీలు పనిచేసే చాలా ప్రాంతాలలో అనేక చోట్ల, ముఖ్యంగా అసంఘటిత రంగాలలో స్త్రీల శ్రమదోపిడీ జరుగుతోంది. ఒకేపనికి తమతోపాటు పనిచేసే పురుషులకంటే స్త్రీలకు తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారు. ఆవిధంగా వారి శ్రమ దోపిడీ చేయబడుతోంది. భవన నిర్మాణ కార్మికులు, రోడ్ల నిర్మాణ కూలీలు, పట్టుపురుగుల పెంపకం, దారం తీయడం వంటి పరిశ్రమలలో, వివిధ కంపెనీలలో ఇలాంటి అసమానత స్పష్టంగా కనిపిస్తుంది. ఒక ఉద్యోగాన్ని గానీ, వృత్తినిగానీ ఎంపిక చేసుకోవడంలో అమ్మాయిలను తల్లిదండ్రులు నిరుత్సాహపరచడాన్ని లేదా మద్ధతు ఇవ్వకపోవడాన్ని మామూలు విషయంగా పరిగణించలేము. ఇవన్నీ లింగ వివక్షతలో భాగములే.

## 11.3.3 లింగవివక్షకు కారణాలు

లింగవివక్షకు, బాలికలు మరియు స్త్రీలపై పక్షపాతానికి కారణం ఇదీ అని కచ్చితంగా చెప్పడం చాలా కష్టం. ఎందుకంటే ఇది అనేకములైన సాంఘిక, సాంస్కృతిక, ఆర్థిక మరియు చారిత్రక కారణాల

నోట్స్

సమ్మేళనం నుండి ఉద్భవించినటువంటిది. ఇది ఏమైనప్పటికీ, ఈనాడు సమాజంలో స్త్రీ పురుషుల నడుమ నెలకొన్న అసమానతలకు, అపసవ్యాలకు దారితీసిన పరిస్థితులకు గల కొన్ని కారణాలను గుర్తించడం మాత్రం సాధ్యమే.

మానవ హక్కులననుసరించి, లింగవివక్షతకు గల ప్రధాన కారణాలలో మతం ఒకటి. మతాచారాలు, సంప్రదాయాలు ప్రజల ఆలోచనల్ని, ఆచరణని తమదైన ధోరణిలో తీర్చిదిద్దుతాయి.

చాలా మతాలు స్త్రీకి పురుషుని క్రింది స్థానం ఇచ్చి, తద్వారా అసమానతలతో కూడిన సమాజం రూపొందడానికి కారణమయ్యాయి. సాధారణంగా మతం చేసే ఆజ్ఞలను, సూచనలను మతానుచరులు ఏవిధమైన ప్రశ్నలు లేకుండానే, సొంత విచక్షణ ఉపయోగించకుండానే పాటిస్తారు. దాదాపు అన్ని మతాలు వాటి వాటి సొంత ధర్మశాస్త్రాలను కలిగియున్నాయి. ఆ ధర్మశాస్త్రాలు స్త్రీలకు కొద్దిపాటి హక్కుల్ని మాత్రం ఇచ్చాయి. మీరు ఆచరించే ఏదైనా మతంలో ఇలాంటి అంశాన్ని గుర్తించారా? ఏదైనా ఒక మతం యొక్క పద్ధతులవల్ల, మతాచారాల వల్ల స్త్రీలు పక్షపాతానికి, వివక్షకు గురైన సందర్భం ఎప్పుడైనా మీకు తారసిల్లిందా?

లింగవివక్ష అనేది ఒక సాంఘిక-సాంస్కృతిక నిర్మాణమని మనం ముందుగా చదువుకున్నట్టుగానే, సంస్కృతి అనేది ఆలోచనారీతులను, మనం పనిచేసే తీరును ఒక నిర్దిష్టతలో నడిపిస్తుంది. పురుషుల యొక్క ఆధిపత్యము మరియు స్త్రీలపైన అణచివేత, ఈ రెండూ కూడా కొన్ని రకాల సంస్కృతులవల్ల రూపుదిద్దుకున్నవే.

పిల్లల యొక్క పెంపకం, బాల్యంలో పిల్లల చుట్టూ ఉన్న వాతావరణం, సాంఘిక పరిస్థితులు అందులోంచి కొందరిని పిల్లలు ఆదర్శంగా తీసుకోవడం వంటి విషయాలు పిల్లల వ్యక్తిత్వాల్ని తీర్చిదిద్దడంలో అధిక ప్రభావాన్ని చూపుతాయి. తరచుగా తమ తమ తల్లిదండ్రులనే బాలబాలికలు ఆదర్శంగా తీసుకుంటారు. అనగా వారిని అనుసరిస్తారు మరియు అనుకరిస్తారు. సాధారణంగా అమ్మాయిలు తమ తల్లివలె, అబ్బాయిలు తమ తండ్రివలె ప్రవర్తిస్తుంటారు. ఒక కుటుంబంలో తల్లిదండ్రులు ఎప్పుడూ పిల్లల కళ్ళముందుంటారు. అయితే అనుకోకుండానే లేదా తమకు తెలియకుండానే కుటుంబంలో పురుషుల ఆధిపత్యము, స్త్రీల ఆత్మనూన్యత లేదా సాంఘికంగా వారిపట్ల గల చిన్నచూపు అనేవి, ఎదుగుతున్న వారి పిల్లల్ని అప్రయత్నంగానే సంప్రదాయక స్త్రీ పురుష పాత్రలలో అమర్చుతాయి, బంధిస్తాయి. శిశువు దశ నుండి తొలి బాల్య దశ మరియు ఆ తర్వాతి దశలవరకు బాలురు మరియు బాలికలు, ఈ సమాజం వారు ఎలా ఉండాలని కోరుకుంటున్నదో అలా ఉండటాన్ని నేర్చుకుంటారు. తదనుగుణంగా ప్రవరిస్తారు. బాలురు మరియు బాలికలు తాము పుట్టినప్పటి నుండి ఇద్దరూ సమానంగా కాక వేరువేరుగా, అసమానంగా పరిగణించబడుతున్నామని గ్రహిస్తారు. తల్లిదండ్రులు తమకు జన్మించిన ఆడ సంతానాన్ని సుకుమారంగా, సున్నితంగా, కందిపోయేలా ఉన్నారని మరియు తమకు జన్మించిన మగసంతానాన్ని బలంగా, దృఢంగా, పుష్టిగా ఉన్నారని వర్ణిస్తుంటారు. ఇక అక్కడ నుండి, ఆడపిల్లల్ని మరియు మగపిల్లల్ని వేరువేరు లక్షణాలతో పరిగణించడం, వారిరువురికీ వేరువేరు పనులను పురమాయించడం, వారితో వేరువేరు ధోరణులతో సంభాషించడం ప్రారంభమవుతుంది.

పిల్లలు ఎదిగాక, స్త్రీగా లేక పురుషునిగా మానసికంగా కొన్ని హెచ్చుతగ్గులతో తయారై, ఇక ఎంతమాత్రమూ ఆ భావనల నుండి మారకుండా, సంప్రదాయ స్త్రీగా లేక సంప్రదాయ పురుషునిగా స్థిరపడతారు. దీనిని బట్టి లింగ వివక్షను పాటించడంలో తల్లిదండ్రులు ఆ పిల్లలను ఎలా పెంచారు అనే విషయం చాలా ముఖ్యమైన కారణమవుతుందని చెప్పవచ్చు. "స్త్రీగా, పురుషునిగా సంప్రదాయక స్థిరత్వం అనేది కొన్ని అంచనాలు, నమ్మకాల యొక్క సమ్మేళనం. స్త్రీ పురుష గుణాలు, సామర్థ్యాల విషయంలో ఏ ఆధారమూ లేకుండా ఏర్పరచుకున్న కల్పిత భావనల నుండి రూపొందిన ఒక వ్యక్తిత్వము." బాలురకు, బాలికలకు ఆటవస్తువులు వేరువేరు రకాలవి ఇవ్వబడతాయి. అమ్మాయిలను చాలా జాగ్రత్తగా సంరక్షించుకోవడమనే ధోరణితో చూస్తారు. దానికొరకు వారిపై ఎన్నో ఆంక్షలు, నియంత్రణలు విధిస్తారు. అబ్బాయిలను చాలా ధైర్యంగా, పట్టుదలగా ఉండమని ప్రోత్సహిస్తారు. సాహసంతో పనిచేయాలని, అనుకున్నది సాధించాలని ఉద్బోధిస్తారు. ఆవిధంగా తల్లిదండ్రులు తమ కూతుళ్ళ నుండి, కొడుకుల నుండి వేరువేరు గుణాల్ని, వేరువేరు నడవడికల్ని ఆశిస్తారు. తల్లిదండ్రులు ఆడపిల్లలకు, మగపిల్లలకు వారివారి లైంగికతను బట్టి వేరువేరు ప్రవర్తనల్ని నూరిపోస్తారు. వారు చెప్పినట్టుగా నడచుకోవడానికి బహుమతులనిస్తారు. తాము చెప్పినట్టుగానే వారు ప్రవర్తిస్తున్నారో, లేదో గమనిస్తూ పిల్లలను ఆరాతీస్తారు. తమ అంచనాలకు, సూచనలకు తగినట్టుగా పిల్లలు ప్రవర్తించకపోతే వారిని శిక్షిస్తారు కూడా. తల్లిదండ్రులే కాక సమవయస్కులు కూడా ఈవిధంగానే పిల్లల ప్రవర్తనను నిర్దేశిస్తారు. వారు లైంగికత ఆధారంగా భిన్నమైన ప్రవర్తనలతో ఉండేవిధంగా మరియు సంప్రదాయక స్త్రీగా, పురుషునిగా తయారయ్యే విషయంలో ప్రభావాన్ని చూపుతారు.

ఆడపిల్లలు తరచుగా తమ తమ తల్లిదండ్రుల చేత భారంగా పరిగణించబడతారు. అందుకే తల్లిదండ్రులు ఆడపిల్లల చదువు, ఆరోగ్యం, అభివృద్ధి తదితరాల మీద ఎక్కువ పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడరు. అమ్మాయిలను కొంతమేరకే చదివిస్తారు. తక్కువ చదువువల్ల అమ్మాయిలకు తక్కువస్థాయి ఉపాధి లేదా చిన్న ఉద్యోగం మాత్రమే లభిస్తుంది. అది మళ్ళీ ఆడపిల్లల్ని పేదరికంలోకి, ఒకరిమీద ఆధారపడే పరిస్థితిలోకి నెట్టివేస్తుంది. తద్వారా స్త్రీలు ఇలా తమమీద ఆధారపడి ఉండటాన్నే ఆమోదించాలని పురుషుడు నమ్ముతాడు. విద్యకు దూరమైన స్త్రీలు, విద్యనుండి దూరం చేయబడిన స్త్రీలు తమ స్థితిని మార్చుకునేందుకు అవసరమైన దారులు వెతుక్కునే విషయంలో నష్టపోతారు. అదేవిధంగా, లింగవివక్షను ప్రతిఘటించడానికి తగిన ఉపకరణాలను పొందలేకపోతారు.

పిల్లలు చదివిన పుస్తకాలు, చిన్నతనం నుండీ వారు విన్న కథలు కూడా వారిలో లింగవివక్షను పెంచే భావనల్ని మరియు పక్షపాత ఆచరణను నూరిపోస్తాయి. కథలలో బాలురు, పురుషులు తప్ప, బాలికలు మరియు స్త్రీలు ఎలాంటి విశేషమైన లేదా గొప్ప పాత్రలలో ఎక్కడా ఎక్కువ కనిపించకపోవడమనేది, అప్రయత్నంగానే పిల్లలు మగవారే గొప్పవారు అనుకునేలా, మగవారి ఆధిపత్యాన్ని అంగీకరించేలా చేస్తుంది. విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు, విద్యాప్రణాళిక మరియు పాఠ్యాంశాలు ఈ లింగవివక్షను, స్త్రీ పురుష అసమానతలను పిల్లలలో వ్యాప్తి చేయడంలో లేదా కొనసాగించడంలో ప్రముఖ పాత్రను పోషిస్తాయి. ఒకే తరగతిలో కూర్చుని, ఒకే పుస్తకాలు చదువుకొని,

ఒకే ఉపాధ్యాయ సమూహం చేత బోధించబడిన బాలురు, బాలికలు వేరువేరుగా చైతన్యపరచబడతారు, వేరువేరు అంశాలు వారికి నేర్పబడతాయి. లింగవివక్షకు మరికొన్ని ఇతర కారణాలు కూడా ఉన్నాయి. నిరక్షరాస్యత, కులవ్యవస్థ, కుటుంబ పరువు, కుటుంబం యొక్క ఆర్థిక స్థితిగతులు మరియు సాంఘిక కట్టుబాట్లు మొదలగునవి ఆ జాబితాలో ముఖ్యమైనవి. విలువలు, నమ్మకాలు, ఆచారవ్యవహారాలు, సంప్రదాయాలు పురుషులను ఎక్కువచేసి, స్త్రీలను తక్కువ చేసే ఒక అన్యాయమైన అధికారపరిధి సమాజంలో నెలకొని ఉంది. దీనినే మనం 'పితృస్వామ్యం' అంటాము. ఇది మానవ సంబంధాలలో లైంగికతను బట్టి అసమానత్వాన్ని సృష్టించింది.

ఇప్పటివరకు మనం నేర్చుకున్నదాన్ని బట్టి, అర్థంచేసుకున్న దాన్ని బట్టి లింగవివక్ష మరియు లైంగిక పక్షపాతముల మూలాలు అనేక క్షేత్రాలలో ఉన్నవి. ఆ మూలాలు చాలా త్వరితంగా, అనేక మార్గాల ద్వారా బలపడుతుంటాయి. తల్లిదండ్రులు, పాఠశాలలు, ఇతర విద్యాసంస్థలు, ప్రజాప్రతినిధులు, ప్రచార ప్రసార సాధనాలు, ప్రజాసంఘాలు, కార్మికులు మరియు కర్షకులు అందరూ లింగ వివక్షను వ్యతిరేకించి, సమానత్వము సాధించే దిశగా కలసికట్టుగా పనిచేస్తేనే సమాజంలో బాలికలకు మరియు స్త్రీలకు సమాన అవకాశాలు లభిస్తాయి. తల్లిదండ్రులు ఇంట్లోనూ, పాఠశాలలోనూ తమ కూతుళ్ళ/ఆడపిల్లల సాధికారత కొరకు ఏమాత్రం అవకాశముందో, పరిస్థితులెలా ఉన్నాయో తెలుసుకొని, నిర్ధారించుకొని, వాటిని సరిచేసేపనిలో భాగస్వాములవ్వాల్సిన అవసరమున్నది. ప్రభుత్వము, పాలకులు, పాఠశాలలు మరియు ఉపాధ్యాయులు బాలికల విద్యను, సామాజిక కార్యక్రమాలలో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి. ఇది జరిగిననాడు లైంగిక సమానత్వమును సాధించడం అనే అంశము శక్తివంతము అవుతుంది.

## 11.3.4 లింగవివక్ష యొక్క మూలాలు మరియు దాని పుట్టుక

లింగ వివక్ష యొక్క మూలాల్ని మరియు దాని పుట్టుకను వివరించే సిద్ధాంతాలు అనేకం ఉన్నాయి. వాటన్నింటిలో చాలా శక్తివంతంగా లైంగిక అసమానత గురించి వివరించినవి 'భౌతికవాద సిద్ధాంతాలు'. ఈ సిద్ధాంతాలు ప్రతికూలమైన సంస్కృతికి సంబంధించిన సమాచారమును సేకరించి, స్త్రీ పురుషుల స్థితిగతులను విచారించి, వాటి ఆధారంగా అసమానతను వివరించాయి. "సమాజంలో ఆర్థిక నిర్మాణానికి స్త్రీ పురుషులు ఎలా బంధించబడినారో, ఆ యొక్క పర్యవసానమే ఈ అసమానత" అనేది భౌతికవాదుల బలమైన అభిప్రాయము. నియంత్రణాధికారము, విలువైన వనరుల పంపిణీ, ఉత్పత్తికారకాలు పురుషునికి లభించడం అనేది అతడికి లాభించింది. అవి ప్రధాన కారకాలుగా నిలిచి అతడిని ప్రయోజనకరమైన స్థితిలో నిలబెట్టాయి. ఆర్థిక అసమానత, అస్వతంత్రత, రాజకీయ అస్థిరత, ఎత్తుగడలు, అనారోగ్యకరమైన సాంఘిక సంబంధాలు మొదలగునవి స్త్రీ పురుషుల నడుమ అసమానతను సృష్టించడానికి మూలకారణాలయ్యాయి. ఈ దృష్టితో చూసినపుడు సమాజంలో స్త్రీ, పురుషుని ఆధిపత్యం క్రింద ఉండటం అనేది ఆమెకు ఆమె పుట్టుకవల్ల సంభవించలేదని, సాంఘిక సంబంధాలే ఆమెనాస్థితిలో ఉంచుతున్నాయని అర్థమవుతుంది.

'కుటుంబ నిర్మాణం' ఏర్పాటుకు శ్రమవిభజన అనేది అవసరమైంది. అర్థంలేని కొన్నికారణాల వల్ల గృహసంబంధమైన శ్రమ స్త్రీకి కేటాయించబడగా, బయటిపనులు నిర్వహించే బాధ్యత పురుషునికి అప్పగించబడింది. ఈ రకమైన శ్రమవిభజన అనేది ప్రత్యేకించి స్త్రీని నిర్బంధించగా, అది పురుషుడికి ప్రయోజనకరంగా మారింది. క్రమంగా పురుషుడు సంపద, అధికారం, గౌరవం మరియు హోదాలతో అనుసంధానం చేయబడినాడు. పునరుత్పత్తి పాత్రలో భాగంగా పిల్లలకు జన్మనివ్వడం, వారి ఆలనాపాలనా చూడటం, వారి ఆకలి తీర్చడం, ఇంటిపని బాధ్యతలు స్త్రీలపై పరిమితిని విధించి విలువైన వనరులమీద అనగా ఉత్పత్తి కారకాలమీద, సంపదమీద ఆమెకు నియంత్రణలేకుండా చేశాయి. లింగ అసమానతల మీద మరికొన్ని ఇతర సిద్ధాంతాలు కూడా ఉన్నాయి. వాటి గురించి తెలుసుకునే ప్రయత్నం చేయండి. స్త్రీలకు పరిమితులు విధించి, నష్టం కలిగించడంలో చరిత్రలో చాలా తరచుగా వారిపైన ప్రయోగించబడిన ఆయుధము 'లైంగికవాదము' 'జాతీయవిద్యా విధానము 1986' లింగ అసమానతల యొక్క సుదీర్ఘ చరిత్రను గుర్తించింది. అది లింగ వివక్షను గతకాలపు 'క్రమానుగత వక్రత' గా పేర్కొన్నది.

'స్త్రీలు, ఫలానా విధంగా ప్రవర్తించాలి' అనే నిర్దేశించిన భారతీయ ఆలోచనలకు మూలాలు క్రీ.పూ. 200 సంవత్సరంలో రూపొందించబడిన 'మనుస్మృతి'లో కనుగొనబడ్డాయి. అందులో ఉన్న ఒక వాక్యాన్ని చూద్దాం. "IX. స్త్రీ ఎప్పటికీ సర్వస్వతంత్రురాలు కాదు. బాల్యంలో తండ్రి, యవ్వనంలో భర్త, వృద్ధాప్యంలో కుమారుడు ఆమెను కాపాడుతారు."

పూర్వకాలంలో స్త్రీలు, పురుషులతో సమానమైన గౌరవాన్ని, హోదాను అనుభవించారనీ, కానీ తదనంతరకాలంలో గ్రంథాలలో చెప్పబడిన స్మృతుల వల్లనూ, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన పాలకులవల్ల చొరబడిన సంస్కృతి వల్లనూ స్త్రీల పతనం ప్రారంభమైందని కొందరు పండితులు విశ్వసిస్తున్నారు. స్త్రీని ఒక వస్తువుగా చూడటమనే సంస్కృతి బహుశా ఆ తదనంతర కాలంలో ప్రారంభమై ఉండవచ్చు. ఆ తరువాత 'మధ్యయుగ' కాలంలో మనదేశంలోని కొన్ని ప్రాంతాలలోకి 'సతి' ఆచారం వచ్చింది. ఇదేగాక, బాల్యవివాహాలు, వరకట్నం, వితంతు పునర్వివాహాలపైన నిషేధం మొదలగునవి ప్రజల సాంఘిక జీవనంలో ప్రవేశించాయి. ఇవి భారతీయ స్త్రీల పరిస్థితిని మరింత దిగజార్చాయి. ఆపై పరదా పద్ధతి వాడులోకి వచ్చింది. ఒక దశలో 'ఎక్కువమంది భార్యలను కలిగియుండుట'ను ఒక సాంఘిక హోదాగా చాలా మంది పురుషులు భావించారు. ఆ తరువాత వచ్చిన జైనమతం కొన్ని సంఘసంస్కరణోద్యమాలు స్త్రీలను తమ మతాచరణలోకి చేర్చుకున్నాయి. అలా చేరినవారు తప్ప, దాదాపు మిగిలిన స్త్రీలంతా తీవ్రమైన ఆంక్షలను, నిర్బంధాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. బాల్యవివాహాలు జరిపించే ఆచారం సుమారుగా 6వ శతాబ్దంలో ప్రారంభమై ఉంటుందని భావించబడింది.

ఈనాటి ఆధునిక సమాజంలో కూడా విద్య, అభివృద్ధి మరియు చట్టాలు ఎన్ని ఉన్నా కూడా అందుకు విరుద్ధంగా స్త్రీలమీద అణచివేత నిరంతరంగా అమలవుతూ ఉంది. లైంగిక దోపిడీ, శ్రమ దోపిడీ, అక్రమ రవాణా, వరకట్న చావులు, గృహహింస లైంగిక వేదింపులు, అత్యాచారాలు, ఆసిడ్ దాడులు, జననాంగాలను గాయపరచడం, ఆడశిశువుల భ్రూణహత్యలు, శిశుహత్యలు, వృద్ధాప్యంలో

నోట్స్

స్త్రీలను నిర్లక్ష్యం చేయడం వంటి ఉదాహరణలు స్త్రీల మీద అణచివేత అడ్డూ అదుపూ లేకుండా కొనసాగుతున్నదనే విషయాన్ని తేటతెల్లం చేస్తున్నవి.

## మీ ప్రగతిని సమీక్షించుకోండి 11.2

I. ఈ క్రింది వాక్యాలు సత్యమో, అసత్యమో గుర్తించండి. ఒక వేళ అసత్యమైతే వాటిని సరిచేసి సరైన వాక్యాలు వ్రాయండి.

1. అబ్బాయిలకు ప్రాధాన్యతనివ్వడం అనేది స్త్రీల మీద పక్షపాతం చూపడాన్ని ప్రతిఫలిస్తుంది.
2. లైంగిక సమానత్వాన్ని వృద్ధిచేయడంలో తల్లిదండ్రుల పాత్రేం ఉండదు.
3. లింగ వివక్ష లేని సమాజాన్ని స్థాపించడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తారు.
4. భారతదేశంలో నున్న వరకట్న వ్యవస్థ బెదిరింపులకు వ్యతిరేకంగా పోరాడమని పిఎన్‌డిటి చట్టం అధికారికంగా ప్రకటించింది.
5. భారత రాజ్యాంగము స్త్రీ పురుషుల నడుమ ఎలాంట వివక్షను చూపదు.
6. మనదేశంలో ప్రతి వెయ్యిమంది మగవారికి, ఆడవారి సంఖ్య తగ్గుతూ వస్తోంది
7. స్త్రీల మీద అణచివేత, నియంత్రణ ప్రయోగించబడటానికి ప్రధాన బాధ్యత జీవసంబంధమైన కారణాలదే.
8. ఉపాధ్యాయులందరూ తమతమ తరగతి గదులలో లైంగిక సున్నితత్వాన్ని పాటిస్తారు.

II ఈ క్రిందివానిలో దేనిని లింగవివక్షకు లేదా లింగ పక్షపాతానికి ఉదాహరణగా చెప్పవచ్చు.

1. ఒక ఉపాధ్యాయుడు కొన్ని రకాల పాఠశాల పనులను అమ్మాయిలకు అప్పగించకపోవడం.
2. ఉన్నత విద్యనభ్యసించాలనుకునే బాలికలందరికీ ఫీజు నుండి మినహాయింపును పొందే సౌకర్యాన్ని కలిగించడం.
3. జిల్లాపరిషత్, గ్రామపంచాయతీలలో మహిళా అభ్యర్థులకు రిజర్వేషన్లు కల్పించడం.
4. ఒక్క స్త్రీ ఫిర్యాదుతో వచ్చినప్పుడు పోలీసులు కేసు నమోదు చేసుకోకపోవడం.
5. బస్సులలో ఆడపిల్లలను అల్లరిపెట్టుట.
6. ప్రభుత్వాసుపత్రిలో మహిళా రోగులను పరీక్షించుటకు ప్రత్యేకముగా 'పరీక్షించే గది' ఏర్పాటు చేయుట.
7. స్త్రీ మాతృత్వపు సెలవు మరియు శిశుసంరక్షణ సెలవును మంజూరు చేయుట.
8. లైంగిక వేదింపులకు గురైన బాధితురాలిని ఏం జరిగిందనే విషయాన్ని ఎవరితోనూ చెప్పొద్దనుట.



నోట్స్

III. ఈ క్రిందివానిలో ప్రతి ఒక్క దానికి తగిన సమాధానాన్ని ఎంపికచేయండి

1. న స్త్రీ స్వాతంత్ర్యమర్హతి (స్త్రీలకు స్వాతంత్ర్యాన్ని పొందే అర్హత లేదు).

   ఈ వాక్యం ............................. లో కనిపిస్తుంది.

   అ) రామాయణం   ఆ) మనుస్మృతి

   ఇ) మహాభారతం   ఈ) ఉపనిషత్తులు

2. ఈ క్రిందివానిలో భారతదేశంలో చట్టవిరుద్ధం కానిదేది?

   అ) 'సతి' ఆచారాన్ని పాటించడం ఆ) వరకట్నం ఇవ్వడం లేదా తీసుకోవడం

   ఇ) మహిళా క్రీడలను వృద్ధిపరచుటకు బాలికలకు ప్రత్యేకావకాశములనిచ్చుట

   ఈ) పనిచేసే చోట లైంగిక వేదింపులు

3. ఈ క్రిందివానిలో లింగవివక్షకు ఉదాహరణ ఏది?

   అ) విద్యార్థుల ప్రగతిపత్రాలలో తల్లిదండ్రులిద్దరి పేర్లను నమోదు చేయుట

   ఆ) సంప్రదాయేతర కోర్సులలో చేరుటకు అమ్మాయిలను ప్రోత్సహించుట

   ఇ) స్త్రీలను వారి అవసరాలరీత్యా, కొంత ఏకాంతంగా ఉండే విషయంలో గౌరవించుట

   ఈ) ఇద్దరూ సమానంగా పనిచేసే ఒకే పనికి, స్త్రీ కంటే పురుషుడికి ఎక్కువ వేతనం చెల్లించుట

## 11.4 లింగ వివక్ష యొక్క స్థితి సూచికలు

స్త్రీ పురుషుల అసమానతల గురించి ఒక క్రమపద్ధతిలో అర్థం చేసుకోవాలంటే ముందుగా స్త్రీల మరియు పురుషుల స్థితిగతుల్ని అర్థం చేసుకోవలసి ఉంటుంది. స్త్రీలు మరియు పురుషులు సమాన అవకాశాలను, సమాన హక్కులను మరియు సమాన గౌరవాన్ని పొందుతున్నారా? ఈ విషయంలో భారతదేశంలోనున్న పరిస్థితి ఏమిటి? ఒకవేళ 'లింగ అసమానత' ఉంటే దాని సూచికలేవి? విద్యాపరిస్థితి, ఆరోగ్యం, సంపదపై, యాజమాన్యత, పనిలో భాగస్వామ్యం, వివాహవయస్సు, స్త్రీలపైనున్న అణచివేత మొదలగునవి సమాజంలో స్త్రీ పురుషుల స్థితిగతులను తెలియజేస్తాయి. ఇప్పుడు మనం సంక్షిప్తంగా ఈ సూచికలను అధ్యయనం చేద్దాం.

### 11.4.1 లింగ నిష్పత్తి




సమాజంలో స్త్రీల స్థితిని చూపే చాలా ముఖ్యమైన మరియు సున్నితమైన స్థితి సూచిక 'లింగనిష్పత్తి' సగటున ప్రతి వెయ్యిమంది పురుషులకు గల స్త్రీల సంఖ్యగా లింగనిష్పత్తిని నిర్వచిస్తారు. ఏ సమాజంలోనైనా సగటున ప్రతి వెయ్యి మంది పురుషులకు కనీసం వెయ్యి మంది స్త్రీలు ఉండాలి.

దురదృష్టవశాత్తు మనదేశంలో లింగనిష్పత్తిలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంటూ వస్తున్నది. పరిస్థితి పట్టణ ప్రాంతాల్లో మరింత ప్రమాదకరంగా ఉన్నదని గణాంకాలు హెచ్చరిస్తున్నవి. ఇంకొక ముఖ్యమైన సూచిక 'బాల బాలికల లింగనిష్పత్తి'. ఇది '0' నుండి '6' సంవత్సరాల మధ్య గల వయసున్న బాలబాలికల యొక్క లింగనిష్పత్తిని సూచిస్తుంది. 'యునైటెడ్ నేషన్స్ చిల్డ్రన్ ఫండ్' యొక్క అచనా ప్రకారంగా, సరైన సంరక్షణ లేని కారణంగా, ఆడశిశువుల అత్యధిక మరణాలు మరియు ఆడశిశువుల భ్రూణ హత్యల వల్ల దాదాపు 50 మిలియన్ల మంది బాలికలు మరియు స్త్రీలు భారతదేశ జనాభా నుండి అదృశ్యం అవుతున్నారు. 1901 నుండి 2011 జనగణన నివేదికల ప్రకారముగా లింగనిష్పత్తి క్రమంగా పడిపోతున్నది. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాలలో ఈ నిష్పత్తి పతనం చాలా వేగంగా జరుగుతున్నది. 2011 జనగణన ప్రకారముగా మనదేశంలో లింగనిష్పత్తి 940 కాగా, పిల్లల లింగనిష్పత్తి 914 మాత్రమే. ఈ అనారోగ్యకరమైన ధోరణి ఒక సంప్రదయంగా ఇదే పద్ధతిలో విస్తరిస్తూ కొనసాగుతున్నది. మనభవిష్యత్తు కొరకు మనమంతా తప్పనిసరిగా ఆడపిల్లల్ని కాపాడుకుని తీరాలి.

## 11.4.2 విద్య

కుటుంబం లోపల మరియు సమాజంలో స్త్రీల యొక్క స్థితి అనేది వారి విద్యతో ప్రత్యక్ష సంబంధాన్ని కలిగియుంటుంది. ఆవిధంగా, లింగ సమానత్వానికి మరియు సాధికారతకు విద్య అనేది కొన్ని ప్రాథమిక సూచికల్ని రూపొందిస్తుంది. ప్రాథమిక స్థాయిలో సంబంధిత సూచికలుగా బాలికల విద్యాస్థాయిలు, అక్షరాస్యతాస్థాయిలో లింగపరమైన లోపాలు, నమోదు రేటు మరియు బడికి దూరమైన పిల్లల (డ్రాపవుట్) రేటు మొదలగునవి కలవు. ఉన్నతస్థాయి విద్య, స్త్రీలకు ఆత్మగౌరవం, ఎక్కువ సంపాదించే సామర్థ్యము కలిగించుట, మంచి ఆరోగ్యము మరియు తమ జీవితంపైన తమకు సరైన నియంత్రణ మొదలైన అంశాలకు హామీనిస్తుంది.

స్త్రీ విముక్తి, స్వేచ్ఛకు ఎంతగానో దోహదపడగల విద్యయొక్క విలువను, ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేసి గుర్తింపులోకి తీసుకురాకపోతే 'స్త్రీ విద్యా సమానత్వం' అనేది అర్థంలేనిదిగా లేక అమలు కానిదిగా ఉండిపోతుంది. అక్షరాస్యతారేటులో ఇంకనూ లింగపరమైన పెద్ద తేడా కనిపిస్తూనే ఉంది. పాఠశాలలో వివిధ స్థాయిలలో బాలికలు చదువునుండి నిష్క్రమిస్తూ పాఠశాలకు దూరమవుతున్నారు. దాదాపు 245 మిలియన్ల భారతీయ స్త్రీలు చదివే, వ్రాసే సామర్థ్యానికి దూరంగా ఉన్నారు. 2000 సం॥ని సంబంధించిన వయోజనుల అక్షరాస్యతా నిష్పత్తి 15 సం॥ వయస్సు పైబడిన వారిలో, స్త్రీలలో 46.4% కాగా, పురుషులలో 69%గా ఉంది. మీ దృష్టిలో అమ్మాయిల యొక్క అక్షరాస్యతా శాతం తక్కువగా ఉండటానికి బాధ్యత వహించగల కారణాలేమిటి? మీ పరిసరాలలో, చుట్టూ ఉన్న బాలికలందరూ పాఠశాలకు వస్తున్నారా? ఒకవేళ రానట్లయితే దానికి కారణమేమై ఉంటుంది? వాటిని కనుక్కోండి. అక్షరాస్యత రేటు అనేది కేవలం ఒక సూచిక మాత్రమే. నమోదు శాతం, బడికి దూరమయ్యే పిల్లల శాతం, వేరువేరు విద్యాస్థాయిలలో గల బాలికల సంఖ్య మొదలగునవి కూడా ఈ కోవకు చెందిన సూచికలే.

మీ ప్రాంతంలో ఈ విషయాలలో బాలికల స్థితి ఎలా ఉందో కనుక్కోండి




పటం 7: భారతదేశంలో స్త్రీలు పొందిన విద్యాస్థాయిలు (వనరు: జిఓఐ2001)

పటం 7లో భారతదేశంలో స్త్రీలు పొందిన విద్యాస్థాయి వివరాలు చూపబడినవి. ఇందులో విద్యాస్థాయి పెరుగుతున్న కొద్దీ స్త్రీల సంఖ్యలో క్షీణతను గుర్తించవచ్చు. దేశంలో చాలా రాష్ట్రాలు ఇంకా కనీసం ఎలిమెంటరీ విద్యను కూడా సార్వత్రికం చేయకుండానే ఉన్నవి. ఈ విషయంలో మీ రాష్ట్ర పరిస్థితి ఏమిటి? బాలికల విద్యను మెరుగుపరిచే సవాల్‌ను అధిగమించడానికి మీరు ఎంపికచేసుకున్న విధానాలేమిటి?

## 11.4.3 ఆరోగ్యం

ఆరోగ్యంగా, క్షేమంగా ఉండే ప్రాథమిక హక్కు స్త్రీ, పురుషులందరికీ ఉంది. అయినప్పటికీ, ఆరోగ్య స్థితిలోనూ ఆరోగ్యసేవలు అందుబాటులో ఉండే విషయంలోనూ మరియు ఆశించిన ఆరోగ్య ఫలితాల విషయంలోనూ 'లింగభేదం' ఒక లోపంగా ఇంకనూ అలాగే ఉంది. ఇతర వయోస్థాయిలతో పోల్చితే శిశుదశలో అత్యధికశాతం ఆడపిల్లలు మృత్యువాత పడుతున్నారు.

ప్రతి వెయ్యిమంది పసిపిల్లలలో ఎంతమంది పిల్లలు పుట్టినప్పటి నుండి ఒక సం॥ వయస్సు వచ్చేలోపు జీవించియుండుటలో విఫలమవుతారో ఆ సంఖ్య 'శిశుమరణాల రేటు' (ఐఎంఆర్)గా నిర్వచింపబడింది. జీవ మరియు జన్యుపరమైన కారణాలరీత్యా శిశు దశలో ఆడపిల్లల కంటే మగపిల్లలే ఎక్కువ చనిపోయే ఆస్కారముంది. అయినప్పటికీ భారతదేశంలో ఆడశిశువుల మరణాల రేటు, మగశిశువుల మరణాల రేటును మించిపోయింది. ఇది శిశు మరణాలపైన గల సాంఘిక మరియు సాంస్కృతిక ప్రభావాల్ని ప్రతిఫలిస్తున్నది.

భారతదేశంలో ఒక స్త్రీ సగటున తీసుకొంటున్న పోషకాహారం 1400 కాలరీలుగా అంచనావేయబడింది. కానీ ఒక స్త్రీ తీసుకోవలసి ఆవశ్యక పోషకాహారం సుమారుగా 2200 కాలరీలు. చాలా మంది బాలికలు మరియు స్త్రీలు పోషకాహార లోపంతో, రక్తహీనత, తక్కువ బరువు సమస్యలతో బాధపడుతున్నారు.

నోట్స్

చట్టప్రకారం బాలికల కనీసం వివాహ వయస్సు 18 సం॥లు. ఈ అంశానికి విరుద్ధంగా భారతదేశంలో ఎంతో మంది బాలికలకు 18 సం॥ వయసులోపే వివాహాలు చేయబడుతున్నవి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో ఈ సమస్యకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. బాల్య వివాహం తరచుగా చిన్న వయసులో గర్భం ధరించడానికి, బాలికల బాల్యం యొక్క విధ్వంసానికి మరియు బాలికల విద్యావకాశాలు కోల్పోవడానికి కారణమవుతున్నంది. చిన్న వయసులో గర్భం ధరించడంవల్ల, పిల్లలు తక్కువ బరువుతో జన్మించడానికి, ముందస్తు ప్రసవాలకు, గర్భవిచ్ఛిత్తికి, ప్రత్యేకించి తల్లులు అనారోగ్యంతో, పోషకాహారలోపంతో బాధపడటం వంటి చెడు ఫలితాలకు దారితీస్తుంది. 2008లో ఆరోగ్య శిశు సంక్షేమ మంత్రిత్వశాఖ జరిపిన 'అంచనా సర్వే' విడుదల చేసిన వివరాల ప్రకారం "2001లో బాలికల యొక్క జాతీయ సగటు వివాహ వయస్సు 18.3 సం కాగా, 2008లో అది 20.6కు పెరిగింది. ఈధోరణి స్వాగతించదగినది.

భారతదేశంలో నున్న హెచ్ఐవీ పాజిటివ్ ప్రజలలో 38% స్త్రీలు ఉన్నారని అంచనా వేయబడింది. కానీ ఎయిడ్స్ కేర్ సంస్థలలో స్త్రీలు పొందినవి కేవలం 25% పడకలు మాత్రమే. అంటే మిగతావారు నిర్లక్ష్యం చేయబడ్డారు. భారతదేశంలో 92% స్త్రీలు పునరుత్పత్తి వ్యవస్థకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నారు. రోజుకు సుమారు 300 మంది స్త్రీలు గర్భకోశ, ప్రసవం, మరియు గర్భధారణకు సంబంధించిన కారణాలతో చనిపోతున్నారు. ప్రతి లక్షమంది పుట్టిన పిల్లలకు తల్లులు మృత్యువాత పడే నిష్పత్తిలో కొంత తగ్గుదల కనిపిస్తున్నప్పటికీ, మహిళల ఆరోగ్యవిషయంలో ఇంకా అది ఒక పరిగణించదగిన ప్రధాన సమస్యగానే మిగిలి ఉన్నది.

ప్రసవ సమయంలో తల్లుల మరణాలు, సంతాన సాఫల్యతాశాతం మరియు ఆశించిన సగటు జీవితకాలం, తదితర సూచికలు కూడా 'ఆరోగ్యం' పరిధిలోకి వస్తాయి. ఈ ప్రామాణికాల మీద, మీ ప్రాంతంలోని మహిళల ఆరోగ్యస్థితిని తెలుసుకోవడానికి ప్రయత్నించండి.

## 11.4.4 శ్రమ జీవులలో భాగస్వామిగా ఉండటం

స్త్రీలకు మరియు పురుషులకు వారి వారి సంబంధిత సంపద, అధికారము, హోదా, గౌరవం, తదితరాలను నిర్ణయించే విషయంలో 'పని' అనేది కీలక భూమిక పోషిస్తుంది. శ్రమజీవులలో భాగస్వామ్యం అనేది పనిచేసే వయసుగల ప్రజలలో (వారు ఏదైనా వృత్తి, ఉద్యోగం, పనిచేసే వారైనా లేదా చేయుటకు ఉత్సాహంగా ఎదురుచూసేవారైనా కావచ్చు) ఒకరిగా, అంటే భాగస్వామిగా ఉండటాన్ని సూచిస్తుంది. అలా శ్రమ జీవులలో భాగస్వామ్యం వహించడం అనేది స్త్రీలకు, వారి ఆర్థిక స్తోమతను పెంచుకొనే విషయంలో ప్రభావాన్ని చూపుతుంది. భాగస్వామ్యం మరియు ఉత్పాదకత అనేది ఆర్థికాభివృద్ధికి దోహదపడే ముఖ్యకారకాలు. జనాభాలో స్త్రీలు 50% ఉంటారు. అయినప్పటికీ శ్రమజీవులలో వారి భాగస్వామ్యం మరియు ఉత్పాదకత తక్కువగా ఉంటోంది.

పనిచేసే చోట కూడా లింగవివక్షకు లేదా అసమానతలకు అవకాశముండే పరిస్థితులను మనం చూడవచ్చు. సమాజంలో అసమానతల్ని పట్టి ఉంచుతున్న కారకాలలో ఇది కూడా ఒకటి.

ఆవిధంగా అది స్త్రీల స్థితిపై తనదైన ప్రభావాన్ని చూపుతోంది. శ్రమజీవులలో అనగా పనిచేసేవారిలో ఒకరుగా భాగస్వామ్యం పొందిన మహిళల యొక్క సమాచారాన్ని పరిశీలిస్తే, శ్రమజీవులలో మహిళల భాగస్వామ్యం తక్కువగా ఉందని తెలుస్తోంది. గడచిన మూడు దశాబ్దాలలో అది గ్రామీణ ప్రాంతాల స్త్రీలలో 35% కంటే, మరియు పట్టణ ప్రాంత స్త్రీలలో 15% కంటే ఎప్పుడూ దాటలేదు. గ్రామీణ ప్రాంత స్త్రీల భాగస్వామ్యం, పట్టణ ప్రాంత స్త్రీల కంటే దాదాపు మూడురెట్లు అధికంగా ఉంది. శ్రమ జీవులలో స్త్రీలు భాగస్వాములుగా ఉండటమనేది గత కొద్ది సంవత్సరాలుగా పతనావస్థను చూపుతోంది. దీనికి గల కారణాలను తెలుసుకోవలసి ఉంది. మరియు ఆ కారణాలను పరిగణలోకి తీసుకోవలసియుంది.

శ్రమ చేసే స్త్రీలలో చాలామంది, అయితే వ్యవసాయం, రోజువారి కూలి, భవన నిర్మాణ కార్మికులు వంటి అసంఘటిత రంగాలలోనయినా పనిచేస్తున్నారు లేదా అతి తక్కువ వేతనాలు చెల్లించే ఉద్యోగాలలోనయినా పనిచేస్తున్నారు. చాలా మంది స్త్రీలు దాదాపు ఎలాంటి వేతనమూ లేని పనిలో మ్రగ్గుతున్నారు. ఒక అంచనా ప్రకారం మనుషులతో చేయబడే మొత్తం శ్రమలో 2/3 వంతును మహిళలే చేస్తున్నారు. అయినప్పటికీ ఆర్థికాభివృద్ధిలో వారి భాగస్వామ్యానికి ఎలాంటి గుర్తింపు లభించడం లేదు. ఎందుకిలా జరుగుతోంది? స్త్రీలు చేసే ఏ పని 'శ్రమ' కాదో ఆలోచించండి.

మరొక సంబంధిత అంశము 'సమానవేతనం' ఏ ఇద్దరు వ్యక్తులకైనా సమానంగా చేసే ఒకే పనికి సమానమైన చెల్లింపులుండాలని 'సమానవేతనం' నిర్వచించబడింది. గడచిన 30 సంవత్సరాలలో సమాన పనికి వేతనమివ్వాలని స్త్రీలు చాలా బలంగానే కొట్లాడినప్పటికీ, ఒకే వృత్తిలో లేదా పనిలో కొనసాగుతున్న స్త్రీ పురుషుల సంపాదనల నడుమ ఆ వ్యత్యాసము మరియు వెలితి అలాగే ఉన్నవి. పని విలువకు సంబంధించి లింగపరంగా సమానత్వాన్ని సాధించిన దేశాలున్నాయి. స్త్రీల యొక్క సంప్రదాయక శ్రమ, ఇంటిపని తదితరములు చాలా ఉపయోగకరమైన మరియు మద్ధతునిచ్చే పనుల కోవకు చెందుతాయి. కానీ, పోల్చి చూసినపుడు ఈ పనులకు, మగవారు బయట చేసే పనులతో సమానమైన విలువను ఇవ్వడంలేదు. ఇది వేతనాల తేడాకు మరియు వెలితికి దారితీస్తుంది. తక్కువ వేతనాలు చెల్లించబడే సమూహాలలో చేర్చుకొనబడిన స్త్రీలకు తమ వేతనాల్ని పెంచాలని కొట్లాడే అధికారం కూడా పరిమితంగానే ఉంటుంది. అంతే కాకుండా, కుటుంబ కారణాల రీత్యా స్త్రీలు పార్ట్‌టైం పని చేయడంలోనూ, అప్పుడప్పుడూ పని లేదంటే దానికి అంగీకరించడంలోనూ పురుషులకంటే ఎక్కువ అనుకూలంగా ఉంటారు. ఈ విషయాలు, స్త్రీలు ఇంటికి తీసుకువెళ్ళే వేతనాలపై మరియు వారి ఉపాధి అవకాశాలపై ప్రభావాన్ని చూపుతాయి. వేతనాలలో తేడా అనేది అసంఘటిత రంగాలలో మరింత స్పష్టంగా కనిపిస్తుంది.

స్త్రీలు, తమ పేరుమీద ఏదైనా ఆస్తినికి కలిగియుండటం అనేది చాలా కష్టంగానే ఉంటోంది. ఒక వేళ వారిపేరు మీద ఆస్తులున్న సందర్భాలలో కూడా, ఆ ఆస్తుల మీద వారు చాలా తక్కువ నియంత్రణాధికారాన్ని కలిగియుంటున్నారు. పనిచేసి సంపాదిస్తున్న స్త్రీలు కూడా, వారి సంపదను లేదా సంపాదనను వారు మగవారివలె పూర్తిగా కాకుండా, ఏదో ఒకమేరకే కలిగియుంటారు. అంటే స్త్రీల సంపాదన మీద స్త్రీలకే స్వేచ్ఛలేని పరిస్థితి ఉంది. ఇది కూడా స్త్రీల స్థితిపై ప్రభావాన్ని చూపుతోంది.

నోట్స్

### 11.4.5 దురాగతాలు మరియు నేరం

స్త్రీల పట్ల జరుగుతున్న దురాగతాలు మరియు నేరం అనేవి సమాజంలో స్త్రీల స్థితిని చూపడానికి చక్కని సూచికలు. ప్రజలందరిమీద జరిగే దొంగతనం, మోసం వంటి నేరాలు, అవి స్త్రీల మీద జరిగినా సరే, కేవలం నేరాలు మాత్రమే అవుతాయి. కానీ, ప్రత్యేకించి స్త్రీల మీద, స్త్రీ అనే లింగభావనతో సంబంధం కలిగినటువంటి వాటిగా జరిగే లేదా ఆమె స్త్రీ, అవ్వడం వల్ల మాత్రమే ఆమె మీద జరగడానికి ఆస్కారం కలిగిన నేరాలను 'స్త్రీల పట్ల నేరాలు'గా వ్యవహరిస్తారు. ఆడశిశువుల భ్రూణహత్యలు, శిశుహత్యలు, బాలికలపై లైంగిక యత్నాలు, అల్లరిపెట్టుట, లైంగిక వేదింపులు, వరకట్నం, బాల్యవివాహాలు, ఇతర స్త్రీలతో శారీరక సంబంధాలు, అత్యాచారాలు, అంతం చేయుట, అక్రమరవాణా, వ్యభిచారంలోకి నెట్టుట, బలవంతపు గర్భస్రావాలు, ఎత్తుకొని పోవుట, జననాంగ భాగాలను గాయపరచుట, అసభ్యంగా, అమర్యాదగా ప్రవర్తించుట, ఆధిపత్యం చూపుట, గృహహింస,కార్యాలయ హింస, తదితరాలు స్త్రీల పట్ల జరుగుతోన్న సాధారణ నేరాలు. 'నేషనల్ క్రైమ్ రిపోర్ట్ బ్యూరో' 2008లో ఇచ్చిన గణాంకాల ప్రకారం స్త్రీల మీద ప్రతి 29 నిమిషాలకొక అత్యాచారం, ప్రతి 15 నిమిషాలకొక లైంగిక అకృత్యం సంభవిస్తున్నది. లైంగిక హింస ప్రతి 53 ని.లకు జరుగుతండగా ప్రతి 14 నిమిషాలకొక స్త్రీ హత్య జరుగుతున్నది. ప్రతి 9 నిమిషాలకు ఒక క్రూర చర్య, ప్రతి 77 ని.లకు వరకట్న హత్య జరగుతోన్నవి. ఇంకా మరిన్ని వివరాల కొరకు మీరు 'నేషనల్ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా' వారి వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

గృహహింస అనేది స్త్రీపైన, ఇంటి నాలుగుగోడల మధ్య సంభవిస్తుంది. అంటే కుటుంబం



నుండి ఇది జరుగుతుంది. కానీ, ఇది చాలా తీవ్రస్థాయిలో సమాజంలో లింగ అసమానత పెరిగిపోవడానికి కారణమవుతున్నదని గుర్తించబడింది. ఉన్నత విద్య, ధనము, ఆస్తి తమ పేరు మీద కలిగియుండటం అనే విషయాలు స్త్రీల మీద జరిగే గృహ హింసను ఒక మేరకు తగ్గించగలిగేవిగా గుర్తించారు. స్త్రీల మీద గృహహింసకు వ్యతిరేకంగా 2005లో ప్రభుత్వం ఒక చట్టాన్ని తీసుకొచ్చింది.

"సమాజంలో 'స్త్రీ స్థానం' అనేది ఆ సమాజం యొక్క నాగరికతను తెలుసుకోవడానికి ప్రామాణికం" అనేది ప్రఖ్యాతిగాంచిన నానుడి. అయినప్పటికీ ఈ సమాజం చేత సృష్టించబడిన సంకెళ్ళలో స్త్రీలు ఇంకా బందీలుగానే ఉండడాన్ని మనం చూస్తున్నాం. స్త్రీలను కష్టాల్లోకి నెట్టివేసిన ప్రణాళికాబద్ధమైన, దుర్మార్గమైన పరిస్థితులు ఎలాంటివో పటం 8లో వివరంగా చూపబడినవి. స్త్రీ పురుషులిరువురి కోసం, ఈ సమాజాన్ని ఒక క్రమపద్ధతిలో మరింత న్యాయబద్ధంగా రూపొందించుటకై ఇప్పుడున్న సవాళ్ళను ఎదుర్కోవడానికి తగిన దారులను మనం అన్వేషించాల్సిన, కనుక్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### మీ ప్రగతిని సమీక్షించుకోండి 11.3

1. ఈ క్రింది ప్రశ్నలకు ఇచ్చిన సమాధానాల నుండి తగినదానిని సూచించే అక్షరాన్ని ఎంపికచేసి, దానికి వృత్తం చుట్టండి

1. ఈ క్రింది వానిలో ఏది సమాజంలోని 'స్త్రీల స్థితి'ని సూచించదు?

   అ) సంపదపై హక్కు   ఆ) విద్య

   ఇ) మాతృభాషా జ్ఞానము ఈ) లింగ నిష్పత్తి

2. లింగ నిష్పత్తి ఇలా నిర్వచించబడింది

   అ) ప్రతి వెయ్యి మందికి పురుషులకు గల స్త్రీల సంఖ్య

   ఆ) ప్రతి వెయ్యి మంది స్త్రీలకు గల పురుషుల సంఖ్య

   ఇ) ప్రతి వంద మంది పురుషులకు గల స్త్రీల సంఖ్య

   ఈ) ప్రతి పదివేల మంది పురుషులకు గల స్త్రీల సంఖ్య

3. ఈ క్రింది వానిలో ఏ వాక్యము సత్యము?

   అ) మనదేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో కూడా లింగ నిష్పత్తి పడిపోతోంది

   ఆ) పురుషుల సంఖ్య కంటే స్త్రీల విద్యాస్థితి కొంత మెరుగ్గా ఉంది

   ఇ) ఎక్కువ జీతమిచ్చే వృత్తులలో పురుషులకంటే స్త్రీల సంఖ్య ఎక్కువగా ఉంది

   ఈ) గర్భధారణలో వచ్చే సమస్యలను నిరోధించడానికి బాలికలకు బాల్య వివాహాలు చేయాలి

4. మన సమాజంలో స్త్రీలపై పరిమితి విధించడం అనే అంశంతో సంబంధం కలిగినట్టిది

అ) నిష్ప్రయోజన సమూహంగా ఉండటం

ఆ) పక్షపాతము

ఇ) అధికారం లేకపోవడం

ఈ పైవన్నీ

5. స్త్రీలకు సంబంధించి ఈ క్రింది వాక్యాలలో ఏది సత్యము?

అ) తక్కువ విద్యాస్థాయి వారి అవకాశాల్ని దెబ్బతీస్తుంది

ఆ) ఇంటిపని బాధ్యతలు మరియు సంప్రదాయ నమ్మకాలు బాలికలు పాఠశాల నుండి దూరం కావడానికి కారణమవుతున్నాయి.

ఇ) చిన్నవయసులో వివాహం వల్ల తొందరగా గర్భం దాల్చడం వల్ల అనారోగ్యం పాలవుతున్నారు.

ఈ) పైవన్నీసత్యము.

6. ఈ క్రింది వాక్యాలలో ఏది సత్యము?

అ) ఉన్నతస్థాయి విద్యనభ్యసించిన స్త్రీలు సంతోషకరమైన జీవితాన్ని గడపడంలో భిన్నంగా ఉంటారు.

ఆ) నిరుద్యోగులైన స్త్రీలు కూడా దేశ ఆర్థికాభివృద్ధిలో పరోక్ష పాత్ర వహిస్తున్నారు.

ఇ) పనిచేసే చోట పురుషులతో సమానంగా జీతం తీసుకోవడానికి స్త్రీలకు అర్హత లేదు.

ఈ) శ్రామికులను లింగపరంగా విభజించడం అనేది దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది.

## 11.4.6 లింగ వివక్షను అధిగమించుట

లింగ వివక్ష అనేది మనుషుల మధ్య పక్షపాతాన్ని పెంచి, అన్యాయమైన మరియు అసమానమైన సమాజాన్ని ముందుకు తెస్తుంది. ఇది ఏ రకంగానూ సమాజానికి మంచిది కాదు. మరియు ఇది తప్పుడు ధోరణి కూడా అయినందువల్ల మనం దీనిని అధిగమించాల్సిన అవసరముంది. లింగ వివక్ష అనేది వ్యక్తులను (బాలికలను మరియు స్త్రీలను) వారి ఆశలు, ఆకాంక్షలు, శక్తిసామర్థ్యాలననుసరించి గౌరవించదు. అది సహజత్వానికి విరుద్ధంగా పనిచేస్తూ వ్యక్తుల యొక్క అభివృద్ధిని, దేశ ప్రగతిని, సమాజ వికాసాన్ని అడ్డుకుంటూ, వెనక్కిలాగుతూ కుంటుపడేలా చేస్తుంది. ఆర్థికాభివృద్ధికి మరియు మానవాభివృద్ధికి 'లింగసమానత' అనేది కేంద్రబిందువులాంటిది. స్త్రీలు మరియు పురుషులు సాపేక్షంగా సమానత్వాన్ని పొందినపుడు ఆర్థికరంగాలు ముందుకు దూసుకుపోతాయి. బాలల ఆరోగ్యం మెరుగుపడుతుంది మరియు సమాజంలో నాగరికత ఉన్నతస్థాయికి చేరుకుంటుంది. 'లింగసమానత్వం' అనేది మానవ హక్కులలో చాలా ముఖ్యమైన హక్కు. లింగభేదము ఒక సమాజం యొక్క ప్రగతిని

అడ్డుకుని, నిర్బంధిస్తుంది. ఎందుకంటే అది జనాభాలోని సగం మంది అవకాశాలను పరిమితం చేస్తుంది కాబట్టి. మానవజాతిలోని సగం మందిపైన వివక్ష చూపుతూ ఆ జనాభాను సాంఘిక మరియు ఆర్థిక కార్యకలాపాలకు దూరం పెడుతూ, మనం మన లక్ష్యాలను చేరుకోవడం, కనీసం మన లక్ష్యాలను స్పష్టంగా నిర్వచించుకోవడం అసాధ్యం. ఎప్పుడైతే స్త్రీలను, వారి పూర్తి శక్తిసామర్థ్యాలు వినియోగించకుండా అడ్డుపడతామో, ఆ శక్తిసామర్థ్యాల నష్టం మొత్తంగా సమాజనష్టంలో భాగమవుతున్నది. ఇంకా, ఒక రూపంలో నున్న అసమానత మరికొన్ని క్రొత్త రకాల అసమానతల్ని సృష్టిస్తుంది. కాబట్టి అన్ని రకాల అసమానతలపైన తప్పకుండా పోరాడాల్సిందే మరియు ఎలాగైనా వాటిని అధిగమించాల్సిందే. లింగ సమానత అనేది స్త్రీ పురుషులిరువురినీ అణచివేత నుండి, వత్తిడి నుండి మరియు గతానుగతికంగా మూసవిధానంలో ఉండే అవస్థనుండి విముక్తి చేస్తుంది. తద్వారా ఒక క్రమపద్ధతిలో ఉండే సాంఘిక పరిస్థితికి దారులు వేస్తుంది. మనం విద్యను లింగపక్షపాతం నుండి విముక్తిచేసి ముందుకు తీసుకుపోవలసిన అవసరముంది. విద్యావ్యవస్థలోకి జ్ఞానాన్ని, లైంగిక సున్నితత్వాన్ని సంపూర్ణంగా తీసుకొనిరావడానికి మనమంతా ఉద్యమస్థాయిలో గట్టిగా ప్రయత్నించాలి.

## 11.4.7 తరగతి గదులలో లింగ వివక్ష

లింగ సంబంధాలను మరియు లింగ అధికారాన్ని పునర్నిర్వచించుటకు, తద్వారా సంఘ రూపాన్ని ఆదర్శవంతంగా మార్చడానికి విద్య అనేది చాలా శక్తివంతమైన ఉదాహరణగా, ఉపకరణంగా ఉపయోగపడుతుంది. అయినప్పటికీ పాఠశాలలు, ఉపాధ్యాయులు మరియు విద్యా ప్రణాళిక మొదలగునవి బాలురు, బాలికల మధ్యనున్న అసమానతల్ని, పక్షపాతాన్ని పారద్రోలకుండా ఇంకా అలాగే పట్టి ఉంచుతున్నవి. చాలా అధ్యయనాలు వెల్లడించిన ప్రకారముగా (1) బాలురు ఉపాధ్యాయులనుండి ఎక్కువ శ్రద్ధను పొందుతారు. అనగా ఉపాధ్యాయులు బాలురపై ఎక్కువ శ్రద్ధను పెడతారు. (2) ఉపాధ్యాయులు తరచుగా బాలురను పొగుడుతారు (ప్రశంస). (3) విద్యాపరమైన సహాయాన్ని బాలురే ఎక్కువ పొందుతారు (ఉపాధ్యాయుల సహకారం). (4) తరగతి గదిలో జరిగే చర్చలో ఉపాధ్యాయులు మగపిల్లల ఆలోచనలకు, అభిప్రాయాలను ఎక్కువగా అంగీకరిస్తారు లేదా ఆమోదిస్తారు (5) కలిసి పనిచేయడంలో, తమ నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించడంలో బాలికలకంటే బాలురు ఎక్కువ అవకాశాలను పొందుతారు. (6) బాలికలు తమ లింగపరమైన పాత్రను దాటి స్వేచ్ఛగా ప్రవర్తించినపుడు ఉపాధ్యాయులు

> **న్యాయము మరియు సమానత్వము**
>
> లింగ సమానత అనేది స్త్రీలు మరియు పురుషులతో ఒకేవిధంగా, స్వచ్ఛంగా, పద్ధతిగా నడుచుకొనే ప్రక్రియ. ఆ స్వచ్ఛతను హామీ ఇవ్వడానికి చాలా తరచుగా తగు ప్రమాణాలను వాడవలసి ఉంటుంది. మరియు ఆ ప్రమాణాలు చారిత్రాత్మకంగా, సాంఘికంగా నష్టపోతూ వచ్చినవారికి, న్యాయంగా తగు పరిహారాన్ని ఇస్తూ, సమస్థాయిలో ఉండే ఒక మైదానాన్ని పిల్లలందరికోసం ఏర్పాటు చేస్తాయి. సమానత్వాన్ని సాధించడానికి మరియు నిష్పక్షపాతమైన అభ్యసన ఫలితాలను ఆశించడానికి న్యాయము అనేది ఒక వనరుగా ఉంటుంది.

వారిని తీవ్రంగా మందలిస్తారు లేదా విమర్శిస్తారు. (7) ఉపాధ్యాయులు విషయసూచికలోనున్న లింగభేదాన్ని, పక్షపాతాన్ని ప్రశ్నించకుండానే విద్యాప్రణాళికా సామగ్రిని నిర్వహిస్తారు లేదా వినియోగిస్తారు. (8) ఉపాధ్యాయులు బాలికల నుండి విద్యాపరమైన అభ్యసన ఫలితాలను తక్కువస్థాయిలో ఆశిస్తారు. (9) ఉపాధ్యాయులు పాఠశాల వనరులను ఉపయోగించడంలో బాలుర వైపు మొగ్గుచూపుతూ బాలికలపట్ల వివక్ష చూపుతారు. (10) ఉపాధ్యాయులు బాలికల అవసరాలపట్ల సున్నితత్వాన్ని కలిగియుండరు. (11) ఉపాధ్యాయులు తరగతిగదిలోనూ మరియు బయట పిల్లలతో సంభాషించేటపుడు లింగపరమైన భాషను ఉపయోగిస్తారు.

పక్షపాతము మరియు అసమానతలు పిల్లల అభివృద్ధిని, అభ్యసనాన్ని నాశనం చేస్తున్నవి. పైన పేర్కొన్న పద్ధతులను పాటించేవారు పిల్లలలో ద్వేషాన్ని, మోసాన్ని, చదువులో వెనుకబాటును, వైఫల్యాన్ని, నిరాశను నింపుతూ అసమానతలింకా పెరిగిపోవడానికి కారకులవుతున్నారు. పై పద్ధతులను ఉపాధ్యాయులు తెలిసో తెలియకో లేదా అప్రయత్నంగానో పాటిస్తున్నప్పటికీ, జరుగుతున్న నష్టం మాత్రం చాలా తీవ్రస్థాయిలో ఉంటోంది. అందుకే ఉపాధ్యాయునికి 'లింగసమానత'కు సంబంధించిన జ్ఞానం మరియు ఆచరణ తప్పనిసరి అవసరం.

## 11.4.8 లింగ వివక్షలేని సమాజాన్ని నిర్మించుటలో ఉపాధ్యాయుల పాత్ర

జాతీయ విద్యా-విధానము 1986 చెప్పినట్లుగా, "స్త్రీల స్థితిలో ప్రాథమికంగా మార్పును తీసుకొచ్చే కారకంగా విద్య ఉపయోగపడుతుంది." గతకాలం నుండి సమాజంలో పేరుకుపోయిన వక్రతలను ఒక క్రమపద్ధతిలో తటస్థం చేయుటకు, స్త్రీలవైపు నిలబడి సమస్యను పరిష్కరించుటకు బాగా అర్థం చేసుకోబడిన తరుణోపాయం లేదా మార్గము ఒకటి తప్పకుండా ఉంటుంది. మహిళాసాధికారతను సాధించుటలో జాతీయ విద్యావిధానము ఒక ఉపయోగకరమైన అంతర్నిర్మాణము కలిగినటువంటి పాత్రను పోషిస్తుంది. అది విద్యా-ప్రణాళికను, పాఠ్యపుస్తకాలను, నిర్ణాయక శక్తులను మరియు పరిపాలకులను మిళితం చేసి కార్యక్రమాలను రూపొందించడం, ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణలు, పునశ్చరణ తరగతుల్ని సరికొత్తగా రూపొందించి, వాటిద్వారా నూతన విలువల్ని అభివృద్ధిపరుస్తూ, బాలబాలికల ద్వారా ఆ విలువల్ని సమాజంలో ముందుకు తీసుకెళ్తుంది. ఈ ప్రక్రియలో విద్యాసంస్థలను క్రియాశీలక భాగస్వాములను చేస్తుంది. ఇది ఒక ముఖ్యమైన, విశ్వసనీయమైన మరియు సాంఘిక నిర్మాణంతో ముడిపడిన చర్య అవుతుంది.

పైన పేర్కొన్న విషయాల వెలుగులో మనం ప్రయాణిస్తున్నప్పుడు, మనకు కొన్ని ప్రశ్నలు ఎదురవుతాయి. మన విద్యావిధానాలు మార్పువైపుగా చలనశీలంగా ఉన్నాయా? మన విద్యాసంస్థలు సాంఘిక మార్పును తీసుకురావడం కొరకు ఉద్దేశించి కొనసాగుతున్నవేనా? విద్యాసంస్థలు తమ బాధ్యతల విషయంలో స్పృహను కలిగియున్నాయా? మరియు విద్యావిధానం అనేది లింగభేదాన్ని రూపుమాపే బాధ్యతను కలిగియుంటూ, అభ్యసనానుభవాలను సాధికారపరచుట కొరకు కృషిచేసేలా ఉండవలసిన అవసరం విద్యాసంస్థలకున్నదా? ఈ ప్రశ్నల పరంపర కొనసాగుతూనే ఉంటుంది.

అసలు సమస్య ఏమిటంటే ఉపాధ్యాయులు తమకుతాము లింగపక్షపాతం యొక్క చేతిలో చిక్కియుండటంతోపాటు, లింగ సున్నితత్వం కొరవడిన స్థితిలో ఉన్నారు. ముందు మనం చెప్పుకున్న లక్ష్యాలు లింగ సున్నితత్వం గల ఉపాధ్యాయుల అంకితభావంతో కూడిన ఆచరణ ద్వారా మాత్రమే సాధించబడతాయి. ఉపాధ్యాయులు వ్యక్తిగతంగానూ మరియు సామూహికంగానూ కృషి చేయడంవలన, సమానత్వం గల సమాజంలో స్త్రీలు మరియు పురుషుల యొక్క ఆరోగ్యకరమైన మరియు ఫలప్రదమైన జీవనం కొరకు అసవరమైన జ్ఞానాన్ని, నైపుణ్యాలను, వైఖరులను మరియు విలువలను ప్రోదిచేస్తారు. దీనికి '**లింగసున్నితత్వము**' చాలా అవసరం.

**అంతర్జాతీయ మహిళాదినం**

ప్రపంచవ్యాప్తంగా, ప్రతి సంవత్సరం 'మార్చి 8'ని అంతర్జాతీయ మహిళాదినంగా జరుపుకుంటారు. సమాన పని కొరకు, సమాన అవకాశాల కొరకు, తద్వారా తమను తాము అభివృద్ధి పరచుకొనడం కోసం మహిళలు సామూహికంగా ఉద్యమించి పోరాడిన సంఘటన అమెరికాలో జరిగింది. ఆపై అంతర్జాతీయ మహిళా సమావేశాలు జరిగాయి. ఆ సందర్భానికి గుర్తుగా దీనిని జరుపుకుంటారు. స్త్రీ పురుషులు తమ తమ బాధ్యతలను గుర్తెరిగి, ఈ సమాజాన్ని లింగసమానత, లింగన్యాయం గల సమాజంగా రూపొందించే విధంగా నడుచుకోవాలని ఈ దినం గుర్తు చేస్తోంది. జర్మనీ సోషలిస్టు నాయకురాలు 'క్లారాజెటిన్' ప్రతిపాదనతో మహిళాదినోత్సవం జరుపుకోవడం ప్రారంభమైంది. ఆ వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయండి. మీ పాఠశాలలో అంతర్జాతీయ మహిళాదినం జరుపుకొంటారా?

విద్యార్థులు ఆశించే లింగపరమైన పాత్రలమీద ఉపాధ్యాయుల ప్రభావం ఉంటుంది. ఈ ప్రభావం, విద్యార్థుల అభ్యసన ఫలితాలమీద మరియు సమకాలీన సమాజంలో వారు నిర్వహించే పాత్రమీద కూడా తనదైన ముద్రను వేస్తుంది.

స్త్రీత్వము, పురుషత్వములకు సంబంధించిన భావనలను, సమాజంలో నెలకొని ఉన్న లింగపరమైన సంబంధాలను, వాటిలోని అవకతవకల్ని ప్రశ్నించే విధంగా విద్యార్థులను తయారుచేసేలా విద్యావిధానాలు తప్పనిసరిగా మార్పుచెందాల్సిన అవసరముంది.

బాలికలు మరియు బాలురు కలసిమెలసి ప్రశ్నించే విధంగా, చర్చించే విధంగా, సరికొత్త దృక్కోణాలను దర్శించే విధంగా ఆయా సందర్భాలను, అవకాశాలను, వీలును విద్యార్థులకు పాఠశాల కల్పించాలి. ఆవిధంగా విద్యార్థుల మధ్య క్రొత్త గుర్తింపులు మరియు అవసరాలు, ఇంకా క్రొత్త సంబంధాలు నెలకొంటాయి. అందువల్ల ఈ విషయంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యమైనది మరియు గుణదోషములను విచారించవలసిన సూక్ష్మగ్రాహ్యత కలిగినది అవుతుంది. అంశాలను సందర్భాలను, సన్నివేశాలను, అభ్యసనను సమతుల్యతతో నిర్వహించవలసిన నైపుణ్యాలను కలిగిఉండవలసినది కూడా అవుతుంది.

తరగతిగదిలోపల మరియు బయట బాలురు, బాలికల నడుమ సాంఘిక సంబంధాలు నెలకొల్పడంలో, వారి ప్రవర్తనల్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుడు, గుర్తించదగిన గొప్పపాత్రను పోషిస్తాడు. లింగపరమైన సంబంధాలను పునర్నిర్మించడంలో ఉపాధ్యాయులు విద్యార్థులను ఎంతగానో ప్రభావితం

చేయగలరు. అలా వారు లింగసమానతను సాధించే మార్గంలో పనిచేయగలరు. అంతేకాదు, సమాజంలో వ్యాపించియున్న అన్ని రకాల లింగ అసమానతల్ని ఉపాధ్యాయులు తుడిచివేయగలరనేది వాస్తవం. వారు లింగ వివక్షతను ప్రతిఘటిస్తూ, ఆ పనిలో గుర్తించదగిన ఫలితాలను ఖచ్చితంగా పొందగలరు. ఉపాధ్యాయులు ఈ పనిని తరగతి గదిలోనున్న లింగ అసమానతల్ని జాగ్రత్తగా గుర్తిస్తూ, వాటిని రూపుమాపడానికి చైతన్యంతోకూడిన ప్రయత్నాలను చేయడం ద్వారా సాధించగలుగుతారు. ఉపాధ్యాయులు తమ బోధనాపద్ధతులు, తరగతి నిర్వహణ, వనరుల కేటాయింపు, శ్రమవిభజన మొదలగువాటి ద్వారా బాలబాలికల నడుమ నెలకొని ఉన్న పక్షపాతాన్ని మరియు అసమానతల్ని క్రియాశీలకంగా సరిచేయగలరు. ఉపాధ్యాయుడు తన చైతన్యంతో, నిజాయితీతో కూడిన ప్రయత్నాలతో లింగ పక్షపాతాన్ని నిర్మూలించి, లింగసమానతను సాధించానికి, ఈ క్రింది పనులను చాలా జాగ్రత్తతోను, మెలకువతోను మరియు మెళకువతోను చేయవలసి ఉంటుంది.

- తరగతిలోపల మరియు బయట ఉపాధ్యాయులు తమను తాము లింగవివక్ష పాటించని వ్యక్తులుగా మలచుకొని ప్రవర్తించాలి.
- ముందు ముందు తలెత్తబోయే లింగపక్షపాతమును నిరోధించడానికి, ఎప్పటికప్పుడు లింగపక్షపాతమును గర్తించి సరిచేయడానికి, ఉపాధ్యాయులు తమ సొంత ప్రవర్తనను మరియు పిల్లల ప్రవర్తనలను జాగ్రత్తగా, జెండర్ స్పృహతో పర్యవేక్షించుకోవాలి.
- ఉపాధ్యాయులు తమ భాషను ఉపయోగించేటప్పుడు అందులో లింగ పక్షపాతమును మానుకోవాలి. తప్పనిసరిగా, లింగపరంగా తటస్థంగా ఉండే భాషను మాత్రమే ఉపయోగించాలి.
- తరగతిలో బాలికలు, బాలురకు కలిపి జట్టుకృత్యాలివ్వడంద్వారా, బాలబాలికలు కలిసి కూర్చునే పద్ధతిని ప్రోత్సహించడంద్వారా వారిలో ఒక సంపూర్ణతను, సమగ్రతను స్థాపించడానికి గట్టిగా ప్రయత్నం చేయాలి.
- బాలురకు, బాలికలకు వారి వారి లైంగికతను బట్టి పనులను పురమాయించడం మానుకోవాలి. ఉదాహరణకు, గదులను, వస్తువులను శుభ్రంచేసే మరియు ఊడ్చే పనులనుప్రత్యేకించి బాలికలకు ఇవ్వడాన్ని, ఏదైనా వస్తువును మోసుకొనిపోయే మరియు బెంచీలు, కుర్చీలు తెచ్చే బరువైన పనులను ప్రత్యేకించి బాలురకు ఇచ్చే స్వభావాన్ని మానుకోవాలి. ఇలాంటి పనులను చేయుటకు బాలబాలికలు కలిసి ఉండే మిశ్రమ సమూహాలను ఏర్పరచాలి. అన్ని పనులను అందరు చేసేలా శ్రద్ధవహించాలి.
- బాలికలనుండి, బాలుర నుండి ఒకే విధమైన ఫలితాలను ఆశించాలి. బాలురు కష్టమైన, మొరటు పనులు చేయడాన్ని, బాలికలు తేలికైన, సుకుమారమైన పనులు చేయడాన్ని ఆశించకూడదు. కష్టతరమైన లేదా బలంగా ఆడవలసిన ఆటలనుండి అమ్మాయిలను మినహాయించి, అబ్బాయిలను మాత్రమే అలాంటి ఆటలను అనుమతించడం వంటివి చేయకూడదనే విషయాన్ని ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు నిర్ధారించుకోవాలి. పిల్లలపట్ల గల విద్యాపరమైన, ప్రవర్తనాపరమైన, క్రీడలు మరియు ఇతర అంచనాలను తరగతి గదిలో వారితో

చర్చించి, ఆయా విషయాలలో వారి మధ్య లింగపరమైన తేడాగానీ, వత్తిడిగానీ ఏమాత్రం ఉండకూడదనే విషయాన్ని వారికి స్పష్టపరచాలి.

- ఉపాధ్యాయులు విద్యాప్రణాళికను లింగ సున్నితత్వంతోనూ మరియు లింగ వివక్ష లేకుండా నిర్వహించాల్సిన అవసరముంది. ఉపాధ్యాయులు తమను తాము లింగ వివక్ష పాటించని ఆదర్శవంతులుగా ప్రదర్శించుకుంటూ, బాలబాలికలందరికీ కూడా మార్గదర్శులుగా వ్యవహరించాలి.
- 'సాధించిన ఫలితాలలో లింగపరమైన వెలితి'ని తొలగించుటలో ఉపాధ్యాయులు క్రియాశీలకంగా ఉండాలి. లింగవివక్షకు సంబంధించిన భావనలను సవాల్‌గా తీసుకోవడం వల్లనే ఇది సాధ్యపడుతుంది. జెండర్ వెలితిని పోగొట్టడానికి, న్యాయపరమైన ప్రామాణికాలను ఉపయోగించుటలో అనుమానపడకూడదు.
- లింగవివక్షకు, పక్షపాతానికి సంబంధించిన ఉదాహరణలను పిల్లలతో చర్చించగలిగే ఏ అవకాశమును కూడా ఉపాధ్యాయులు వదలుకోకూడదు. గతకాలం నుండి వస్తున్న మూస విధానాలలో మారకుండా ఉన్న వ్యక్తిత్వాలతో తాము మిగిలిపోవడాన్ని సవాల్ చేసేవిధంగా విద్యార్థులకు సహాయపడాలి. పిల్లలు తమను తాము లింగవివక్ష లేనివారుగా మార్చుకోవడానికి ఉపాధ్యాయులు వారికి సహకరించాలి.
- ఆడపిల్లలు బిడియాన్ని అధిగమించి తరగతి గదిలో అన్ని కార్యకలాపాలలో స్వేచ్ఛగా పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలి. వారు చెప్పిన సమాధానాలు తప్పైనప్పుడు లేదా సంబంధం లేనివైనప్పుడు, ఆడపిల్లల్ని తగని విధంగా విమర్శించడం కానీ, తిట్టడంకానీ చేయకూడదు.
- నాయకత్వం వహించడం మరియు ఇతర బాధ్యతలలో ఉండటం అనేవి సమవయస్కుల సమూహం నుండి, ఉపాధ్యాయుల నుండి గౌరవం పొందడానికి కారణమవుతాయి. అంతేకాకుండా, పోటీపడే సామర్థ్యాన్ని, స్వయం సమర్థను, ఆత్మగౌరవాన్ని లింగభేదం లేకుండా కోరుకోవడంలో ఉపకరిస్తాయి. ఆడపిల్లలు తమ సొంత హోదాను, తమను తాము గొప్పగా భావించుకునే స్వభావాన్ని (ఆత్మవిశ్వాసాన్ని) కలిగియుండేలా, బాలురలో మరియు బాలికలలో ఆ లక్షణాలను ఒకే ప్రామాణికాలతో బలపరిచే విధంగా ఉపాధ్యాయులు వివిధ పనులను, బాధ్యతలను వారిరువురికీ పురమాయించాలి.
- చాలామంది అమ్మాయిలు, తమ పాఠశాలల్లో సౌకర్యంగా ఉండరు, స్వాగతించబడరు. పాఠశాల యొక్క అన్ని విషయాలతోపాటు బోధనోపకరణాల విషయంలో కూడా అందుబాటును కలిగియుండరు. బాలురను, బాలికలను సమానంగా పరిగణిస్తున్నామా లేదా అనే విషయానికి, చలనంపై ఆంక్షలు మరియు వనరుల అందుబాటు అనేవి అధికారానికి, నియంత్రణకు మరియు అంచనాలకు సంబంధించి చాలా బలమైన పాఠాలు. పాఠశాలలోని అన్ని కృత్యాలలో బాలురవలె బాలికలు కూడా సమానంగా, స్వేచ్ఛగా పాల్గొనుటకు ఉపాధ్యాయులు బాలికలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి. ఒక పాఠశాలలో ప్రతీబాలునికి మరియు బాలికకు మొత్తం విద్యాప్రణాళిక సమానంగా అందుబాటులో ఉండటం అవసరం.

నోట్స్

- రేపటి స్త్రీలు నేటి బాలికలు, బాలురతో సమానంగా అన్ని ఉద్యోగావకాశాల కొరకు సిద్ధం కావాలి. బాలికల ఉద్యోగావకాశాలను వృద్ధిపరడంలో ఉపాధ్యాయులు తప్పకుండా వహించవలసిన పాత్ర ఎంతో గొప్పది.
- ఆడపిల్లలను మగలపిల్లలు భౌతిక మరియు భాషాపరమైన (తప్పుడు పదజాలంతో ఇబ్బందిపెట్టడం అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమస్య. లైంగికమైన వ్యాఖ్యలు, అసభ్యపదజాలం, దౌర్జన్యాలు, బెదిరింపులు మరియు దాడులు అనేవి తరచుగా అమ్మాయిలను బెదరగొట్టి, పాఠశాల కార్యక్రమంలో వారు స్వేచ్ఛగా పాల్గొనే సందర్భాల్ని నిరోధిస్తాయి. బాలికల పూర్తిస్థాయి భాగస్వామ్యం కొరకు పాఠశాల మొత్తంలో అబ్బాయిలతో సమానంగా అన్ని పరిస్థితులు అమ్మాయిలకు అందుబాటులో ఉండేలా ఉపాధ్యాయులు తగిన విధంగా నిర్ధారించుకోవాలి.
- దేశ ఆర్థిక, సాంఘిక మరియు రాజకీయ అభివృద్ధికి తమవంతు భాగస్వామ్యాన్ని అందిస్తున్న మహిళల సేవలను, వారు సాధించిన ఫలితాలను పిల్లలు గౌరవించేలా చేయడంలో ఉపాధ్యాయులు ప్రధాన భూమిక పోషిస్తారు. మహిళలు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా చేస్తున్న సేవలు తప్పనిసరిగా గౌరవాన్ని మరియు గుర్తింపును పొందాలి. అంతర్జతీయ మహిళాదినం, మహిళా శాస్త్రవేత్తల మరియు మహిళా నాయకుల పుట్టిన తేదీలు పరిశీలించడం, వారికి సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించడం వంటివి బాలుర, బాలికల మెదళ్ళలో స్త్రీలపట్ల ఒక గౌరవభావనను ప్రోదిచేయడంలో, మహిళలకు గొప్ప స్థానం ఇవ్వడంలో ఉపకరిస్తాయి.

## మీ ప్రగతిని సమీక్షించుకోండి 11.4

1. ఈ క్రింద కొన్ని పదాలు ఇవ్వబడ్డాయి. వాటిని లింగవివక్షలేని, తగిన తటస్థ పదాలుగా మార్చి వ్రాయండి.

......................................................................................................

......................................................................................................

......................................................................................................

| జెండర్‌ను సూచించే ప్రత్యేక పదం | లింగవివక్ష (జెండర్) లేని తటస్థ పదం |
|---|---|
| కాంగ్రెస్ మ్యాన్ | ------------------------ |
| మ్యాన్ పవర్ | ------------------------ |
| ల్యాండ్ లార్డ్ | ------------------------ |
| హౌస్‌వైఫ్ | ------------------------ |
| పోస్ట్‌మ్యాన్ | ------------------------ |
| స్పోర్ట్స్‌మ్యాన్ | ------------------------ |
| ఛైర్మన్ | ------------------------ |

| | |
|---|---|
| మ్యాన్‌మేడ్ | ------------------------ |
| క్లీనింగ్ లేడీ | ------------------------ |
| వర్కింగ్ మెన్ | ------------------------ |
| సేల్స్ బాయ్ | ------------------------ |

2. ఈ క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు, వాటికి ఇవ్వబడిన సమాధానాలలో నుండి తగినదానిని ఎంపికచేసి, దానికి సంబంధించిన అక్షరమును గడిలో వ్రాయండి.

i) ఈ క్రిందివానిలో, ఒక పాఠశాల నిర్మాణంలో లింగపక్షపాతము, అసమానతను పెంచేది?

అ) పాఠ్యపుస్తకాలలో మారకుండా అలాగే ఉన్న స్త్రీ పురుష పాత్రలు

ఆ) బోధనలో బాలికల పట్ల వివక్ష చూపే అలవాటు

ఇ) బాలురకు, బాలికలకు యూనిఫాంలు భిన్నంగా ఉండుట

ఈ) పైవన్నీ

ii) ఈ క్రిందివానిలో లింగవివక్ష పరంగా, భాషా పక్షపాతం నుండి విముక్తి కలిగినదేది?

అ) మగతనపు చూపు　　ఆ) ఆడపిల్లలాంటి మృదుత్వం

ఇ) ఆడపిల్లలకు తగినది　　ఈ) మానవీయత

iii) ఒక ఉపాధ్యాయుడు చేసిన ఈ క్రింది వ్యాఖ్యానాలలో ఏది లింగపక్షపాతం కలిగినది కాదు

అ) ఒక అమ్మాయివై ఉండి, నీ పనిలో నీవు, ఎలా ఇంత అపరిశుభ్రంగా ఉండగలవు?

ఆ) కేవలం అతడొక అబ్బాయి. అతడు దానిని పొందలేడు.

ఇ) గణితంలోపాటు అన్ని విషయాలలో కృషిచేయడం అనేది, బాలికలు మరియు బాలురకు కూడా చాలా ముఖ్యమైనది

ఈ) అబ్బాయిలు సామాగ్రిని ఎత్తి గది బయటపెడతారు. ఆ తరువాత అమ్మాయిలు ఆ గదిని శుభ్రపరుస్తారు.

3) ఈ క్రింది వాక్యాలలో లింగపరమైన అంశము ఒకటి ఉంది. దానిని గుర్తించి, లింగపక్షపాతం లేకుండా ఉండేలా వాక్యాల్ని సరిచేసి వ్రాయండి.

అ) 'పాఠశాల అభివృద్ధి మరియు పర్యవేక్షక కమిటీ' ఛైర్మన్ తల్లిదండ్రుల నుద్దేశించి మాట్లాడాడు.

ఆ) ఒక శాస్త్రవేత్త ప్రకృతిని అధ్యయనం చేయడంలో ఆసక్తినికి కలిగియున్నాడు.

ఇ) ప్లాస్టిక్ మరియు సిమెంట్ అనేవి మనిషి చేత నిర్మితమైన పదార్థాలకు ఉదాహరణలు

ఈ) పురుషులు, పొలంలో పనిచేస్తారు మరియు స్త్రీలు ఇంటివద్ద పనిచేసి, పిల్లలను సంరక్షిస్తారు.

## 11.5 సారాంశం

లైంగికత అనేది ప్రకృతి ఇచ్చినట్టిది. కానీ లింగవివక్ష (జెండర్) అనేది సమాజం మరియు సంస్కృతి చేత ఏర్పరచబడినట్టిది. లింగ వివక్ష స్త్రీ పురుషులిరువురి మీద దుష్ప్రభావాన్ని చూపుతుంది. అయినప్పటికీ, ప్రస్తుత సమాజంలో ఆ వివక్ష స్త్రీల మీదనే అత్యధికంగా ఉంది. సమాజంలో అంతకంతకూ దిగజార్చబడుతున్న స్త్రీ యొక్క స్థితిని తెలిపే సూచికలు చాలా ఉన్నాయి. వాటిలో విద్యాస్థాయిలు లింగనిష్పత్తి మాతృత్వ సమయంలో మరణాలు (బాలింత మరణాలు), ఆడశిశువుల మరణాలు, శ్రమజీవుల సమూహంలో భాగస్వామ్యం, సంపదపై మరియు భూమిపై యాజమాన్యము, రాజకీయ భాగస్వామ్యం, స్త్రీమీద జరుగుతున్న హింస మరియు నేరాలు మొదలగునవి కలవు. లింగ పక్షపాతము మరియు లింగ వివక్షలకు చాలా సుదీర్ఘమైన చరిత్ర ఉంది. ఈనాడు మనం చూస్తున్న ఈ అసమానత మరియు వివక్ష అనేవి గతం నుండి కాలానుక్రమంగా పెరుగుతూ వచ్చిన వక్రతల ఫలితాలు. లింగ వివక్ష అనేది పలురూపాల్లో ఉంటుంది. ఈ రూపాలు సమాజం చేతం ఏర్పరచబడినవి. లింగ అసమానత అనేది వ్యక్తుల మీద, కుటుంబాల మీద, సమాజం మీద, మానవాళి యొక్క అభివృద్ధి మీద మరియు ఆర్థిక అంశాల మీద దుష్ప్రభావాన్ని చూపుతుంది. లింగ అసమానత మార్చదగినది మరియు మనం దానిని తప్పకుండా మార్చాలి. లింగ సమానత్వాన్ని సాధించుటలో ఉపాధ్యాయుని పాత్ర గణనీయమైనది. లింగపరంగా సమాజాన్ని పునర్నిర్మించి మార్పును తీసుకురావడంలో, ఆ నూతన సమాజాన్ని ముందుకు తీసుకుపోవడంలో ఉపాధ్యాయుడు కీలకపాత్ర పోషించవలసియున్నది.

## 11.6 మీ ప్రగతిని సమీక్షించుకోండి – సమాధానాలు

11.1 విభాగంలో 'మీ ప్రగతిని సరిచూసుకోండి' యొక్క సమాధానాలు:

1. సత్యము లేక అసత్యము

    అ) అసత్యము

    ఆ) సత్యము

    ఇ) సత్యము

    ఈ) అసత్యము

    ఉ) సత్యము

    ఊ) అసత్యము

2. లింగ స్వభావము / జీవనసంబందమైన ధర్మము

    అ) లింగ స్వభావము

    ఆ) జీవ సంబంధమైన ధర్మము

    ఇ) జీవ సంబంధమైన ధర్మము

ఈ) లింగ స్వభావము

ఉ) లింగ స్వభావము

ఊ) లింగ స్వభావము

ఎ) జీవసంబంధమైన ధర్మము

ఏ) లింగ స్వభావము

ఐ) లింగ స్వభావము

ఒ) లింగ స్వభావము

ఔ) లింగ స్వభావము

11.4 విభాగంలో 'మీ ప్రగతిని సరిచూసుకోండి' యొక్క సమాధానములు

I) 1) సత్యము

2) అసత్యము

3) సత్యము

4) అసత్యము

5) సత్యము

6) సత్యము

7) అసత్యము

8) అసత్యము

II) ఈ క్రిందివానిలో ఏవి లింగ వివక్షకు ఉదాహరణలో పేర్కొనండి

1) లింగ వివక్షతా చర్య

2) లింగ వివక్ష లేదు

3) లింగ వివక్ష లేదు

4) లింగ వివక్షతా చర్య

5) లింగ వివక్షతా చర్య

6) లింగ వివక్ష లేదు

7) లింగ వివక్ష లేదు

8) లింగ వివక్షతా చర్య

III) తగిన సమాధానాన్ని ఎంపిక చేయుట

1. (ఆ)

2. (ఉ)

3. (ఈ)

11.5 విభాగంలో మీ ప్రగతిని సరిచూసుకోండి' యొక్క సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1. | కాంగ్రెస్ మ్యాన్ | – | కాంగ్రెస్ పర్సన్ |
| 2. | మ్యాన్ పవర్ | – | హ్యూమన్ పవర్ |
| 3. | ల్యాండ్ లార్డ్ | – | ల్యాండ్ హోల్డర్ |
| 4. | హౌస్ వైఫ్ | – | హౌస్ మేకర్ |
| 5. | పోస్ట్‌మ్యాన్ | – | పోస్ట్ పర్సన్ |
| 6. | స్పోర్ట్స్ మ్యాన్ | – | స్పోర్ట్స్ పర్సన్ |
| 7. | ఛైర్మన్ | – | ఛైర్‌పర్సన్ |
| 8. | మ్యాన్ మేడ్ | – | హ్యూమన్ మేడ్ |
| 9. | క్లీనింగ్ లేడీ | – | క్లీనింగ్ స్టాఫ్ |
| 10. | వర్కింగ్ మెన్ | – | వర్కింగ్ పీపుల్ |
| 11. | సేల్స్ బాయ్ | – | సేల్స్ పర్సన్ |

2) i) ఈ

ii) ఈ

iii) ఇ

3)

(అ) పాఠశాల అభివృద్ధి మరియు పర్యవేక్షక కమిటీ ఛైర్‌పర్సన్ తల్లిదండ్రులనుద్దేశించి మాట్లాడుతున్నారు.

(ఆ) ఒక శాస్త్రవేత్త ప్రకృతి అధ్యయనంపై ఆసక్తిని కలిగియున్నారు. అతడు/ఆమె ప్రాకృతిక దృగ్విషయాలను నియంత్రించే సూత్రాలను కనుక్కోవాలనుకుంటున్నారు.

(ఇ) ప్లాస్టిక్ మరియు సిమెంట్ అనేవి మనుషుల చేత తయారుచేయబడిన పదార్థాలకు ఉదాహరణలు

(ఈ) కుటుంబంలోని మనుషులు పొలంలో పనిచేస్తారు. స్త్రీ పురుషులిద్దరూ వంటపని, పిల్లల సంరక్షణ చూసుకుంటారు.

## 11.7 ప్రాజెక్ట్ పని మరియు ప్రశ్నలు

1. మీరు బోధిస్తున్న ఏదైనా ఒక పాఠ్యపుస్తకాన్ని తీసుకోండి. దానిలో ఎక్కడైనా, ఏదైనా బొమ్మలలో, విషయాలలో, భాషలో లింగపక్షపాతం ఉందేమో గుర్తించండి. మీ పరిశీలనతో సంక్షిప్తంగా

ఒక నివేదిక తయారుచేయండి.

2. ఏదైనా ఒక దినపత్రిక తీసుకోండి. దానిలో ఉన్న బొమ్మలలో, విషయంలో, భాషలో, ప్రకటనలలో లింగపక్షపాతాన్ని గుర్తించండి. ఒక వేళ మీకు అవకాశం ఉంటే ఆ పత్రికలోని విషయంలో లేదా భాషలో లింగ పక్షపాతాన్ని నిరోధించేలా ఎలాంటి మార్పులు తీసుకొస్తారో ఒక నివేదిక వ్రాయండి
3. సమాజంలో స్త్రీల స్థితిని చూపే లేదా విశదీకరించే చిత్రాలను, హెడ్‌లైన్లను, కార్టూన్‌లను దినపత్రికల నుండి సేకరించి ఒక స్క్రాప్ పుస్తకాన్ని తయారు చేయండి.
4. లింగ వివక్షను ప్రశ్నించే మరియు లింగ సమానతను ప్రచారం చేసే నినాదాలను, ఉటంకింపు వాక్యాలను సేకరించి వ్రాయండి.

## 11.8 సంప్రదింపు గ్రంథాలు


1. రిపోర్ట్ ఆఫ్ నేషనల్ ఫోకస్ గ్రూప్ ఆన్ జెండర్ ఇష్యూస్ ఇన్ ఎడ్యుకేషన్. ఎన్‌సిఇఆర్‌టి–2015
2. జెండర్ సెన్సిటివిటీ: ఎ ట్రెయినింగ్ మ్యాన్యువల్. యునెస్కో – 2004
3. గర్ల్ ఎడ్యుకేషన్ ఇన్ ద ట్వంటీ ఫస్ట్ సెంచరీ: జెండర్ ఈక్వాలిటీ, ఎంపవర్‌మెంట్ అండ్ ఎకనామిక్ గ్రోత్. వరల్డ్ బ్యాంక్ – 2004
4. యూనిసెఫ్ – గర్ల్స్ ఎడ్యుకేషన్ (www.unicef.org/girlseducation)
5. యునెస్కో – ఎడ్యుకేషనల్ ఫర్ ఆల్ (http://www.unesco.org/grilseducation)
6. ద యునైటెడ్ నేషన్స్ గర్ల్స్ ఎడ్యుకేషన్ ఇనిషియేటివ్ (యుఎన్‌జిఇఐ) (http://www.ungei.org)
7. సర్వశిక్షా అభియాన్, యంఎచ్‌ఆర్‌జి.గవర్నమెంట్ ఆఫ్ ఇండియా (http://ssa.nic.in/news/girlseducation-in-india)


## 11.9 అభ్యసన కృత్యాలు

1. లైంగికత మరియు లింగ వివక్షల మధ్య భేదాల్ని వ్రాయండి
2. మీ తరగతిలోని బాలబాలికల మధ్యగల లింగ వ్యత్యాసాల జాబితాను తయారుచేయండి. ఆ రెండు సమూహాలకూ తగినదిగా ఉండేలా సూచనల పట్టిక కూడా తయారుచేయండి.
3. లింగ వివక్ష అంటే ఏమిటి? రెండు ఉదాహరణలివ్వండి
4. ఏవైనా నాలుగు సూచికల దృష్ట్యా మన సమాజంలోని స్త్రీల స్థితిని సంక్షిప్తంగా వర్ణించండి.
5. బాలికల విద్యను సార్వత్రికం చేయుటకు గల ప్రధాన అడ్డంకులేమిటి?
6. ఒక టీచరుగా మీ యొక్క అనుభవాలను బట్టి, పాఠశాల నిర్మాణంలో అల్లుకొనిపోయి ఉన్న ఐదు లింగవివక్ష పద్ధతులను సూచించండి. వాటిని అధిగమించడానికి ఒక టీచరుగా మీరేం చేస్తారు?

7. పాఠశాల కార్యక్రమంలో బాలికలు స్వేచ్ఛగా పాల్గొనడానికి కొన్ని పరిస్థితులు అడ్డంకిగా ఉన్నవి. అలాంటివి కొన్ని క్రింద ఇవ్వబడినవి. ఒక టీచరుగా బాలికల పక్షాన నిలబడి ఈ పరిస్థితులను బాలికలు అధిగమించేలా చేయగలరా? అది మీరెలా చేయగలరు?

అ) పాఠశాలలో విద్యార్థుల కొరకు ఒక విజ్ఞానయాత్ర ఏర్పాటు చేయబడింది. కొంతమంది తల్లిదండ్రులు తమ కూతుళ్ళను విజ్ఞానయాత్రకు పంపడానికి అంగీకరించడం లేదు.

ఆ) ఒక బాలిక తనతోపాటు చదువుతున్న బాలురచేత బాధించబడుతోంది.

ఇ) ఒక పాఠశాలలో చదివే విద్యార్థినులు కేవలం ఇండోర్ గేమ్స్ ఆడుటకు మాత్రమే అనుమతించబడతారు.

ఈ) మీ తరగతిలోకొంత మంది విద్యార్థినులు గణితంలో సరిగ్గా కృషి చేయడంలేదు

ఉ) తరగతిలోని కొందరు బాలురు బాలికలపట్ల అసభ్యపదజాలాన్ని ఉపయోగిస్తున్నారు.

8. స్త్రీల పట్ల వివక్షను చూపుతూ మూసపద్ధతిలో మారకుండా ఉన్నటువంటి కొన్ని సాంఘిక సంప్రదాయాలను జాబితాగా వ్రాయండి.

9. మీ తరగతి గది నుండి లింగపక్షపాతాన్ని పారద్రోలడానికి మీరేం చేయాలనుకుంటున్నారో సంక్షిప్తంగా వివరించండి.

# యూనిట్ 12: బాలికలను సాధికారపరచుట

నోట్స్

**నిర్మాణము**


12.0 పరిచయం

12.1 అభ్యసన లక్ష్యాలు

12.2 సాధికారత భావన

12.3 బాలికలను సాధికారపరచుటకు చేపట్టవలసిన కార్యక్రమాలు

- 12.3.1 సాధికారత యొక్క అర్థము
- 12.3.2 స్త్రీ సాధికరతా సూచికలు
- 12.3.3 బాలికలను సాధికరపరచవలసిన ఆవశ్యకత
- 12.3.4 సాధికారతనివ్వడంలో విద్య యొక్క పాత్ర
- 12.3.5 నియత మరియు అనియత విద్యావిధానాల ద్వారా సాధికారత

12.4 నైపుణ్యాలను అభివృద్ధి పరచుట

- 12.4.1 రాజ్యాంగపు ఆదేశాలు
- 12.4.2. ప్రభుత్వ విధానాలు మరియు కసరత్తు
- 12.4.3 గ్రామీణ బాలికల కొరకు కార్యక్రమాలు

12.5 స్త్రీలను మరియు బాలికలను సాధికరపరచుటలో ఏజెన్సీల పాత్ర

- 12.5.1 ప్రభుత్వం యొక్క పాత్ర
- 12.5.2 ఎన్‌జిఓల యొక్క పాత్ర
- 12.5.3 స్థానిక సంస్థలకు చెందిన కమిటీల పాత్ర, ఎస్.డి.ఎస్.సి
- 12.5.4 బాలికలను సాధికారపరచుటలో పాఠశాల మరియు ఉపాధ్యాయుల పాత్ర

12.6 సారాంశం

12.7 మీ ప్రగతిని సమీక్షించుకోండి – సమాధానాలు

12.8 సంప్రదింపు గ్రంథాలు

12.9 అభ్యసన కృత్యాలు


## 12.0 పరిచయం

ప్రపంచ జనాభాలో సగం మంది స్త్రీలున్నారు. అనగా స్త్రీలు 50% భాగస్వామ్యాన్ని కలిగియున్నారు. అందువల్ల సమాజంలో మరియు సామాజిక జీవితంలోని ప్రతి అంశంలో ఈ అతిపెద్ద

వర్గం యొక్క జోక్యం, ప్రభావం చాలా ఎక్కువగా ఉంటాయి. ప్రపంచంలో, మొత్తం పనిలో 2/3వ వంతు స్త్రీలే చేస్తున్నారు. కానీ వారు కేవలం 1/3వ వంతు మాత్రమే గౌరవ వేతనాన్ని పొందుతున్నారు. సంపదలో 10%ను మాత్రమే స్త్రీలు కలిగియున్నారు. గత అధ్యాయంలో మనం సమాజంలో లింగవివక్ష అనేది బాలికలను మరియు స్త్రీలను ఏవిధంగా అణచివేస్తుంది మరియు అది వారినెలా కృంగదీస్తుంది తెలుసుకున్నాము. సంప్రదాయాలు మరియు కట్టుబాట్ల వల్ల పక్షపాతం మరియు లింగవివక్షతలు ఏర్పడుతున్నాయి. వీటన్నింటివల్ల చాలామంది స్త్రీలు పేదరికంలో, దుర్భరమైన పరిస్థితులలో బ్రతుకులీడ్చుతున్నారు. ఈ పరిస్థితి స్త్రీలకు ఆర్థికావకాశాలు మరియు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు లోపించడం వల్ల, ఆర్థిక వనరుల లేమి, అవిద్య, వైద్యసౌకర్యాలు సరిగ్గా అందకపోవడం తదితర కారణాలవల్ల ఏర్పడింది. నిర్ణయాలు తీసుకునేచోటగానీ, అభివృద్ధిలోగానీ ఆమెకు స్థానం లేదు. ఆమె గొంతుకను వినేవారు లేరు. అందువల్ల ఈ పరిస్థితి మారాలంటే విద్య ద్వారా బాలికలను మరియు స్త్రీలను సాధికారపరచి, తద్వారా స్త్రీలకు సమాన అవకాశాలు లభించేలా, వాటిని నిశ్చయపరచేలా, ఆచరణాత్మకంగా స్త్రీల హక్కులను గుర్తించేలా వెంటనే శ్రద్ధ వహించాల్సిన మరియు కృషి చేయాల్సిన అవసరముంది. ప్రస్తుత పాఠ్యభాగంలో మనం సాధికారత అనే భావనను గురించి మరియు బాలికలను, స్త్రీలను సాధికారపరచుటలో విద్య యొక్క పాత్ర గురించి చర్చించబోతున్నాము. దాంతోపాటు బాలికలను మరియు స్త్రీలను సాధికారపరచే విషయంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, అభివృద్ధి చేయవలసిన నైపుణ్యాలను మరియు ప్రభుత్వేతర సంస్థలు చేయవలసిన కృషి, ఆవశ్యకతలను కూడా పరిశీలిద్దాము.

## 12.1 అభ్యసన లక్ష్యాలు

ఈ పాఠ్యభాగమును చదివిన తరువాత మీరు ఈ క్రిందివి చేయగలుగుతారు.

- సాధికారత యొక్క అర్థాన్ని వివరించడం
- సాధికారత యొక్క వేర్వేరు సూచికలను గుర్తించడం
- బాలికలను సాధికారపరచవలసిన ఆవశ్యకతను విశ్లేషించడం
- విద్యను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వ విధానాలు మరియు అది చేపట్టిన కార్యక్రమాలను పేర్కొనడం
- గ్రామీణ ప్రాంతాల బాలికలు మరియు స్త్రీల కొరకు ఉద్దేశించిన ప్రభుత్వ కార్యక్రమాల జాబితా తయారుచేయడం
- బాలికల విద్యను వృద్ధిచేయడంలో ఉపాధ్యాయుని పాత్రను మరియు బాధ్యతను అవగాహన చేసుకొనుట
- జీవన నైపుణ్యాల ప్రాముఖ్యతను అర్థం చేసుకొనుట

## 12.2 సాధికారతా భావన

సాధికారత అనే భావనను అవగాహన చేసుకోవడానికి ముందుగా ఇప్పుడు మనం ఒక 'వ్యక్తి అధ్యయన నమోదు'ను పరిశీలిద్దాము.

'హోలియాపురం' అనేది ఒక పెద్ద గ్రామం. ఆ గ్రామంలో పాఠశాల, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మరియు గ్రామపంచాయతి కార్యాలయం మొదలైనవి కలవు. ఆ గ్రామంలో రాధాబాయి అనే ఒక పేదరాలు ఉంది. ఆమె భర్త అకస్మాత్తుగా మరణించడంవల్ల కుటుంబాన్ని పోషించడానికి ఆమె ఒక భూస్వామి వద్ద రోజు కూలీగా పనిచేయవలసి వచ్చింది. వచ్చే ఆ కొద్దిపాటి డబ్బుతో ముగ్గురు పిల్లలను పోషించడం, ఇల్లుగడవడం చాలా కష్టమని ఆమె భావించింది. అందువల్ల ఆమె తన ముగ్గురు పిల్లల్లో 7 సంవత్సరాల వయసున్న సిద్దు మరియు 4 సంవత్సరాల వయసున్న బాబు అనే తన కుమారులను పాఠశాలకు పంపి, 9 సంవత్సరాల వయసున్న రమ అనే తన కూతురును బడి మాన్పించి, తనతోపాటు పొలంపనికి తీసుకెళ్ళాలని నిశ్చయించుకుంది. ఒక వారం రోజుల తరువాత రమ వాళ్ళ టీచరుకు ఈ విషయం తెలిసింది. రమ విషయంలో బాధపడి, ఎలాగైనా రమ వాళ్ళింటికి వెళ్ళి మాట్లాడాలని అనుకున్నది. అంతకు ముందు టీచరు గ్రామంలోని స్థానిక మహిళా సంఘాల సభ్యులను కలిసింది. రమ వాళ్ళ అమ్మను ఎలాగైనా ఒప్పించి రమను తిరిగి పాఠశాలకు వచ్చేలా చేయడంలో వారి సహాయాన్ని కోరింది టీచర్. దాంతో వారందరూ కలసి రాధాబాయి ఇంటికి వెళ్ళి రమను తిరిగి పాఠశాలకు పంపించాలని రాధాబాయికి నచ్చజెప్పారు. ఒక గంటపాటు సుదీర్ఘంగా సాగిన చర్చ అనంతరం, ఎట్టకేలకు రాధాబాయి చదువు యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకుని, రమను తిరిగి పాఠశాలకు పంపడానికి అంగీకరించింది. సంతోషించిన సంఘ సభ్యులు రాధాబాయికి ఏ కష్టమొచ్చినా తాము సహాయపడతామని వాగ్దానం చేశారు. ఆమెకు, ప్రభుత్వం విధవరాలికిచ్చే పెన్షన్ అందేలా కూడా చూస్తామని హామీ ఇచ్చారు. అలా పరిస్థితి చక్కబడింది. చురుకుగా ఉండే రమ టీచర్ ప్రోత్సాహం మరియు మద్దతుతో తన చదువును కొనసాగించింది. 12 సంత్సల తరువాత, చేతిలో ఫార్మసిస్ట్ సర్టిఫికెట్‌తో రమ తిరిగి హోలియాపురం గ్రామానికి వచ్చింది. ఆమె తనకున్న సర్టిఫికెట్ ద్వారా ఆ గ్రామంలో 'మందులషాపు' ప్రారంభించింది. అక్కడి ప్రజలకు సేవచేయాలని అనుకున్నది. అన్ని రకాల ఔషధాలు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంచాలని నిర్ణయించుకున్నది. 'మందుల షాపు' ప్రారంభించుటకు స్థానికంగా ఉన్న బ్యాంకు నుండి రుణం తీసుకోవాలని భావించింది. ఆ రోజు రానే వచ్చింది. మందులషాపు ప్రారంభోత్సవంనాడు గ్రామ సర్పంచ్ వచ్చి రమను అభినందించాడు. అతడు రమను 'సాధికారిక మహిళ'గా గుర్తించాడు. అదే విషయాన్ని అందరితోనూ చెప్పి, రమ గ్రామంలోని బాలికలకు మార్గదర్శకురాలని కొనియాడాడు. రాధాబాయి హృదయం తనకుమార్తె సాధించినదానిపట్ల గర్వంతో నిండిపోయింది.

సర్పంచ్, రమను 'సాధికారిక మహిళ' అని ఎందుకన్నాడు? దానికి అర్థం ఏమిటి? ఇప్పుడు మనం 'సాధికారత' అనే పదాన్ని అర్థం చేసుకుందాం.

నోట్స్

### 12.2.1 సాధికారత యొక్క అర్థము

'సాధికారత' అనే పదం స+అధికారత నుండి ఏర్పడింది. ఇందులో ముందరి అక్షరం 'స' అనేది ఇవ్వడం లేదా ఒసగుట లేదా పూర్తి అనే అర్థాన్నిస్తుంది. ఆ విధంగా సాధికారత అనేది 'అధికారాన్నిచ్చుట', 'పూర్తి అధికారాన్ని కలిగియుండుట'గా నిర్వచించబడింది. 'అధికారం' అనే ఆలోచన 'సాధికారత' అనే పదానికి మూలభావనగా ఉన్నది. అధికారం అనేది నాలుగు విధాలుగా ప్రయోగించబడుతుంది.

1. **ఇతరులపై అధికారం:** వ్యక్తుల మధ్యగానీ లేదా సమూహాల మధ్యగానీ, ఆధిపత్యం లేదా విధేయత కలిగియుండే సంబంధాలలో 'ఇతరులపై అధికారం' అనేది నిమగ్నమై ఉంటుంది.
2. **చేయుటకు అధికారం:** ఇది నిర్ణయాధికారాన్నిస్తుంది. అలాగే సమస్యలను పరిష్కరించే అధికారాన్నిస్తుంది. ఇది సృజనాత్మకంగానూ, సమర్థతను చాటేదిగానూ ఉండే అధికారం.
3. **స్వీయ అధికారం:** ఇది తనపైన తాను అధికారాన్ని కలిగియుండటాన్ని సూచిస్తుంది. ఇది ఆత్మగౌరవాన్ని, స్వీయచైతన్యాన్ని మరియు దేనినైనా స్వయంగా చెప్పగలుగుటను సూచిస్తుంది.
4. **నడిపించే అధికారం:** ఈ అధికారం, ప్రజలను సంఘటిత పరచి, ఒక ఉమ్మడి ప్రయోజనం కొరకు, సామూహిక లక్ష్యం దిశగా వారిని నడిపించడంలో నిమగ్నమై ఉంటుంది.

పైన పేర్కొన్న నాలుగు రకాల అధికారాలలో చేయుటకు అధికారం, స్వీయ అధికారం, నడిపించే అధికారంలు మూడూ కూడా ఇతరులపై అధికారానికి ప్రత్యామ్నాయంగా ఎదుగుతాయి. మరొకవిధంగా చెప్పాలంటే 'సాధికారత' అనేది అన్ని రూపాల్లో ఉన్న హింసను మరియు అణచివేతను సవాల్ చేస్తుంది.

'మహిళాసాధికారత' అనేది, "మహిళ వైపు నిలబడి, వనరుల మీద సాంఘిక అధికారాన్ని, నియంత్రణను పునఃపంపిణీ చేసే ప్రక్రియ"గా భావకీకరణ చేయబడింది. వనరులు నాలుగు రకాలుగా వర్గీకరించబడ్డాయి. అవి భూమి, నీరు మరియు అడవిలాంటి **సహజవనరులు**, సమాచారము, జ్ఞానము వంటి **మేథోవనరులు**, ప్రజలు, శ్రామికులు మరియు నైపుణ్యాలు వంటి **మానవ వనరులు** మరియు డబ్బు, సంపద వంటి **ఆర్థిక వనరులు**. సాధికారతా ప్రక్రియలో స్త్రీలు ఈ నాలుగు రకాలైన వనరుల మీద నియంత్రణ పొందుతారు. అదేవిధంగా, ఇంతకాలం తమను అధీనంలో ఉంచుకొన్న అధికార స్వరూపాన్ని, నిర్మాణాన్ని ప్రశ్నిస్తార.ు మరియు సవాల్ చేస్తారు. ఆ విధంగా అది వారికి జ్ఞానాన్ని, ఆర్థికవనరులను, వ్యక్తిగత విషయంలో స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను అందుబాటులోకి తెచ్చి, వారు తమ జీవితం నుండి మొదలుకాని రాజకీయక్షేత్రం వరకూ అధికారాన్ని అందరితోపాటు సమానంగా పంచుకునేందుకు, వారిని తగిన సమర్థులను చేస్తుంది. సాధికారత అనేది 'స్త్రీ విముక్తి'ని లక్ష్యంగా కలిగినుటువంటి ప్రభావశీలక మరియు క్రియాశీలక ప్రక్రియ. అంతిమంగా, వీటన్నింటిద్వారా స్త్రీలు తమ జీవితాలలో మార్పుతెచ్చుకోగలుగుతారు.

ఈ విధంగా 'సాధికారత' అనే భావన బహుముఖమైనది. సాధికారతను మనం రెండు దశలలో చూడవచ్చు. 1. వ్యక్తిగత సాధికారత మరియు 2. సామూహిక సాధికారత. వ్యక్తిగత సాధికారతలో

సాంఘిక, ఆర్థిక మరియు రాజకీయ సాధికారతలు ఇమిడి ఉంటాయి. సామూహిక సాధికారత అనేది సామూహిక అంగీకారము మరియు సామూహికమైన పనుల మీద ఆధారపడి ఉంటుంది.

సాధికారత అనేది 'క్రింది నుండి పైకి వ్యాపించే ప్రక్రియ' కాగా, ఏవో కొన్ని కారణాలు చాలాసార్లు దానిని పైనుండి క్రిందకి తీసుకురాబడే వ్యూహంగా రూపొందిస్తాయి. స్త్రీలు తప్పనిసరిగా తమను తాము సాధికారపచుకోవాలి. మిగతా బయటి జోక్యాలన్నియు ఆ ప్రక్రియలో ఆమెకు మద్ధతునిస్తాయి. సాధికారతను కొన్ని 'ప్రత్యేకమైన పనులు'గా లేదా 'తుదిఫలితాలు'గా ఎప్పుడూ నిర్వచంచలేము. ఎందుకంటే అది స్త్రీలు తమ జీవితాలలో మరొకరి బలవంతపు ప్రమేయం లేకుండా, మరొకరి మీద పూర్తిగా ఆధారపడకుండా, ఏ పనినైనా తమంత తాము చేయగలుగుటకు, ఏ నిర్ణయమైనా తమకుతామే తీసుకోగలుగుటకు, స్వేచ్ఛగా విశ్లేషించుటకు, అభివృద్ధి చెందడానికి, వారి అవసరాల గురించి, ఆసక్తుల గురించి మాట్లాడటానికి అవకాశముందుటకు సంబంధించిన ప్రక్రియలో ఇమిడి ఉంటుంది. క్రింది నుండి పైకి అనగా ఆరోహణలో కొనసాగే విధానంలో స్త్రీలు తమకేం కావాలో తామే నిర్ణయించుకుంటారు. ఇంతకు ముందరి ఉదాహరణలో చెప్పబడిన 'రమ' విషయంలో చదువు అనేది ఆమె నిర్ణాయక సామర్థ్యాన్ని పెంచింది. తన జీవితాన్ని ఏ మార్గంలో నడిపించుకోవాలో ఎంపికచేసుకునే స్వేచ్ఛ ఆమెకు లభించింది. ఇదే సాధికారత. విద్య ఆమెకు సాధికారతనిచ్చింది.

### 12.2.2 మహిళా సాధికారతా సూచికలు

పైన చెప్పిన 'వ్యక్తి అధ్యయనం'లో గ్రామ సర్పంచ్ రమను 'సాధికారిక మహిళ' అని ఎందుకు పేర్కొన్నాడు. ఏ అంశం అతడు ఆమెనలా పేర్కొనడానికి కారణమైంది. గ్రామాభివృద్ధికి పాటుపడుతూ గ్రామ ప్రజలకు సేవచేయాలనుకోవడం అనేది ఆమె యొక్క కోరికా? లేక వనరులను నిర్వహించడంలో ఆమెకు గల సమర్థతా? లేక ఒక వృత్తిని / వ్యాపారాన్ని ప్రారంభించాలనే ఆమె ఆత్మవిశ్వాసమా? ....... అవును, ఇవన్నీ మహిళా సాధికారతకు కొన్ని సూచికలు.

క్రింద ఇవ్వబడిన పటం 1 చూడండి. దానిలో ఏది స్వీయ వివరణ కలిగినటువంటిది? సాధికారత అనేది స్త్రీల యొక్క ఆత్మగౌరవాన్ని మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంచి, ఆమెను ఆర్థికంగా స్వతంత్రురాలిని చేస్తుంది. సాధికారతకు ఇతర సూచికలు కూడా ఉన్నవి. అవి, అభివృద్ధికి సంబంధించిన పనులలో చురుకుగా పాల్గొనుటకు, ఇటు ఇంటిలోపల మరియు అటు బయట రాజకీయ ప్రక్రియలో నిర్ణయాలు చేసేటటువంటి సామర్థ్యము, విద్య మరియు ఆరోగ్యం అందుబాటులో ఉండుట, ఒక వ్యక్తి యొక్క హక్కులపట్ల చైతన్యము కలిగియుండుట మొదలగునవి. సాధికారితా ప్రక్రియ అనేది స్త్రీలు వారి మనుగడకు సంబంధించిన వాస్తవాలు తెలుసుకొనేలా, వారి పరిస్థితిని ప్రభావితం చేస్తున్న కారకాల గురించి అవగాహన చేసుకొనేలా సమర్థులను చేస్తుంది. పరిస్థితులకు తగినట్లుగా స్పందించేలా వారి సామర్థ్యాలను విస్తృతపరుస్తుంది. ఈ ప్రక్రియలో స్త్రీలు తగిన గుర్తింపును పొందడమే గాకుండా వారి యొక్క పనికి తగిన విలువ లభిస్తుంది. ఈ సమాజం యొక్క ఆర్థిక ప్రగతిలో స్త్రీలు చేస్తున్న ఎన్నో రకాల పనులు ఏవిధంగా దోహదపడుతున్నాయో గుర్తించబడతాయి. స్త్రీల యొక్క మరియు వారి పనుల యొక్క ప్రాధాన్యతకు న్యాయమైన విలువ, స్థానం లభిస్తాయి. సాధికారత యొక్క అంతరార్థం ఇదే.




పటం 1: సాధికారత పొందిన స్త్రీల సూచికలు

## 12.2.3 బాలికలను సాధికారపరచవలసిన ఆవశ్యకత

పైన పేర్కొనబడిన 'వ్యక్తి అధ్యయనం'లో తమకెదురైన సవాళ్ళను ఎవరు ఎక్కువ సమర్థతతో ఎదుర్కొన్నారు? రాధాబాయినా లేక రమనా? ... సమాధానం మీకు తెలుసు. సందేహం లేదు, అది రమనే. ఆమె చదువుకుంది, సాధికారతను పొందింది. మరియు తన జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను స్వీకరించడానికి, ఎదుర్కొని నిలబడటానికి సొంతంగా నిర్ణయం తీసుకోవడానికి ఎంతో సమర్థురాలిగా ఉంది.

జ్ఞానమే శక్తి. కానీ మన పురుషాధిక్య సమాజంలో చాలా మంది స్త్రీలు సాంఘిక, సాంస్కృతిక మరియు ఆర్థిక కారణాల వలన విద్యకు దూరంగా ఉన్నారు. ఆమెను ఈ సమాజం ఒక తల్లిగా, భార్యగా, కూతురిగా, సోదరిగా తరతరాలుగా వస్తున్న మూసపద్ధతిలోని పాత్రలలో మాత్రమే చూడాలని కోరుకుంటుంది. ఆమెకొక స్వతంత్ర వ్యక్తిత్వాన్ని ఊహించడానికి సమాజం సిద్ధంగా లేదు. అందుకే బయటికెళ్ళి పనిచేస్తున్న స్త్రీలు కూడా అధిక శాతం టీచరు, నర్సు వంటి పనులలో ఒదిగిపోవలసివస్తున్నది. ఆ పాత్రల నుండి వారు పైకి వెళ్ళలేకపోతున్నారు. బాలికలు, బాలురిద్దరూ కూడా ఎప్పటినుండో సంప్రదాయంగా సమాజంలో ఏర్పడి ఉన్న పద్ధతుల్ని, నియమాల్ని ఉల్లంఘించకుండా, యధాతథంగా పాటించేలా, ఎలాంటి ప్రశ్నలు వేయకుండా, ఒకే మూస విధానాల్లో కొనసాగేలా సాంఘిక నిర్మాణంలో ప్రభావితం చేయబడి ఉన్నారు.

మన రాజ్యాంగం లింగ సమానత్వాన్ని నిర్ధారించి, ప్రోత్సహించినప్పటికీ, సమాజంలో బాలికల మరియు స్త్రీల స్థానం ఇంకా నిమ్నస్థితిలోనే కొనసాగుతోంది. అందుకు ప్రధానమైన అడ్డంకి వారిలో విద్య మరియు చైతన్యం లేకపోవడం. బాలికలను మరియు స్త్రీలను సాధికారపరచడంలో అడ్డం

పడుతున్న సంప్రదాయాలు, ఆచారాలు, బంధనాలను తెంచుకోవడానికి మరియు అధికార పంపిణీలో అసమతుల్యతను ప్రశ్నించడానికి స్త్రీలు సాధికారతను పొంది తీరాల్సిన అవసరముంది. అధికారం అనేది వ్యాపారం చేయదగిన సరుకు కాదు. దానిని తగిన ప్రయత్నాలతో పొందవలసి ఉంటుంది. మరియు సాధన చేయవలసి ఉంటుంది. సాధికారతను పొందడం ద్వారా స్త్రీ, తన జీవితాన్ని ప్రభావితం చేసే పరిసరాల మీద గొప్ప పట్టును, నియంత్రణను పొందుతుంది. జ్ఞానం మరియు వనరుల యొక్క అందుబాటు ఆమెకు పెరుగుతుంది. ఆమె తన వ్యక్తిగత విషయాలలో మరింత స్వతంత్ర ప్రతిపత్తిని సాధిస్తుంది. అంతేగాకుండా, సమాజంలో పక్షపాతంగా ఉన్నటువంటి ఆచారాలు, కట్టుబాట్ల నుండి స్వేచ్ఛను పొందుతుంది. ఇది ఆమెకు, తన జీవితంలో దేనినైనా ఎంపిక చేసుకునే స్వేచ్ఛనిస్తుంది. అభివృద్ధి దృక్కోణంతో చూసినా, జనాభా నుండి వేరుచేయబడిన 50% మంది ప్రజలపై శ్రద్ధపెట్టకుండా దేశం యొక్క సర్వతోముఖాభివృద్ధి ఎంత మాత్రం సాధ్యం కాదు. ఆ విధంగా, లింగ సమానత్వం గల సమాజాన్ని నిర్మించుటకు, బాలికలను సాధికారపరచడమనేది ఎంతో ముఖ్యమైన మరియు అత్యున్నతమైన సాధన అవుతుంది.

### 12.2.4 బాలికలను సాధికారపరచడంలో విద్య యొక్క పాత్ర

ఇంతకు ముందు పేర్కొన్న వ్యక్తి అధ్యయనంలో, రమ విషయంలో 'విద్య' ఆమె జీవితాన్ని మార్చడం మనం చూడవచ్చు. భర్త మరణం తరువాత ముగ్గురు పిల్లలను పోషించడానికి, వారి అవసరాలను తీర్చడానికి రాధాబాయి చాలా కష్టపడుతూ ఉంది. ఆమెకు వేరే ప్రత్యామ్నాయమేదీ లేదు. చదువు లేకపోవడమనేది ఆమె జీవితాన్ని మరింత దయనీయమైన స్థితిలోకి నెట్టింది. రాబోయే పరిణామాల గురించి, ఫలితాల గురించి ఏమాత్రం అవగాహన లేకుండా ఆమె తన కూతురిని చదువు మాన్పించి బడికి దూరం చేసింది. అలాంటి తప్పుడు సంప్రదాయాల పరంపర సమాజంలో అలాగే కొనసాగుతూ ఉంది.

భారతదేశంలో స్త్రీ పురుష లింగ నిష్పత్తిలో స్త్రీల సంఖ్య పడిపోవడం, తక్కువ అక్షరాస్యతాశాతం, తక్కువ జీవితకాలపు అంచనా, నిరుద్యోగం, మాతృత్వపు మరణాలలో పెరుగుదల, అరకొర వైద్యసదుపాయాలు, స్త్రీల పట్ల నేరాలు అధికమవ్వడం మొదలగునవి సమాజంలో స్త్రీల నిమ్నస్థితికి సూచికలుగా ఉన్నవి. ఈ విధంగా, ఆమె నిమ్నస్థితి అనేది లింగ వివక్ష ఫలితంగా ఏర్పడినది. స్వాతంత్ర్యం వచ్చిననాటి నుండి ప్రభుత్వం ఎన్నో రకాల అభివృద్ధి చర్యలు తీసుకొంటున్నప్పటికీ, తద్విరుద్ధంగా 'లింగ అసమానత' అనేది ఇంకా అంతరించలేదు. ప్రధానంగా ఇది గ్రామీణ ప్రాంతాలలో మరియు సామాజికంగా వెనుకబడిన సామాజిక వర్గాల మధ్య, నిష్ప్రయోజన సమూహాల మధ్య మనుగడలో ఉంది. నామమాత్రపు లేదా కొద్దిపాటి మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాలు మరియు కార్యక్రమాలు స్త్రీల జీవితాలలో మరియు పరిస్థితులలో ఆశించిన మార్పును తీసుకురాలేవనే విషయం స్పష్టపరచబడింది. కావున లింగ సమానతను సాధించడంకొరకు ఏకైక ప్రత్యామ్నాయ మార్గం స్త్రీలను సాధికారపరచి, వారు తమ జీవితాల కొరకు సరైన ఎంపికలు చేసుకునేలా, తద్వారా వారు తమ స్వీయ అభివృద్ధి కొరకు స్వయంగా ఒక ధన్మాతక మరియు గుణాత్మక పాత్ర పోషించేలా చేయడమే.

ఇలాంటి తరుణంలో, సమాజంలోని అసమానతల్ని, హింసను మరియు అణచివేతను ప్రశ్నించే, సవాల్ చేసే అధికారాన్నివ్వగలిగిన సమాచారాన్ని, జ్ఞానాన్ని చైతన్యాన్ని వృద్ధిపరచుటలో విద్య, అనేది విలువైన విశాలమైన వనరుగా ఉంటూ సాధికారతా సాధనకు కీలక భూమిక అవుతున్నది.

## 12.2.5 నియత మరియు అనియత విద్య ద్వారా సాధికారత

స్త్రీల స్థితిలో మార్పు తీసుకురావడానికి విద్య అనేది ఒక ఉపకరణం అని మనం ఇప్పటివరకు నేర్చుకున్నాం. ఇప్పుడు మనం నియత మరియు అనియత విద్యావిధానాలు బాలికల విద్య కొరకు ఏవిధంగా పనిచేస్తాయో తెలుసుకుందాం.

నియతవిద్య అనేది పాఠశాలలు, కళాశాలలు మరియు ఇతర విద్యాసంస్థలతో అనుసంధానించబడినట్టిది. 6 నుండి 15 సంవత్సరాల మధ్య వయసుగల పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించాలనే రాజ్యాంగ ప్రామాణికాలకు విరుద్ధంగా, బాలురతో పోల్చినపుడు చాలా పెద్ద సంఖ్యలో బాలికలు బడి బయట ఉన్నారు. ఆ బాలికలు రెండు వర్గాలుగా ఉన్నారు. 1. ఏనాడూ పాఠశాలలోకి అడుగుపెట్టనివారు మరియు 2. మధ్యలో చదువు మానేసి పాఠశాలకు దూరమైనవారు. నియత విద్యావిధానంలో, విద్యాపరమైన నిర్మాణము, విద్యాప్రణాళిక యొక్క ప్రామాణికత, పూర్తికాలం పాఠశాలకు రావలసిరావడం అనేవి చాలామంది పేద, గ్రామీణ, నిష్ప్రయోజన సమూహాలకు చెందిన బాలికలకు అసౌకర్యాన్ని కలిగిస్తున్నవి. ఇవిగాక, వీటికి సంబంధం లేనటువంటి మరికొన్ని ఇతర ప్రభావవంతమైన మరియు ప్రబల కారణాలు కూడా ఉన్నవి. అవి బాలికల కుటుంబాల యొక్క సాంఘికార్థిక పరిస్థితులు మరియు వారి తల్లిదండ్రుల యొక్క సంప్రదాయక వైఖరులు. ఒక బాలిక ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల బాలిక, డబ్బు చెల్లించబడే లేదా చెల్లించబడని పనులలో ఏదో ఒకటి చేసి తన కుటుంబానికి సహాయపడవలసి ఉంటుంది. ఇంకా ఇతర అడ్డంకులు ఏవంటే, దూరప్రాంతం నుండి మంచినీళ్ళు తేవడం, పశుగ్రాసం (గడ్డి)ను కోసుకొని రావడం, కట్టెలు (వంట చెరకు) తేవడం మరియు పసివారైన తన తోబుట్టువులను సంరక్షించడం మొదలగునవి. బాల్యవివాహమనేది గ్రామీణప్రాంతాలలో మరొక పెద్ద సమస్య. ఆ విధంగా నియత విద్యా విధానం 'బడికి రావడంలో కష్టం" ఉన్న బాలికలను చేరడంలో విఫలమైంది.

అనియత విద్యావిధానం (ఎన్ఎఫ్ఇ) అనే భావన 60వ దశకం చివరిలోనూ మరియు 70వ దశకం ఆరంభంలోనూ రూపుదిద్దుకున్నది. విద్యాపరంగా వెనుకబడిన రాష్ట్రాలో ఉన్న బడిబయటి పిల్లల అవసరాలను, తీర్చడానికి ప్రభుత్వం అనియత విద్యా కేంద్రాలను ప్రారంభించింది. ఈ కేంద్రాలు నియత విద్యకు ఒక ప్రత్యామ్నాయంగా ఉన్నవి. అనగా 'ఎలిమెంటరీ విద్యను సార్వత్రికం చేయడం' అనే లక్ష్యాన్ని చేరుకోవడానికి లేదా దానిని స్పష్టం చేయడానికి ఇవి ఏర్పాటు చేయబడినవి. అనియత విద్యా విధానం అనేది స్థితిస్థాపకత కలిగినట్టిది. అది అభ్యసన కేంద్రమైనది మరియు భాగస్వామ్యసహితమైనది. అభ్యసన ప్రక్రియ అనేది సిద్ధాంతపరమైనదిగా కంటే ఎక్కువ ఆచరణాత్మకమైనదిగా ఉంటుంది. ఈ వ్యవస్థ ఆర్థికంగా ఎంతో ఉపయోగకరమైనది. ఎందుకంటే

ఇది స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగించుకుంటుంది. అనియత విద్యావిధానం ద్వారా చదువుకోవడానికి ఎలాంటి ఆంక్షలు లేవు. ప్రవేశమునకు నియమాలు లేవు, కఠిన నిబంధనలు కూడా లేవు. నియమిత పనివేళలు ఉండటంవల్ల పాఠశాలకు దూరమైన పిల్లలను అది అక్కున చేర్చుకుని, విద్యనభ్యసించే అవకాశం కలిగిస్తున్నది. పిల్లల సౌకర్యాన్ని బట్టి తరగతులు ప్రతిరోజు ఉదయంగానీ, మధ్యాహ్నంగానీ లేదా రాత్రి వేళలందు గానీ నిర్వహించబడతాయి. విద్యా ప్రణాళిక అనేది పిల్లల అవసర ఆధారితమైనది. మరియు దీనిలో జీవన నైపుణ్యాల విద్యను కూడా చేర్చడమైనది. ఇక్కడ సాంకేతికంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయుల అవసరం ఉండనందున, ఎవరైనా స్థానికులు రోజువారీ గౌరవ చెల్లింపునకు బోధకులుగా ఉంటారు. అనగా బోధకుల అందుబాటు అనియత విద్యలో ఎక్కువగా ఉంటుంది.

అనియత విద్యా విధానం (NFE)అనేది, ప్రభుత్వేతర సంస్థల అనగా 'ఎన్‌జిఓ'ల ద్వారా అమలుచేయడుతుంది. నియత మరియు అనియత విద్యా ఉద్దేశ్యాలు సమున్నతమైనవి. ఈ రెండూ కూడా పిల్లల్లో గుణాత్మక అభివృద్ధికి మరియు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఉ ద్దేశించబడినవి. నియత మరియు అనియత విద్యావిధానాలు రెండూ పిల్లల్లో విలువలను, వైఖరులను జీవన నైపుణ్యాలను ప్రోది చేయడం ద్వారా బాలికలను సాధికారపరచే ప్రక్రియలో తమవంతు సేవల్ని వినియోగిస్తున్నవి. నియత మరియు అనియత విద్యావిధానాలను మరింత జాగరూకతతో బాలికల పక్షాన మరింత సమర్ధవంతంగా వినియోగించడం వలన లింగ సమానతను సాధించడంలో అవి అగ్రభాగాన నిలబడతాయి.

### మీ ప్రగతిని సమీక్షించుకోండి 1

**1. ఈ క్రిందివానిని జతపరచండి**

| | |
|---|---|
| 1) ఇతరుల మీద అధికారం | అ) మహిళా మండలి |
| 2) చేయుటకు అధికారం | ఆ) ఆత్మవిశ్వాసము |
| 3) తనలోపల (స్వీయ) అధికారం | ఇ) ఎంపికచేసుకునే స్వేచ్ఛనివ్వడం |
| 4) నడిపించే అధికారం | ఈ) బలహీనులపై ఆధిపత్యం |
| 5) సాధికారత | ఉ) ఆర్థిక వనరుల అందుబాటును పొందుట |
| 6) అధికార పునర్‌పంపిణీ | ఊ) స్త్రీల యొక్క నిమ్నస్థితి |
| 7) అధికార అసమతుల్యత | ఎ) సమానత్వానికి దారితీయుట |

**2. రమ మరియు రాధాబాయిల సామర్థ్యాల జాబితా వ్రాయండి. ఎవరు ఎక్కువ సాధికార పరచబడ్డారో విశ్లేషించండి**

**3. ఈ క్రింది ప్రవచనాలకు కారణాలు తెల్పండి.**

బాలికలకు సాధికారతనివ్వాల్సిన అవసరముంది.ఎందుకంటే...

నోట్స్

అ) అది వారి సమర్థతను పెంచుతుంది.

ఆ) అది వారు తగిన ఉపాధి అవకాశాలు పొందుటకు దారితీస్తుంది

ఇ) అది వారు తమ గురించిన నిర్ణయాలు స్వయంగా తీసుకునేలా చేస్తుంది.

ఈ) ----------------------------------------

ఉ) ----------------------------------------

ఊ) ----------------------------------------

ఎ) ----------------------------------------

ఏ) ----------------------------------------

4. మీ ప్రాంతంలో మీరు గమనించిన, బాలికా సాధికారతకు అడ్డంకులుగా ఉన్న అంశాలను జాబితాలుగా వ్రాయండి.

## 12.3 బాలికలను సాధికారపరచుటకు చేపట్టవలసిన కార్యక్రమాలు

### 12.3.1 రాజ్యాంగం యొక్క ఆదేశము

విద్యతో ప్రత్యక్ష సంబంధం కలిగినటువంటి అనేక ముఖ్యమైన సదుపాయాలను రాజ్యాంగం కల్పించింది.

- ఆర్టికల్ 45 అనేది రాష్ట్రాలలో విద్య గురించిన ప్రత్యక్ష బాధ్యతను రాష్ట్రాలమీద ఉంచింది. 14 సం॥లోపు పిల్లలందరికీ 10 సం॥ల గడువులోపల ఉచిత నిర్బంధ విద్యను అందించేందుకు రాష్ట్రాలు పూర్తి బాధ్యతను వహించాల్సి ఉంటుంది.
- ఆర్టికల్ 15 అనేది పబ్లిక్ ప్రదేశాలలో అందరికీ అందుబాటు కలిగించడం కొరకు అక్కడ ఎవరైనా లింగవివక్ష చూపడాన్ని నిరోధిస్తూ వివక్షారహితంగా ఉండే అవకాశమునిస్తున్నది.
- ఆర్టికల్ 15(3) అనేది స్త్రీలకు మరియు పిల్లలకు ప్రత్యేక సదుపాయాలను కల్పించే విషయంలో రాష్ట్రాలకు సాధికారతనిచ్చింది. దీని ఫలితంగా, బాలికలకు విద్యను అందుబాటులోకి తేవడానికి, ప్రభుత్వ విధానాలు మరియు షరతులలో వారికి మినహాయింపును మరియు ప్రత్యేక కేటాయింపులను ఇవ్వడానికి సాధ్యమైంది.
- స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న అన్ని రకాల వివక్షలను నిరోధించడానికి, 1980లో భారతదేశం CADAW(కమిటీ ఆన్ ఎలిమినేషన్ ఆఫ్ ఆల్ కైండ్ ఆఫ్ డిస్క్రిమినేషన్ అగెనెస్ట్ ఉమెన్) అనే అంతర్జాతీయ ఒప్పందం మీద సంతకం చేసి, దానిని ఆచరణలో పెట్టడానికి నిశ్చయించుకుంది. ఇది రాష్ట్రానికి, లింగవివక్షతకు సంబంధించిన చర్యలను నిరోధించడానికి తగిన చట్టపరమైన మరియు ఇతర ప్రామాణికాలను తనపరిధిలోకి తీసుకోవడానికి అవకాశమిస్తుంది.

విద్యకు సంబంధించి ఇది బాలికలకు సమాన అవకాశాలను మరియు సమాన అందుబాటును హామీనిచ్చింది.

- భారత పార్లమెంటు విద్యాహక్కు చట్టం (RTE 2009) ద్వారా 6 నుండి 15 సం॥ల పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యనందించడానికి హామీనిచ్చింది. ఆ విధంగా, చట్టప్రకారం, సార్వత్రిక ప్రాథమిక విద్య అనేది ఒక 'ప్రాథమిక హక్కు' అయ్యింది. అయితే, పిల్లలు విద్యనభ్యసించే సౌకర్యపరిచే బాధ్యత రాజ్యానికెంత ఉందో, తల్లిదండ్రులకు కూడా అంతే ఉంది.

### 12.3.2 ప్రభుత్వ విధానాలు మరియు చేపట్టిన కార్యక్రమాలు

స్వాతంత్ర్యానంతరం భారతప్రభుత్వం, విద్యావ్యవస్థను సమీక్షించి తగిన సూచనలు చేయడానికి అనేక కమిటీలను మరియు కమీషన్లను నియమించింది. ఆ కమిటీలు, కమిషన్లు చేసిన సూచనలు మరియు ప్రతిపాదనలు మేరకు ప్రభుత్వం బాలికల కొరకు ఉచితవిద్య, ఉచిత అభ్యసన సామగ్రి, ఉపకారవేతనాలు, హాస్టలు సౌకర్యం, రవాణా సదుపాయాలు, మహిళా ఉపాధ్యాయుల నియామకాలు, లింగ సున్నితత్వాన్ని అనుసరించి తయారుచేయబడిన విద్యా ప్రణాళిక .... మొదలగు పలురకాల సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చింది.

బాలికల విద్యతో ప్రత్యక్ష సంబంధం కలిగినటువంటి రెండు ముఖ్యమైన విధానాలను ప్రభుత్వం చేపట్టింది. అవి 1. జాతీయ విద్యా విధానము 2. మహిళా సాధికారతపై జాతీయ విధానము.

జాతీయ విద్యావిధానము (National Policy on Education) అనేది 1986లో రూపొందించబడింది. మరియు ఇది 1992 ప్రణాళికా చట్టం ద్వారా సంస్కరించబడింది. ఇది విద్య అందుబాటును, విద్యాసాధనలలో సంప్రదాయకంగా వస్తున్నటువంటి లింగ అసమతుల్యతను మరియు దానిని ఆధునికపరచవలసిన, పునర్నిర్మించవలసిన ఆవశ్యకతను గుర్తించింది. స్త్రీల స్థితిలో మార్పు తీసుకురావడానికి విద్యను ఒక ముఖ్యమైన కారకంగా ఉపయోగించాలని ప్రతిపాదించింది. విద్య, వ్యక్తుల యొక్క విమర్శనాత్మక దృష్టిని, నైపుణ్యాలను మరియు ఆత్మగౌరవాన్ని పెంపొందించి, తద్వారా వారిని, వారి వారి జీవితాలలో మార్పు తెచ్చుకునేలా సాధికారపరచుతుంది. తద్వారా దేశ సర్వతోముఖాభివృద్ధికి తనవంతు సేవనందిస్తుంది. ఆవిధంగా, మహిళలో నిరక్షరాస్యతా నిర్మూలన మరియు దానికి గల అడ్డంకులను తొలగించుట, పాఠశాలకు రావడంలో బాలికలకు గల బిడియాన్ని పోగొట్టుట, ఎలిమెంటరీ స్థాయిలో పాఠశాలలో వారి నిలుపుదల అనేవి అంతులేని ప్రాముఖ్యతను పొందాయి. ప్రత్యక్ష సేవలు, సదుపాయాల ద్వారా మద్ధతునిస్తూ, పర్యవేక్షణా వ్యవస్థను సమర్ధవంతం చేయడం ద్వారా వాటిని ఆచరణలో పెట్టే ప్రయత్నం జరిగింది.

మహిళా సాధికరత కొరకు జాతీయ విద్యావిధానం, 2001లో సమాన అందుబాటు, వివక్షను తొలగించడానికి ప్రత్యేక ప్రామాణికాలు, విద్యను సార్వత్రికం చేయుట, లింగ సున్నితత్వం గల విద్యాప్రణాళిక, విద్యలో లింగపక్షపాతాన్ని తగ్గించుట తదితర కీలక క్షేత్రాలను నిర్వచించి, బాలికల విద్యలో వాటిని ఆచరించాలని సూచించింది.

విధానపరమైన ప్రామాణికాలననుసరించి ఆ శాఖ, జాతీయ అక్షరాస్యతామిషన్, శ్రామిక విద్యాపీఠం, విశ్వవిద్యాలయాలలో స్త్రీల విద్యను ప్రోత్సహించడం, మహిళా సమాఖ్య కార్యక్రమాలు, విద్యను కొనసాగించడం మరియు ప్రచార ప్రసార సాధనాల ద్వారా అభ్యసనం వంటి అనేక కార్యక్రమాలను ప్రారంభించింది.

## 12.3.3 గ్రామీణ ప్రాంత బాలికల కొరకు కార్యక్రమాలు

విద్యలో 'లింగ అసమానత' అనే లోపం ఉందని మనకు తెలుసు. అయితే ఈ సమస్య గ్రామీణ ప్రాంతాలలో మరింత అధికంగా ఉంది. గ్రామీణ ప్రాంతాలలో బాలికల నమోదును మరియు నిలుపుదలను పెంచడానికి ప్రభుత్వం పలురకాల కార్యక్రమాలను చేపట్టింది. వాటిలో ముఖ్యమైన కొన్నింటిని మనమిప్పుడు చూద్దాం.

ఎలిమెంటరీ స్థాయిలో బాలికల విద్యకొరకు జాతీయ కార్యక్రమము (National Programme for Education of Girls at Elementary Level - NPEGEL):

ఇది ప్రత్యేకించి, పాఠశాలకు చేరలేకపోతున్న పాఠశాల బయటి బాలికలను చేరడానికి, భారత ప్రభుత్వం యొక్క జోక్యానికి సంబంధించిన కార్యక్రమము. ఈ కార్యక్రమం 2003లో సర్వశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ)లో ఒక భాగంగా ప్రవేశపెట్టబడింది. ప్రధానంగా ఇది విద్యాపరంగా వెనకబడిన ప్రాంతాలలో మరియు లింగపక్షపాత సమస్య జాతీయ సగటుకంటే ఎక్కువ ఉన్న ప్రాంతాలలో మరియు బాలికల విద్యాస్థాయి జాతీయసగటు కన్నా తక్కువ ఉన్న ప్రాంతాలలో ఆరంభించబడింది. ఈ కార్యక్రమం క్రింద దేశంలోని 24 రాష్ట్రాలలో 3272 బ్లాకులు / ప్రాంతాలు తీసుకోబడినవి. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం పాఠశాలల్లో బాలికల నిలుపుదల మరియు వారి అభ్యసనంలో గుణాత్మక అభివృద్ధి. ఇది బాలికలకు మరియు బాలికల విద్యపై ఖర్చు చేయబడుతున్న నిధులకు అదనపు మద్ధతునిస్తుంది. ఈ కార్యక్రమం క్రింద ప్రతి క్లస్టరు (ప్రత్యేక విభాగంగానున్న ప్రాంతం)లో ఈ క్రింద పేర్కొన్న ప్రామాణికాలతో ఒక ఆదర్శ పాఠశాల ఆరంభించబడింది.

- బాలికల నమోదుపై కఠినమైన పర్యవేక్షణ
- సామాజిక ప్రేరణ
- లింగసున్నితత్వం గల ఉపాధ్యాయులు
- లింగసున్నితత్వం గల అభ్యసన సామగ్రిని అభివృద్ధిచేయుట
- అవసర ఆధారిత వస్తుసేవలు, తోడ్కొని వచ్చే సౌకర్యం, స్టేషనరీ మొదలగు సదుపాయాలు సమకూర్చుట
- అదనపు తరగతి గదుల సదుపాయాలు
- నెమ్మదిగా నేర్చుకునే వారి (slow learners) కొరకు ప్రత్యేక బోధన
- బాలికలకు వృత్తిపరమైన శిక్షణలు

- మద్దతునిచ్చే నిర్మాణంలో శిశుసంరక్షణాకేంద్రాల (ECCE) ఏర్పాటు
- మరియు స్త్రీ విద్యను అభివృద్ధిపరచడంలో సమాజం యొక్క మద్దతు మరియు భాగస్వామ్యం కొరకు గ్రామ స్థాయిలో 'పాఠశాల అభివృద్ధి మరియు పర్యవేక్షక కమిటీ (School Development and Monitering Committee - SDMC) సమావేశాలను నెలవారీగా నిర్వహించుటకు, పోషకులు మరియు ఉపాధ్యాయుల సహభాగ సమావేశాలు (Parent Teacher Association Meeting) మరియు తల్లుల, ఉపాధ్యాయుల సహభాగ సమావేశాలు (Mother and Teacher Association Meeting) నిర్వహించుట.

**కస్తూర్బాగాంధీ విద్యాలయాలు (కెజిబివి)**

ప్రాథమిక విద్యలో లింగభేద లోపాన్ని సవరించుటకు, పూడ్చుటకు భారత ప్రభుత్వం కలుగజేసుకున్న జోక్యాలలో మరొకటి కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల స్థాపన. 2004లో సర్వశిక్షా అభియాన్ కార్యక్రమంలో భాగంగా వీటిని ప్రారంభించారు. విద్యాపరంగా వెనకబడిన ప్రాంతాలలో, ప్రత్యేకించి స్త్రీల అక్షరాస్యత రేటు జాతీయ సగటు కంటే తక్కువగా ఉన్న ప్రాంతాలలో లింగభేద లోపం జాతీయ సగటు కంటే ఎక్కువ ఉన్న ప్రాంతాలలో ఈ విద్యాలయాలను నెలకొల్పారు. కెజిబివిలు రెసిడెన్షియల్ పాఠశాలలు. ఇవి 100 మందిని కలిగియుండే సామర్థ్యంలో ఉండి, ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ సమూహాలకు ప్రాధాన్యతనిస్తాయి. ఈ పాఠశాలలు ప్రత్యేక లక్షణాలు, రూపకవళికలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

- జనసాంద్రత తక్కువగా ఉండే పర్వతప్రాంతాలు వంటి చోట్ల నివసించే బాలికలకు విద్యాసౌకర్యాన్ని కలిగించుట.
- గ్రామీణ ప్రాంతాలలో నమోదుకాని బాలికలకు మరియు నమోదు కాకుండానే పెరిగిన బాలికలకు చదువుకునే అవకాశం కల్పించుట.
- లోపాన్ని పూడ్చే ప్రత్యేక కోర్సు ద్వారా పాఠశాలలకు దూరమైన బాలికలకు తగిన తర్ఫీదునిచ్చి, తిరిగి ప్రధాన స్రవంతిలో అంటే వారి పూర్వ పాఠశాలల్లో కొనసాగేలా మద్ధతునిచ్చుట.
- గృహసంబంధమైన పనిలో మరియు తమ తోబుట్టువులైన చంటి బిడ్డల సంరక్షణలో ఇరుక్కుపోయి పాఠశాలకు దూరమైన బాలికలకు సహాయపడుట, వారిని తిరిగి వారి వారి విద్య కొనసాగించుటలో వెంట ఉండుట. అందుకు వారిని అభ్యసనపరంగా సిద్ధం చేయుట.
- స్వేచ్ఛాభ్యసన వాతావరణాన్ని ఏర్పాటు చేయుటకు రెసిడెన్షియల్ సౌకర్యాలను కల్పించుట.
- స్వేచ్ఛాభ్యసన వాతావరణాన్ని ఏర్పాటు చేయుటకు రెసిడెన్షియల్ సౌకర్యాలను కల్పించుట.
- నెమ్మదిగా అభ్యసించే పిల్లల (Slow learners)కు మరియు తిరిగి అదే తరగతిలో కొనసాగుతున్న పిల్లలకు అదనపు శిక్షణను అందించుట.
- జీవన నైపుణ్యాల శిక్షణనిచ్చుట.
- బాలికలకు అనుకూలమైన మౌలిక సదుపాయాల కల్పన చేయుట.

నోట్స్

**మహిళా సమాఖ్యలు** (MS)

స్త్రీల మరియు బాలికల విద్య యొక్క పరిధిలో '1986 జాతీయ విద్యా విధానం' ఒక మైలురాయి వంటిది. ఇది కేవలం మౌలిక సదుపాయాల కల్పనను మెరుగుపరచడం ద్వారా మాత్రమే లింగ అసమానతను సంస్కరించలేమని గుర్తించింది. స్త్రీల నిరక్షరాస్యతా నిర్మూలన మరియు బాలికల ఎలిమెంటరీ స్థాయి విద్య గడపడానికి వారిని పరిమితం చేస్తున్న, బిడియంలోకి నెడుతున్న నిర్బంధాలను గుర్తించడం అనేవి చాలా ముఖ్యమైనవి. ప్రభుత్వం బాలికల విద్య కొరకు ప్రత్యేక మద్ధతునిచ్చే సేవలను కల్పిస్తూ, బాలికలకు అనేక సదుపాయాలను సమకూర్చింది. ప్రణాళికా చట్టం స్త్రీల సాధికారతపైన దృష్టి సారించింది. సాధికారత అనేది లింగసమానత సాధించడానికి ఒక క్లిష్టమైన ముందస్తు షరతు. ఈ లక్ష్యాలను నెరవేర్చడానికి మహిళా సమాఖ్య (MS) కార్యక్రమాలను 3 రాష్ట్రాలలోని (గుజరాత్, కర్ణాటక మరియు ఉత్తరప్రదేశ్) 10 జిల్లాల్లో, 1989లో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని నేడు మనదేశంలో 9 రాష్ట్రాలలోని 83 జిల్లాలోనున్న 21707 గ్రామాలలో అమలుచేస్తున్నారు. సార్వత్రిక ఎలిమెంటరీ విద్యను లక్ష్యంగా తీసుకున్న (యంఎస్) క్రియాశీలక మరియు అంతర్గత సంబంధాన్ని కలిగియుంది. మహిళా సమాఖ్య అనేది, ప్రభుత్వేతర సంస్థ (ఎన్‌జిఒ) వలె పనిచేసే ఒక స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంఘము. కానీ, దీని బోర్డు ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థల సభ్యులను కలిగియుంటుంది.

'విద్య' అనేది స్త్రీలను సాధికారపరచి, సమానత్వాన్ని సాధించే దిశగా వారిని చైతన్య పరచుతుందనేది మహిళా సమాఖ్యల విశ్వాసం. ఈ కార్యక్రమానికి స్థితిస్థాపక ఉంది. అనగా ప్రత్యేక లక్ష్యం నిర్దేశించబడినట్టిది కాదు, ఒక లక్ష్యాన్ని సాధించుటకు దోహదపడుతుంది. కార్యక్రమాన్ని అమలుపరచుటలో మహిళా సమాఖ్య సృజనాత్మక మరియు నూతన మార్గాలను చేరే విధానాలను వెతికిపట్టుకుంది. విద్య అనే భావన కేవలం అక్షరాస్యతకు మాత్రమే సంబంధించి కాకుండా, అది ప్రశ్నించే తత్వాన్ని, క్లిష్టమైన అంశాన్ని తర్కించడాన్ని, సమస్యలను విశ్లేషించడాన్ని మరియు వాటి పరిష్కారాన్ని అన్వేషించడాన్ని నేర్చుకునే విధానాలకు సంబంధించినదని అర్థం చేసుకోబడింది. స్త్రీలు తమ పరిస్థితులను బట్టి తమదైన అమరిక, ఏర్పాటు కలిగిన చోట తమ ప్రాధాన్యతలను, తమ జ్ఞానాన్ని మరియు సమాచారాన్ని నిర్ణయించుకోగలిగేలా స్వేచ్ఛాపూరిత అభ్యసన వాతావరణాన్ని ఏర్పాటుచేయడం వలన, అది వారు తమ సొంత ఇష్టాఇష్టాలను ఏర్పరచుకొనుటకు దోహదపడుతుందని మహిళా సమాఖ్య విశ్వసిస్తుంది.

మహిళాసంఘాలు (గ్రామస్థాయిలో స్త్రీల సమూహాలు) అన్ని కార్యక్రమాలకు చాలా కీలకమైన స్థావరాలు. అవి మహిళలు సామూహికంగా ఒకచోట కలుసుకోవడానికి, ఆలోచనలు పరస్పరం పంచుకోవడానికి, అభిప్రాయాలనువ్యక్తం చేయడానికి, వారి వారి సమస్యలు చర్చించుకోవడానికి, వారి అవసరాలను గుర్తించడానికి, సామూహిక నిర్ణయాలు, చర్యలు తీసుకోవడానికి తోడ్పడతాయి. మహిళా సమాఖ్య (ఎంఎస్) మహిళా సంఘాలకు వనరులనిస్తుంది మరియు శిక్షణ ద్వారా మద్ధతునిచ్చి వారి బ్లాకు స్థాయిలో, జిల్లాస్థాయిలో ప్రభావిత ప్రభావిత వర్గాలుగా పనిచేసేలా సంఘటిత పరచుటకు

కావలసిన సౌకర్యాలను కల్పిస్తాయి. మహిళలు విద్యాసంబంధమైన మరియు అభివృద్ధి సంబందమైన అన్ని రకాల కార్యకలాపాలలో పాల్గొనడమనేది వారికి, వారి జీవితానికి వారే బాధ్యత వహించే సమర్థతను ఇస్తుంది.

వీటితోపాటు అనియత విద్యాకేంద్రాలను,మహిళా శిక్షణా కేంద్రాలను (పాఠశాల నుండి దూరమైన బాలికలకు పరిమిత కాల రెసిడెన్షియల్ కోర్సులు అందించేవి) నడపడం కొరకు మహిళా సమాఖ్య కౌమారదశలోనున్న బాలికలతో కలసిపనిచేస్తుంది. అంతే కాకుండా, మహిళా సమాఖ్య తాను పనిచేస్తున్న పరిధిలోని ప్రాంతాలలో నెప్‌జెల్ (NPEGEL) మరియు కెజిబివిలను అమలు చేయడం ద్వారా ప్రభుత్వానికి మద్ధతునిస్తుంది.

మహిళా సమాఖ్య ప్రాంతాలలో అది చేరగలిగిన అంశాలలో చాలా స్పష్టమైన ప్రభావాన్ని, మార్పును చూడవచ్చు. సంఘాలు చేపట్టిన చర్యలు ఈ క్రింద ఇవ్వబడిన సందర్భాలలో మనం చూడగలం.

- వారి పిల్లలకు, ప్రత్యేకించి బాలికలకు విద్యావకాశాల విషయంలో హామీనివ్వడం
- అక్షరాస్యతను మరియు గణించగలిగే నైపుణ్యాల్ని తమకొరకు కోరడం
- స్త్రీలమీద హింస, అణచివేత, వరకట్నం, దేవదాసి విధానం తదితర సామాజిక సమస్యల గురించి మాట్లాడటం
- రాజకీయ రంగంలో ప్రవేశించడం
- తమ ఆరోగ్యం మరియు పోషకాలపై నియంత్రణను కలిగియుండటం
- వనరులను అందుబాటులో మరియు నియంత్రణలో ఉంచుకోవడం
- పౌరసరఫరాలు మెరుగుపరచబడేలా చూడటం

వీటన్నింటి ఫలితంగా వారి జీవన పరిస్థితులు మారినవి. బాలికల మరియు స్త్రీల విద్యకు సంబంధించిన ప్రధాన డిమాండ్ ప్రబలంగా ముందుకొచ్చింది.

### మీ ప్రగతిని సమీక్షించుకోండి 2

I ఈ క్రింది వాక్యాలను, వాటి క్రింద ఇవ్వబడిన సమాధానాలనుండి సరియైన దానిని ఎంపికచేసి, వ్రాసి పూరించండి.

1. ------- ప్రకారముగా భారతదేశం, విద్యలో లింగవివక్షను నిర్మూలించడానికి పూనుకున్నది.

   అ) ఆర్టికల్ 45 ఆ) CEDAW ఇ) RET చట్టం ఈ) ఆర్టికల్ 15(3)

2. విద్యాహక్కు చట్టం -------- వయసుగల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యా హామీనిస్తుంది.

   అ) 8-14 సం॥లు ఆ) 5-18 సం॥లు

   ఇ) 6-14 సం॥లు ఈ) 6-12 సం॥లు

3. మన రాజ్యాంగంలోని 45వ ఆర్టికల్ విద్యకు సంబంధించిన బాధ్యతను ----- మీద పెట్టింది

అ) రాష్ట్రం ఆ) సమాజం

ఇ) ఉపాధ్యాయులు ఈ) తల్లిదండ్రులు

II బాలికా విద్యావశ్యకతను గుర్తించిన ప్రభుత్వ విధానాల జాబితాను వ్రాసి, వాటి ముఖ్య లక్షణాలను వివరించండి.

III క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించండి.

1. బాలికల విద్యకు బాధ్యత వహించేదెవరు?

అ) తల్లిదండ్రులు ఆ) సమాజం ఇ) రాష్ట్రం ఈ) పైవారెవరూ కాదు

ఉ) పైవారందరూ

2. 'బడికి చేరడంలో చాలా కష్టపడుతున్న' బాలికలను చేరడం కొరకు విద్యాజోక్యం -------

అ) మొరార్జిదేశాయ్ పాఠశాల ఆ) కెజిబివి

ఇ) ఎన్‌పిఇజిఇఎల్ ఈ) మహిళా సమాఖ్య

3. -------- మోడల్ క్లస్టర్ పాఠశాలలకు మద్దతునిస్తుంది

అ) KGBV ఆ) MS

ఇ) NPEGEL ఈ) మహిళాశిక్షణా కేంద్రం

4. ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ బాలికల కొరకు ఆశ్రమ పాఠశాలలు ---------

అ) కెజిబివి ఆ) మహిళాసమాఖ్య

ఇ) NPEGEL ఈ) నవోదయ పాఠశాల

## 12.4 జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేయుట

సాధికారతనొందడానికి బాలికలకు నియత విద్యావిధానంతోపాటు, ఇంకా అనేక రకాల జీవన నైపుణ్యాల అవసరం ఉంటుంది. ఉపాధ్యాయునికి ఇది తెలిసుండాలి. ఈ విషయంలో తగిన చైతన్యం ఉండాలి. ఎందుకంటే ఉపాధ్యాయులు (ఆమె/అతడు) పిల్లల యొక్క ప్రత్యేకించి బాలికల యొక్క వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో ప్రధాన భూమిక పోషిస్తారు. జీవన నైపుణ్యాల విద్య అనేది విస్తృతస్థాయి కార్యకలాపాలను సమకూర్చడం ద్వారా, బాలికలకు తమ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి కావలసినంత చైతన్యాన్ని ఇస్తుంది. వైయుక్తిక స్థాయిని అభివృద్ధి చెందిస్తుంది. వారిలో ప్రేరణ కలిగిస్తుంది. ముందుకు నడిపించి వారిని సాధికారపరుస్తుంది. ఇది వారి జీవితాలను ప్రభావితం చేయగలిగే నిర్ణయాలు తీసుకోవడంలో వారి భాగస్వామ్యాన్ని మెరుగుపరుస్తుంది. పరిస్థితులను నియంత్రించడంలో వారి సమర్థతను వికసింపజేస్తుంది. జీవన నైపుణ్యాల శిక్షణలో వృత్తిశిక్షణలు కూడా ఒక అంతర్భాగంగా ఉంటాయి. అనేక జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థలు బాలికల జీవననైపుణ్యాల విద్యపైన దృష్టిని కేంద్రీకరిస్తున్నవి. అనుసరించదగినన అనుకూల ప్రవర్తన ద్వారా కలిగే సమర్థత వారిని జీవితంలో

ఎదురయ్యే పరిస్థితులకు తగినవిధంగా స్పందించేలా చేయగలిగే సామర్థ్యాలను బాలికలలో పెంచడమే ప్రధాన లక్ష్యం. జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి పది ముఖ్యమైన క్షేత్రాలు గుర్తించబడినవి. అవి ఈ క్రింది విధంగా ఉన్నవి:

- సమస్య పరిష్కారం
- విమర్శనాత్మక ఆలోచన
- సమర్థవంతమైన సంభాషణా నైపుణ్యాలు
- నిర్ణాయక శక్తి
- సృజనాత్మక ఆలోచన
- వ్యక్తి అంతర్గత సంబంధ నైపుణ్యాలు
- తాదాత్మ్యత
- వత్తిడి మరియు భావోద్రేకాలను తట్టుకొనుట
- నడిపించే సామర్థ్యం
- స్వీయ గౌరవం మరియు స్వీయ రక్షణ

ఈ జీవన నైపుణ్యాలలో తగిన శిక్షణనివ్వడం వలన బాలికలు అవకాశాలను తగిన స్థాయిలో వినియోగించుకుంటారని, ప్రత్యామ్నాయాలను తెలుసుకోవడం మరియు సమస్యల పట్ల సరైన నిర్ణయాలు తీసుకోవడం వంటివి చేయగలుగుతారని ఆశించబడింది.

### మీ ప్రగతిని సమీక్షించుకోండి 3

I సత్యమో లేక అసత్యమో తెల్పండి.

బాలికల జీవన నైపుణ్యాల విద్య అవసరం. ఎందుకనగా ........?

అ) అది వారి ప్రేరణను పెంచుతుంది. ( )

ఆ) అది బాలికలకు డబ్బును మరియు గౌరవాన్ని ఇస్తుంది. ( )

ఇ) అది వారి సంభాషణా నైపుణ్యాలను పెంచుతుంది. ( )

ఈ) అది వారి ఆత్మవిశ్వాసాన్ని వృద్ధి చేస్తుంది. ( )

ఉ) విద్యావంతుడైన భర్తను పొందడం చాలా తేలికవుతుంది. ( )

ఊ) అది వారిని సాధికారపరుస్తుంది. ( )

ఎ) అది వారి విశ్లేషణా సామర్థ్యాన్ని పెంచుతుంది. ( )

ఏ) అది వారిని నిర్ణాయక శక్తిని, సమర్థతను పెంచుతుంది. ( )

## 12.5 స్త్రీలను మరియు బాలికలను సాధికారపరచుటలో ఏజెన్సీల పాత్ర

### 12.5.1 ప్రభుత్వం యొక్క పాత్ర

ప్రభుత్వం యొక్క అత్యున్నత ప్రాధాన్యతలలో బాలికావిద్య ఒకటి. ఇప్పుడు 6 నుండి 14 సం॥ల వయసున్న బాలబాలికలందరికీ విద్య ఒక ప్రాథమిక హక్కైంది. ఈ వయసు పరిధిలోనున్న పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యనందించడం రాష్ట్రం యొక్క బాధ్యత.

సామాజిక మార్పునకు విద్య ఒక ఉపకరణంగా ఉపయోగపడుతుందని స్పష్టం చేయబడింది. బాలికల విషయానికొస్తే విద్య అనేది వారిని, వారి జీవితాన్ని మార్చుకునేలా మరియు జెండర్ సమానతను సాధించేలా సాధికారపరుస్తుంది. సాధ్యమైనంతవరకూ వారిని స్వతంత్రులను చేస్తుంది. ఆవిధంగా లెక్కకు మిక్కిలి అభివృద్ధి లక్ష్యాలతో ప్రభుత్వం విద్య అందుబాటులో లింగ అసమానతను రూపుమాపడానికి, విద్యలో లింగ సమానతను సాధించడానికి కట్టుబడి ఉంది. ఈ ప్రయత్నం సఫలమవ్వాలంటే ప్రభుత్వం ఈ క్రింది ప్రామాణికాలను పాటించవలసి ఉంటుంది.

1. బాలికావిద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చి ఆర్థిక వనరులు సమకూర్చాలి.
2. సరైన విధానాలు మరియు అమలుపరచే వ్యూహాల ద్వారా నమోదుకు సమాన అందుబాటును మరియు నిలుపుదలను హామీ ఇవ్వాలి.
3. పెట్టుబడిదారులలో స్టాక్ హోల్డర్స్‌తో పాటు విద్యావేత్తలు, ఎన్జీఓలు మరియు మహిళా సంఘాలను ప్రణాళికారచనలో భాగస్వాములనుచేసి, కార్యక్రమాలను అమలుపరుస్తూ లింగ సున్నితత్వాన్ని పెంచే విద్యాప్రణాళికను రూపొందించడం.

4) ఉచిత పుస్తకాలు, ఉపకారవేతనాలు వంటి ప్రోత్సాహకాలు మరియు ఇతరములు (బాలికలకు హాస్టల్ వసతి, రవానా సౌకర్యాలు, చైల్డ్ కేర్ సెంటర్లు... మొదలగునవి) ప్రోత్సాహకాలుగా ఏర్పాటు చేయడం.

5) 50% మహిళా టీచర్లను నియమించడం.

6) విద్యకు సంబంధించిన లింగ సున్నితత్వం గురించి టీచర్లను, శిక్షకులను మరియు ప్రణాళికలు తయారుచేసేవారిని చైతన్యపరచడం.

7) సృజనాత్మక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్ళడం.

8) క్రమం తప్పకుండా కార్యక్రమాల సమీక్షను ఒక చక్రీయ ప్రక్రియగా నిర్వహించడం.

### 12.5.2. ప్రభుత్వేతర సంస్థల (ఎన్జీఓల) పాత్ర

ప్రభుత్వేతర సంస్థలు, అందరికీ ఉచిత విద్యనందించాలనే ప్రభుత్వ బాధ్యతను తాము వహించవు. అవి కేవలం క్రియాశీలక భాగస్వాములుగా మాత్రం పనిచేస్తాయి వీటికి సమాజంతోనూ, వ్యక్తులతోనూ నేరుగా సంబంధాలుండటంవల్ల, అవి బాలికా విద్య కొరకు ఒక అనుకూల వాతావరణాన్ని

సృజించగలవు. బాలికావిద్యలోనూ మరియు వారిని సాధికారపరచుటలోనూ మరియు పరిష్కారాల అమలులోనూ ఈ క్రింది ఇవ్వబడినటువంటి అంశాలు కీలకపాత్ర పోషిస్తాయి. వీటిని ప్రభుత్వేతర సంస్థలు నిర్వహించగలవు.

1. సాంప్రదాయక వైఖరుల్ని మార్చుకొని, బాలికావిద్యకొరకు కృషిచేసేలా, సమాజంలోనూ మరియు వ్యక్తుల మధ్య స్వీయ చైతన్యాన్ని పెంపొందించడం.
2. ప్రభుత్వం ప్రారంభించిన విద్యా కార్యక్రమాలను అమలుపరచడం ద్వారా ప్రభుత్వానికి మద్ధతునివ్వడం, లింగసున్నితత్వానికి సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించడం, విద్యకు దూరమైన పిల్లలకు ఆ కార్యక్రమాలు చేరేలా చూడటం, సమాజ మద్ధతును కూడగట్టడం, లింగసున్నితత్వం గల విద్యాప్రణాళికను అభివృద్ధి చేయడం.
3. విద్యా ప్రయోజనాలు పొందలేకపోతున్న బడి బయట బాలికల కొరకు ప్రత్యామ్నాయ పాఠశాలల్ని నడపడం, అనియత విద్యాకేంద్రాలు, హాస్టలు మొదలగువాటిని నిర్వహించడం వంటి విద్యా కార్యక్రమాలను స్వతంత్రంగా అమలుపరచడం.

విద్యారంగంలో ఈరకమైన అనుకూల కార్యక్రమాలు చేపడుతున్న కొన్ని ఎన్జీవోలకు ఉదాహరణలు ఏకలవ్య, ప్రథమ్, మహిళా సమాఖ్య, లోక్‌జంబెశ్

## 12.5.3స్థానిక సంస్థల యొక్క సమాజం యొక్క మరియు SMDCల పాత్ర

అందరికీ విద్యనందించే లక్ష్యాన్ని సాధించడంలో పంచాయతీలు/కార్పొరేషన్లు వంటి స్థానిక సంస్థలకు ఒక ముఖ్యమైన పాత్ర ఉంది. వీటి సభ్యులు ప్రేరకులుగా పనిచేస్తూ బాలికలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపేలా తల్లిదండ్రులను ప్రభావితం చేయగలరు మరియు ఆ విషయాన్ని పరిశీలించగలరు. విద్యాసంబంధిత కార్యక్రమాలలో పాల్గొనేలా సమాజాన్ని ప్రేరేపించడం ద్వారా వారు ఉపాధ్యాయులకు తమ మద్ధతును అందించగలరు. బలహీన వర్గాలకు విద్యను మరియు సంక్షేమాన్ని హామీ ఇవ్వడమనేది స్థానిక సంస్థల యొక్క బాధ్యత. త్రాగునీటి సౌకర్యం కలిగించుట వంటి కార్యక్రమాలపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా ఇంటిపనిలో ఆలికల మీద భారాన్ని తగ్గించడానికి అవకాశముంటుంది. ఇది బాలికల హాజరుశాతాన్ని పెంచడానికి, తరగతి గదిలో వారి అభ్యసన స్థాయి మరియు ప్రదర్శన మెరుగ్గా ఉండటానికి తోడ్పడుతుంది.

సమాజం యొక్క క్రియాశీలక భాగస్వామ్యం తోడైనప్పుడే ఏ కార్యక్రమమైనా సఫలమవుతుంది. అందువల్ల విద్యాకార్యక్రమాలలో సమాజ భాగస్వామ్యం అత్యంత కీలకమైనది. దానికొరకు ప్రజల సంప్రదాయకవైఖరులలో మార్పు తెచ్చి, బాలిక విద్యవైపు వారు ఆలోచించేలా చేసే సమావేశాల నిర్వహణ చాలా ప్రధానమైనది.

పాఠశాల అభివృద్ధి మరియు పర్యవేక్షక కమిటీ (SMDC) అనేది పాఠశాల సిబ్బందికి, తల్లులకు మరియు ప్రతినిధులకు నడుమ సంప్రదింపులకు అవకాశం కలిగించే వేదిక. ఇది పాఠశాల కార్యకలాపాల పర్యవేక్షణ, విద్యార్థుల పరిణతి, ప్రదర్శనలలో సహాయపడటంతోపాటు, సరైన ప్రణాళికల్ని రూపొందిస్తూ,

నోట్స్

స్థానికంగా సమస్య పరిష్కారానికి సహాయపడుతుంది. ఇంకా పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనను కూడా పట్టించుకుంటుంది. బాలికల మరుగుదొడ్లు, త్రాగునీటి సౌకర్యం, ఆటవస్తువులు తదితరాలను గుర్తించి, అవసరమైన తగు చర్యల నిమిత్తం విద్యావిభాగానికి సిఫారసు చేస్తుంది. పాఠశాలకు స్థానికుల మద్దతు లభించేలా మరియు స్థానిక వనరులు ఉపయోగపడేలా కూడా ఇది సహకరిస్తుంది.

## 12.5.4 బాలికలను సాధికారపరచుటలో పాఠశాలలు మరియు ఉపాధ్యాయులు

పిల్లలలో లింగ అసమానత అనే సమస్యను గుర్తింపజేసి, వారి ఆలోచనల్ని అభివృద్ధి చేయుటలో సాంఘిక సంస్థలుగా, ప్రజా సంస్థలుగా పాఠశాలలకు గణనీయమైన పాత్ర ఉంది. మార్పును తెచ్చే ప్రేరకులుగా ఉపాధ్యాయుల యొక్క ప్రభావం ఏమాత్రం తక్కువ అంచనా వేయదగింది కాదు. క్రొత్త ఉపాయాలతో, క్రొత్త ఆలోచనలతో మరియు క్రొత్త ఆచరణతో పిల్లల దృక్పథాన్ని మార్చవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ క్రింది అంశాలు ఉపాధ్యాయులు అవగాహనలో ఉండవలసిన అవసరముంది.

1. ప్రత్యేక దృక్పథం లేకుండా కొనసాగే ఒక సాధారణ తరగతి గది నిర్వహణలో ఉపాధ్యాయుని బోధన, బాలురు బాగా చదువుకోవడానికి ప్రోత్సహించేదిగానూ, అదే సమయంలో బాలికలను అంతగా ప్రోత్సహించనిదిగానూ ఉండవచ్చు. సాధారణంగా బాలురు తమ ఉత్సాహంతో, దూకుడుతో టీచర్ల శ్రద్ధను తమవైపు త్రిప్పుకుంటారు. ఉపాధ్యాయులు కూడా బాలురను ఎక్కువ ప్రశ్నలు అడుగుతారు. సమాధానాలు చెప్పడానికి వారికి ఎక్కువ అవకాశాలను ఇచ్చి ప్రోత్సహిస్తారు. గణితం మరియు సైన్స్ తరగతులలో ఇది చాలా ఎక్కువగా సంభవిస్తుంది. ఈవిధమైన లింగపరంగా ప్రాధాన్యతనిచ్చే ధోరణి పిల్లల వ్యక్తిత్వ నిర్మాణంపైన బలమైన ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అభ్యసనాంశాలలో బాలికలు తక్కువ పాల్గొనవడంవల్ల వారి అభ్యసన స్థాయి తగ్గిపోయి, అది వారిపైన దుష్ప్రభావాన్ని చూపుతుంది. అందువల్ల ఒక ఉపాధ్యాయుడు లింగపరమైన అంశాలలో సున్నితత్వం కలిగియుండడము, లింగ సమానతకు దోహదపడే అభ్యసనానుభవాలను సృజించడం అనేది ఎంతో ఆవశ్యకమైనది. ఆయా పరిస్థితుల్ని ఎదుర్కొనడంలో, సందర్భాల్ని ప్రభావవంతంగా నిర్వహించడంలో ఉపాధ్యాయుడు సుశిక్షితుడై ఉండాలి. అతడు/ఆమె బాలురు మరియు బాలికలందరికీ సమాన అవకాశాలను, సమానశ్రద్ధను మరియు సమాన ప్రశంసను సమానంగా హామీనివ్వాలి. బాలికలను సాధికారపరచే పయనంలో ఉపాధ్యాయులు ఎట్టి పరిస్థితులలోను పాత, మూసపోసినట్లుండే, తమను తాము మార్చుకోకుండా ఉండే వ్యక్తిత్వాలకు సంబంధించిన కార్యకలాపాలను ప్రోత్సహించకూడదు.
2. పాఠశాలలోని పిల్లలందరికీ ఒక మహిళా ఉపాధ్యాయురాలు తనకు తాను ఒక ఆదర్శంతురాలు కాగలుగుతుంది. ఎందుకంటే బాలబాలికలందరూ ఎలా ప్రవర్తించాలి? ఏం పాటించాలి? అనే అంశాల మీద ఆమె ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. కావున ఆమె వైఖరి, పనులు, ప్రవర్తన, దృక్కోణం, చేరే విధానం, పద్ధతులు అన్నీ కూడా పిల్లలందరిపైనా, ప్రత్యేకించి బాలికలపైన ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయి. అందుకే ఆమె ఎంత ఆధునిక భావజాలంతో ఉంటే విద్యార్థులకు అంత మేలు జరుగుతుంది.

గ్రామీణ ప్రాంతాలలో, పాఠశాలలో మహిళా టీచర్ల సంఖ్యకు మరియు బాలికల నమోదుకు నడుమ ఒక సహసంబంధం ఉంది. కొంత మంది తల్లిదండ్రుల సంప్రదాయక, మూఢాచారాల మనస్తత్వం తమ ఆడపిల్లలకు పురుష టీచర్లు పాఠాలు చెప్పడానికి అంగీకరించడం లేదు. మహిళా టీచర్లైతేనే బాలికలు స్వేచ్ఛ మరియు రక్షణలో ఉంటారని వారు భావిస్తున్నారు.

3. పాఠశాలలోని అన్ని కార్యకలాపాలలో బాలికలు భాగస్వాములయ్యేలా చూడటంలో ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర వహించవలసి ఉంటుంది. అలా వారు భాగస్వాములు కావడానికి బాలికలకు అనుకూల, స్నేహపూరిత వాతావరణాన్ని ఏర్పరచడం అనేది అత్యంత ముఖ్యమైనది.
4. ఎందుకంటే ఉపాధ్యాయుడు తల్లిదండ్రుల సంప్రదాయబద్ధమైన ఆలోచనారీతుల్లో మార్పుతీసుకురాగలడు. తమ కూతుళ్ళను తప్పకుండా పాఠశాలకు పంపేలా తల్లిదండ్రుల్ని ఒప్పించడగలడు. అందుకోసం సమాజం నుండి తగిన మద్దతును కూడగట్టగలడు.

## మీ ప్రగతిని సమీక్షించుకోండి 4

1. మీ ప్రాంతంలోనున్న ప్రభుత్వేతర సంస్థలను (ఎన్జీవోలను) పేర్కొనండి. బాలికా విద్యను అభివృద్ధిపరచడంలో వాటి సేవల మీద ఒక లఘుటీక వ్రాయండి.
2. ఒక ఉపాధ్యాయునిగా ఈ క్రింది సమస్యలను పరిష్కరించడానికి మీరెవరిని సంప్రదిస్తారో వ్రాయండి. ఇవ్వబడిన అవకాశాల నుండి సరియైన దానిని ఎంపికచేయండి.

   అ) గ్రామ పంచాయతీ ఆ) సమాజం ఇ) విద్యాశాఖ ఈ) SDMC

   ఉ) స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ఊ) సాంఘిక సంక్షేమ కార్యాలయం

   i) బాలికలు పాఠశాలకు క్రమంతప్పకుండా హాజరవ్వడం లేదు. వారు తమ తమ్ముళ్ళను సంరక్షించే బాధ్యతలో ఉన్నారు.

   ii) పాఠశాలలో మరుగుదొడ్ల సౌకర్యం లేనందువల్ల బాలికలు భోజన విరామం తరువాత ఇంటికి వెళ్తున్నారు.

   iii) బాలికల అభ్యసనం, ప్రదర్శన పరిమితంగా ఉన్నవి.

   iv) వేసవిలో నీటికొరత అధికంగా ఉంటుంది. బాలికలు నీటిని సేకరించే పనిలో నిమగ్నమై ఉంటున్నందువలన బడికి సరిగ్గా రావడం లేదు.

   v) బాలికలు కూలీ పనులకు వెళ్తున్నారు. అందువల్ల బడిలో వారి హాజరు శాతం తక్కువగా ఉంటోంది.
3. బాలికా సాధికారతను ముందుకు తీసుకెళ్లడంలో, ఒక ఉపాధ్యాయునిగా మీ పాత్రను మీరెలా గుర్తిస్తారు?

నోట్స్

## 12.6 సారాంశం

- అధికార పంపిణీ అసమానంగా ఉండటమనేది సమాజంలోని అసమానతలకు కారణమగుచున్నది. పురుషాధిక్య సమాజంలో ఈ అసమానత ఫలితంగా స్త్రీలపైన అణచివేత మరియు దోపిడీ అమలవుతున్నాయి.
- లింగవివక్షకు ముగింపు పలికి, అధికార పంపిణీ నిర్మాణాలను ప్రశ్నించడానికి, సవాల్ చేయడానికి స్త్రీలు సాధికారతనొందవలసియుంది.
- సాధికారత అనేది సమర్థతను పెంచి, విద్య, ఆరోగ్యం మరియు ఆర్థిక వనరులు వారికి అందుబాటులో ఉండేలా చేసి, అనేక అవకాశాలను వారి ముందుకు తెస్తుంది. ఇది స్త్రీలలో ఆత్మగౌరవాన్ని పెంపొందించి, వారి వ్యక్తిగత మరియు రాజకీయ జీవితంలో వారి స్వయం నిర్ణాయక శక్తిని, అర్హతను పెంచుతుంది.
- ప్రభుత్వం బాలికావిద్యను ఒక ప్రాధాన్యతాంశంగా గుర్తించి, ఆయా ప్రాంతాలలో అన్ని ప్రామాణికాల ద్వారా బాలికలకు 'విద్య అందుబాటు' కల్పించే హామీనివ్వడానికి కృతనిశ్చయంతో ఉన్నది.
- నెప్‌జెల్ (NEPGEL), కెజిబివి మరియు మహిళా సమాఖ్యలు అనేవి గ్రామీణ ప్రాంతాల బాలికలు మరియు స్త్రీల విద్య మరియు సాధికారతల దిశగా పనిచేసే కార్యక్రమాలు.
- బాలికలను సాధికారపరచుటలో జీవన నైపుణ్యాల విద్య ముఖ్యమైనది.
- బాలికలను సాధికారపరచుటలో ఉపాధ్యాయుని పాత్ర విస్తృతమైనది మరియు కీలకమైనది.

## 12.7 మీ ప్రగతిని సమీక్షించుకోండి – సమాధానాలు

### మీ ప్రగతిని సమీక్షించుకోండి 1

1. ఈ క్రింది వానిని జతపరచడం

   1) ఈ; 2) అ; 3) ఆ; 4) ఉ; 5) ఉ; 6) ఎ; 7) ఊ

### మీ ప్రగతిని సమీక్షించుకోండి 2

1. వాక్యాలను పూరించుట

   1) ఆ; 2) ఇ; 3) అ

2. ప్రశ్నలకు జవాబులివ్వండి.

   1) ఉ; 2) ఇ; 3) ఇ; 4) అ; 5) ఆ

### మీ ప్రగతిని సమీక్షించుకోండి 3

1. సత్యమో లేక అసత్యమో తెల్పండి / తప్పో లేక ఒప్పో తెల్పండి

అ) ఒప్పు;  ఆ) తప్పు;  ఇ) ఒప్పు;  ఈ) ఒప్పు;  ఉ) తప్పు;  ఊ) ఒప్పు

ఎ) ఒప్పు;  ఏ) ఒప్పు

### మీ ప్రగతిని సమీక్షించుకోండి 4

2. i)ఉ;  ii) అ;  iii) ఆ మరియు ఈ;  iv) అ;  v) ఆ

## 12.8 సంప్రదింపు గ్రంథాలు


1. నేషనల్ పాలసీ ఆన్ ఎడ్యుకేషన్ 1986 – http://education.nic.in / policy / np86 mod 92
2. నేషనల్ పాలసీ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ విమెన్, 2001 – http://wed.nic.in/empowerment.htm
3. ఎన్‌పిఇజిఇఎల్ (NPEGEL) - http://ssa.nic.in/girl-education/npegel
4. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు – education.nic.in/kgbv_ guidelines.asp
5. మహిళా సమాఖ్య – http://www.education.nic.in/ms/ms.asp


## 12.9 అభ్యసన కృత్యాలు

**ప్రాజెక్టు పని**

సంప్రదాయకమైన మూసవిధానాల మనస్తత్వాలను కలిగినట్టి స్త్రీల ఫోటోలను, దినపత్రికలు మరియు వార, పక్ష, మాస పత్రికల నుండి సేకరించండి. వాటితో, సాధికారతనొందిన స్త్రీలతో, మీ పిల్లలు స్ఫూర్తినొందేలా ఒక చార్టుబోర్డు తయారుచేసి ప్రదర్శించండి.

ఉదాహరణ:

| క్ర.సం. | ఫోటో | వ్యక్తిపేరు | క్షేత్రం | సాధించినవి |
|---|---|---|---|---|
| 1. |  | కల్పన చావ్లా | అంతరిక్ష యానం | |
| 2. |  | కిరణ్‌బేడి | పోలీస్ సర్వీస్ | |
| 3. | | | | |

నోట్స్

# యూనిట్ 13: బాలికలు మరియు బాలల హక్కులు

**నిర్మాణము**


13.0 పరిచయం

13.1 అభ్యసన లక్ష్యాలు

13.2 బాలల హక్కులు అనే భావన

13.2.1 హక్కులు మరియు మానవ హక్కుల అర్థము

13.2.2 బాలుడు/బాలిక యొక్క హక్కులు

13.2.3 బాలల హక్కుల కొరకు ఐక్యరాజ్యసమితి చేపట్టిన కార్యక్రమాలు

13.2.4 బాలల ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం – 2009 మరియు బాలల హక్కులు

13.3 బాలల హక్కుల రక్షణ

13.3.1 బాలల హక్కుల అతిక్రమణ

13.3.2 పాఠశాలలోపల బాలల హక్కుల అతిక్రమణ

13.3.3 బాలల హక్కులను రక్షించుట: కమిషన్లు మరియు చట్టపరమైన సదుపాయాలు

13.3.4 బాలల హక్కులను రక్షించుటలో ఉపాధ్యాయుల పాత్ర

13.4 సారాంశం

13.5 మీ ప్రగతిని సమీక్షించుకోండి – సమాధానాలు

13.6. సంప్రదింపు గ్రంథాలు

13.7 అభ్యసన కృత్యాలు


## 13.0 పరిచయం

గత విభాగంలో మీరు ప్రత్యేక విద్య గురించి అధ్యయనం చేశారు. చాలావరకు ప్రతి ఒక్క బాలుడు/బాలిక విభిన్నంగా ఉంటారన్న విషయాన్ని గ్రహించారు. తగిన అభ్యసన వాతావరణాన్ని కల్పించవలసిన ఆవశ్యకత గురించి కూడా మీరు అర్థం చేసుకున్నారు. అంతే ప్రాధాన్యత కలిగినటువంటి మరొక ముఖ్యమైన అంశం బాలుడు/బాలిక యొక్క సర్వతోముఖాభివృద్ధి. పాఠశాల మరియు సమాజము చేతులు కలిపినపుడు ఈ ఉద్దేశ్యాలు చక్కగా నెరవేరుతాయి. ఒక బాలుడు/బాలికను, వారి బాల్యాన్ని పూర్తిగా స్వేచ్ఛగా అనుభవించనీయనిస్తేనే సర్వతోముఖాభివృద్ధికి అర్థం. అవకాశం ఉంది. కానీ, ప్రస్తుతం ప్రపంచంలోని చాలా ప్రాంతాలలో ఇది జరగడం లేదు. అందువల్ల తమ పిల్లలు వారి వారి బాల్యాన్ని వారు స్వేచ్ఛగా, సంతోషంగా అనుభవించుటకు తల్లిదండ్రులు అనుమతించాలని పలుదేశాలను ఐక్యరాజ్యసమితి కోరవలసిన అవసరం ఏర్పడింది. ఈ అధ్యాయంలో మనం బాలల హక్కులు, బాలల

హక్కుల అతిక్రమణ, బాలల హక్కుల రక్షణ మరియు ప్రతి బాలుడు / బాలికకు వారి హక్కులను హామీనివ్వడంలో ఉపాధ్యాయుని పాత్ర గురించి అర్థం చేసుకునే ప్రయత్నం చేద్దాం.

## 13.1 అభ్యసన లక్ష్యాలు

ఈ పాఠ్యవిభాగాన్ని చదివిన తరువాత మీరు ఈ క్రిందివి చేయగలుగుతారు.

- హక్కులు, మానవ హక్కులు మరియు బాలల హక్కుల యొక్క అర్థాన్ని వివరించడం.
- బాలల హక్కుల మరియు పలురకాల పరిరక్షణల జాబితా వ్రాయుట
- పాఠశాల పరిధిలో బాలల హక్కుల అతిక్రమణ జరగడానికి దారితీసే పనుల జాబితా
- బాలల హక్కులను పరిరక్షించవలసిన ఆవశ్యకతను విశదీకరించడం
- బాలల హక్కులను పరిరక్షించడంలో ఉపాధ్యాయుని పాత్ర గురించి వివరించడం.

## 13.2 బాలల హక్కుల భావన

ఇప్పుడు మనం బాలల హక్కుల భావన యొక్క అర్థం తెలుసుకోవడంతో ప్రారంభిద్దాం.

### 13.2.1 హక్కులు మరియు మానవ హక్కుల యొక్క అర్థం

బాలలు హక్కులను అర్థం చేసుకోవడానికి ముందుగా మనం హక్కు యొక్క, అదే విధంగా మానవ హక్కుల యొక్క అర్థాన్ని తెలుసుకుందాం. క్రింద ఇచ్చిన వర్ణను చదవండి.

రాధ మరియు రఫియా ఇరుగుపొరుగు ఉండే బాలికలు. వారు 7వ తరగతి చదువుతున్నారు. ఒక రోజు మధ్యాహ్నం, వారు భోజనం చేసి తిరిగి పాఠశాలకు వెళ్తుండగా, వారి తల్లిదండ్రులు ఖాళీ బిందెలు, బకెట్లను తీసుకొని గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు వారితోపాటు నడక సాగించారు. ఆ తల్లిదండ్రులు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఖాళీ బిందెలు పట్టుకుని గుమిగూడి ఉన్న స్త్రీ పురుషులతో కలిసిపోయి గట్టిగా  అరుస్తూ, త్రాగునీరు అందించాలంటూ నినాదాలు చేశారు. రాధ మరియు రఫియా ఇదంతా చూశారు. కానీ, పాఠశాలకు ఆలస్యమవుతున్నందున త్వరత్వరగా అక్కడి నుండి పాఠశాలకు వెళ్ళిపోయారు. వారు తరగతికి ఆలస్యంగా వెళ్ళడంవలన, టీచరు వారు ఆలస్యంగా రావడానికి కారణమేమిటని అడిగింది. వారు గ్రామపంచాయతీ కార్యాలయం ముందరి దృశ్యాన్ని వర్ణించి చెప్పారు. టీచరు పిల్లల అనుభవాలను బట్టి, తరగతిలో పిల్లలంతా చర్చించమని చెప్పి ఈ క్రింది ప్రశ్నలు వేసింది.

- ప్రజలు ఖాళీ బిందెలు, బకెట్లు పట్టుకొని నిరసన చేయడానికి దారితీసిన పరిస్థితులేమిటి?
- వాళ్ళు ఎందుకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు వెళ్ళి నిరసన చేస్తున్నారు?
- ఈ విధంగా ప్రజలు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అందరూ ఒక చోట కలుసుకోవచ్చునా? విషయాలు అక్కడ చర్చించవచ్చునా?

మీకందరికీ ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసునని నేను నిశ్చయంగా నమ్ముతున్నాను. అవును, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కలుసుకుని శాంతియుతంగా నిరసన చేసే లేదా చర్చించే హక్కు ప్రజలకుంది. హక్కులు అనేవి ఆయా పరిస్థితులు. అవి న్యాయంగా ఉండి, అర్హత గల ప్రజల కొరకు ఉద్దేశించబడినట్టివి. ఇవి ప్రజల అర్థవంతమైన జీవితం కొరకు ప్రాథమికమైనవి మరియు అత్యంతావశ్యకమైనవి. అంతే కాకుండా, ఇవి ప్రజలకు బాధ్యత వహించేవిగా కూడా ఉంటాయి. హక్కులు వ్యక్తులకు ఎలాంటి స్వేచ్ఛను ఇస్తాయంటే, ఆ స్వేచ్ఛ వ్యక్తిగత క్షేమానికి ఎంత ఆవశ్యకముగా ఉంటుందో సమాజశ్రేయస్సుకు కూడా అంతే ఆవశ్యకముగా ఉంటుంది. ఇప్పుడు మనం పై వర్ణనలో ప్రజల హక్కులను గుర్తించుదామా? ఇందులో మీరు తెలుసుకోగలిగిన ఏవైనా రెండు హక్కుల్ని ఇక్కడ వ్రాయండి.

1. ..............................................

2. ..............................................

వాటిని మీరు తప్పకుండా ఇలా వ్రాసి ఉంటారు. 'ప్రజలు మంచినీటి సౌకర్యం కొరకు డిమాండ్ చేయగలరు' 'ప్రజలు తమ సమస్యల గురించి, వాటి పరిష్కారాల గురించి చర్చించడానికి శాంతియుతంగా, సామూహికంగా ఒక చోట కలుసుకోవచ్చు.' ఇలాగే వ్రాసారా? అయితే మీరు సరిగ్గానే వ్రాసారు. భారతదేశంలోని పౌరులంతా రాజ్యాంగం చేత హామీ ఇవ్వబడినటువంటి ప్రాథమిక హక్కుల్ని సమానంగా అనుభవిస్తారని మీరు చదువుకొని యున్నారు. ఆ ప్రాథమిక హక్కులు క్రింద ఇవ్వబడినవి.

- సమానత్వపు హక్కు
- స్వేచ్ఛా హక్కు (వాక్స్వాతంత్ర్యపు హక్కు)
- దోపిడీ నుండి నిరోధించబడే హక్కు
- మతస్వేచ్ఛ హక్కు
- సాంస్కృతిక మరియు విద్యాహక్కు
- రాజ్యాంగ పరిరక్షణల్ని పొందే హక్కు

ఈ క్రింది చిత్రాల్ని చూసి ప్రజలు అనుభవించే హక్కులను పేర్కొనండి



నృత్యం చేస్తున్న చిత్రం

................ హక్కు



పూజించే స్థలం యొక్క చిత్రం

.......................... హక్కు



బాల కార్మికుని చిత్రం

.................. హక్కు

పై హక్కులన్నీ కూడా మానవాళి అంతటికీ సంబంధించినవి. ఒక మనిషిగా అర్థవంతమైన జీవితం గడపడానికి ప్రతి వ్యక్తికీ కూడా ఇవి అత్యంతావ్యశకమైనవి. అందువలన వాటిని మనం 'మానవహక్కులు' అని పిలుస్తాం. ప్రపంచంలోని ప్రజలంతా వీటిని అనుభవించగలరు. ఏది ఏమైనా, ప్రపంచంలో ప్రతీచోటా ప్రజల పరిస్థితులు ఒకే రకంగా లేనప్పటికీ, ప్రజలందరూ ఈ హక్కుల్ని పొందే యోగ్యతను కలిగియున్నారు. ప్రపంచ ప్రజలంతా వారి వారి హక్కుల్ని అనుభవించడానికి హామీనిచ్చే ఉద్దేశ్యంతో ఐక్యరాజ్య సమితి 'సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన' (Universal Declaration of Human Rights) ను 1948 డిసెంబర్ 10వ తేదీన విడుదల చేసింది. ఈ ప్రకటన 'అన్ని దేశాల ప్రజలందరికీ సాధనలు' కొరకై ఒక ఉమ్మడి ప్రామాణికతను అనుసరించి ఏర్పరచిన మానవ హక్కుల జాబితాను కలిగియుంది. అంతేగాకుండా, ఐక్యరాజ్యసమితిలో సభ్యులైన దేశాలన్నింటినీ ఇది ఆయా హక్కులు వారి దేశప్రజలకు వర్తించేలా బాధ్యత వహించమని కోరింది. ఈ ప్రకటన ప్రపంచవ్యాప్తంగా చారిత్రాత్మకమైన గుర్తింపును కలిగియున్న కారణంగా డిసెంబర్ 10వ తేదీని ప్రపంచ వ్యాప్తంగా 'మానవ హక్కుల దినోత్సవం'గా జరుపుకోవడాన్నిమనం చూస్తున్నాం.

మనదేశం కూడా సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన UDHRకు అనుబంధ దేశమే. కావున పై హక్కులను ప్రజలందరికీ/పౌరులందరికీ హామీనివ్వవలసిన బాధ్యతను ప్రభుత్వం కలిగియుంది. నాణానికి మరోవైపు, ఈ హక్కులను భంగపరుస్తున్న సందర్భాలు కూడా ఉన్నవి. అలా భంగపరుస్తున్నవారెవరని మీరు భావిస్తున్నారు? వారు ప్రజలు, వ్యక్తులు, సంస్థలు లేదా ప్రభుత్వమైనా కావచ్చు. అలా అయితే వారి ఈ హక్కుల్ని పరిరక్షించేదెవరు? భారతదేశం తనదైన సమాఖ్య లక్షణాల నిర్మాణాన్ని కలిగియున్నందున, అది కేంద్రంలో, మానవహక్కుల పరిరక్షణకై 'జాతీయ మానవ హక్కుల కమిషన్' (National Commission of Protection of Human Rights) ను ఏర్పాటు చేసింది. అలాగే రాష్ట్రంలో, మానవ హక్కుల పరిరక్షణకై 'రాష్ట్ర మానవ హక్కుల కమిషన్' (State Commission for Protection of Human Rights)ను ఏర్పాటు చేసింది. సాధారణంగా వీటిని LCPHR మరియు SCPHR అని వ్యవహరిస్తారు. మానవ హక్కుల సంరక్షణార్థమై వీటికి సంబంధించిన కార్యాలయాలు జిల్లా కేంద్రాలలో కూడా ఉన్నాయి. ఈ శాఖలు మానవ హక్కులు ఉల్లంఘించబడిన సందర్భాలలో ఎవరైనా ఫిర్యాదు చేసినా లేదా వాటంతట అవే గానీ కేసును తీసుకుంటాయి. మీ ప్రాంతంలో మానవ హక్కులు ఉల్లంఘించబడిన సంఘటనలు ఎప్పుడో ఒకప్పుడు మీ అనుభవంలోకి తారసపడి ఉంటాయి. అటువంటి ఏదైనా ఒక సంఘటన గురించి సమాచారం సేకరించండి. అలాగే, ఆ సందర్భంలో ఆ హక్కు ఎలా పరిరక్షించబడిందో కనుక్కోండి.

ఇప్పటికి మీరు హక్కులు మరియు మానవ హక్కుల అర్థాన్ని అర్థం చేసుకుని ఉంటారన్న నమ్మకం కలుగుతోంది.

### మీ ప్రగతిని సమీక్షించుకోండి 1

1. క్రింద కొన్ని వాక్యాలు ఇవ్వబడినవి. వాటిలో ఏ వాక్యాలు హక్కుల రూపసారాలను విశదీకరిస్తాయో గుర్తించండి. గుర్తించినవాటికి ✓ గుర్తును జతచేయండి.
   - అవి ప్రజలకు బాధ్యత వహిస్తాయి.
   - అవి ప్రజలు ఖరీదైన జీవితాన్ని గడిపేలా చేస్తాయి.
   - అవి ప్రజలు తమకిష్టమైన రీతిలో జీవించడానికి సహాయపడతాయి.
   - ప్రజలు తమ హక్కుల్ని పరిరక్షించమని డిమాండ్ చేయవచ్చు.
2. ఖాళీలను పూరించండి

   అ) హక్కులు ........... అందరికీ అందుబాటులో ఉండేవిధంగా ఏర్పరచబడతాయి.

   ఆ) UDHR విస్తరణ రూపం ..............

   ఇ) ........... జీవితం గడపడానికి మానవహక్కుల ఆవశ్యకత ఎంతో ఉంది.

   ఈ) రాష్ట్ర స్థాయిలో మానవ హక్కుల పరిరక్షణకొరకు ఏర్పాటు చేయబడిన సంస్థ ................

### 13.2.2 బాలల హక్కులు

గత ఉప అధ్యాయంలో మీరు హక్కులు మరియు మానవ హక్కుల గురించి అధ్యయనం చేశారు. ఈ భాగంలో మనం బాలలంటే ఎవరు? వారి హక్కులేమిటి? బాలల హక్కుల ఆవశ్యకత ఏమిటి? అనే విషయాలను తెలుసుకుందాం.

ఇప్పుడు మనం బాలుడు/బాలిక అంటే ఎవరు అనే విషయాన్ని ఒక సంఘటన ద్వారా అర్థం చేసుకుందాం. అనగనగా ఒక కుటుంబం ఉంది. ఆ కుటుంబంలో అమ్మా, నాన్న, పిల్లలు జాన్ మరియు జెన్నీలు ఉన్నారు. జాన్ వయసు 19 సం॥లు కాగా జెన్నీ వయసు 12 సం॥లు. ఒక రోజు ఆ పిల్లలు థియేటర్‌లో నడుస్తున్న ఒక హారర్ సినిమాకు తమను తీసుకెళ్ళమని తల్లిదండ్రుల్ని వత్తిడి చేశారు. హారర్ సినిమాలు పిల్లలు చూడకూడదని వాళ్ళ తల్లికి తెలుసు. జెన్నీ కేవలం 12 సం॥ల వయస్సున్న అమ్మాయి కావడం వలన, వాళ్ళ అమ్మ “మనం హారర్ సినిమా చూడటం కంటే ఏదైనా బాలల సినిమా చూడటం మంచిది. ఎందుకంటే అందులో భయానక సన్నివేశాలకు బదులు ఎన్నో వినోదాత్మక సన్నివేశాలుంటాయి” అని చెప్పింది. జాన్ మరియు జెన్నీ అందుకు ఒప్పుకున్నారు. వారు ‘బేబీస్ డే అవుట్’ అనే బాలల సినిమాకు వెళ్ళారు. ఇప్పుడు మనం ఈ సంఘటనను విశ్లేషించుదాం.

తల్లి జెన్నీని హారర్ సినిమా చూడకూదని ఎందుకన్నది? ఈ ప్రశ్నకు సమాధానం మీకు తెలిసే ఉంటుంది. హారర్ సినిమాలు పిల్లలు చూడదగినవి కావు. ఎందుకంటే అవి భయానకంగా ఉండటంతోపాటు, పిల్లల లేత మనస్తత్వాలపై దుష్ప్రభావాన్ని చూపుతాయి. సాధారణంగా 18 సం॥లలోపు వయసున్న వారందరూ బాలలుగా పరిగణించబడతారు. పిల్లలు చాలా ముఖ్యమైన భవిష్యత్ మానవ వనరులు. అందువల్ల వారికి ప్రత్యేక రక్షణను ఇవ్వాల్సిన అవసరముంది. విద్య ద్వారా ప్రపంచవ్యాప్తంగా

పిల్లల పరిస్థితిని మరింత అభివృద్ధి చేయడం కూడా అత్యంతావశ్యకమైనది. ప్రపంచంలోని చాలా ప్రాంతాలలో పిల్లల పరిస్థితి అనేక కారణాల వల్ల దయనీయంగా, దారుణంగా ఉన్నందువల్ల, పిల్లల సంక్షేమాన్ని మరియు అభివృద్ధిని ప్రత్యేకంగా పట్టించుకొని మెరుగుపరచవలసిన అవసరం ఏర్పడింది. దీనికొక మార్గం ఏమిటంటే, బాలలు ఎలాంటి పరిస్థితులలో వారి బాల్యాన్ని సంతోషంగా గడపగలుగుతారో, ఎలాంటి పరిస్థితులలో వారు అన్ని అవకాశాలను పొందగలుగుతారో అలాంటి తగిన వాతావరణాన్ని వారికి కలుగుజేయడం. ఈ క్రింది చిత్రాల్ని పరిశీలించండి. వారు బాల్యాన్ని సంతోషంగా అనుభవించడం లేదా? ప్రతి బాలుడు / బాలిక ఈ హక్కును కలిగియున్నారు. ఈ చిత్రాలను బట్టి వారికి గల హక్కులను గుర్తించి, ఆయా చిత్రాల క్రింద ఇవ్వబడిన ఖాళీ స్థలంలో వాటిని వ్రాయండి.

| బాలలు ఆడుకొనుట | బాలలు పాఠశాలకు వెళ్ళుట | బాలలు పౌష్టికాహారాన్ని తీసుకొనుట |
|---|---|---|
|  |  |  |
| ............. హక్కు | .................... హక్కు | ............ హక్కు |

పై సన్నివేశాలను మీరు తప్పకుండా ఇలా వ్రాసి ఉంటారు. ఆడుకునే హక్కు, చదువుకొనే హక్కు మరియు పౌష్టికాహారాన్ని తీసుకునే హక్కు. అవును, మీరు సరిగ్గానే వ్రాశారు. కానీ బాలల హక్కులు వీటికే పరిమితం కాలేదు. ఇంకా కొన్ని ఇతర హక్కులు కూడా ఉన్నవి. వాటిలో కొన్నింటిని క్రింద జాబితాగా ఇవ్వడమైనది.

- సరైన ఆరోగ్య సేవలను పొందే హక్కు
- భావాలను స్వతంత్రంగా వ్యక్తపరిచే హక్కు
- పిల్లలు తమ కోరికకు విరుద్ధంగా, తమ తల్లిదండ్రులనుండి వేరుచేయబడకుండా ఉండే హక్కు
- తల్లిదండ్రులచేత సంరక్షించబడే హక్కు
- తాము ఒక పేరును కలిగియుండే హక్కు
- మాతృభాషలో ప్రాథమిక విద్యను పొందగలిగే హక్కు
- జీవించే హక్కు
- అన్ని రకాల దోపిడీలనుండి నిరోధించబడే హక్కు
- శారీరక శిక్ష నుండి రక్షించబడే హక్కు
- ఏ రకమైన హింస లేదా ఇతర క్రూర చర్య లేదా అమానవీయ ప్రవర్తన లేదా తక్కువ చేయబడుట లేదా శిక్షింపబడుట వంటి వాటికి లోనుగాకుండా ఉండబడే హక్కు
- విరామం, విశ్రాంతి మరియు ఆటలు పొందగలిగే హక్కు

నోట్స్

- ప్రమాదరమైన, చట్టవిరుద్ధమైన మాదక ద్రవ్యాల వాడకం నుండి మరియు మానసిక బలహీనత కలుగజేసే మత్తుమందుల నుండి సంరక్షించబడే హక్కు మరియు అలాంటి మాదక ద్రవ్యాల, మత్తుమందుల ఉత్పత్తిలో, వాటి రవాణాలో పిల్లల్ని, ఉపయోగించకుండా నిరోధించబడే హక్కు.

ప్రజలందరూ పాఠశాలలు, సంస్థలతోపాటు ప్రభుత్వం కూడా పైన పేర్కొనబడిన హక్కులను పిల్లలకు హామీనివ్వాలి. ఎక్కడైనా, ఎవరైనా పిల్లలకు ఈ హక్కులు వర్తించనీయని సందర్భాలు ఉండకూడదనే హామీని కూడా ఇవ్వాలి. దీనికొరకై అంతర్జాతీయ స్థాయిలో చాలా ప్రయత్నాలు జరిగాయి. వాటిని మనం తదుపరి రాబోయే ఉపభాగంలో అధ్యయనం చేద్దాం.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి 2**

I ఈ క్రింది వాక్యాలు సత్యమో లేక అసత్యమో గుర్తించండి. వాక్యాలకెదురుగా ఇవ్వబడిన గడులలో సత్యము అయితే 'T' అని, అసత్యము అయితే 'F' అని వ్రాయండి.

1. బాలుడు / బాలికగా ఉండటానికి గరిష్ట వయసు పరిమితి 18 సం॥లు.
2. పిల్లలకు ఇతరుల గురించి తప్పుగా మాట్లాడే హక్కు ఉంది.
3. బాలల హక్కుల్ని అన్ని సందర్భాలలో గౌరవించవలసిన అవసరం లేదు.
4. ప్రపంచంలోని చాలా ప్రాంతాలలో బాలలు సురక్షితంగా లేరు.
5. బాలల సంక్షేమం కోసం పనిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలకున్నది.

II ఈ క్రిందివానిలో ఏవి బాలల హక్కులో వానిని గుర్తించి, వాటిని '✓' గుర్తుతో సూచించండి.

1. విరామ సమయాన్ని పొందగలిగే హక్కు
2. కుటుంబంతో పాటు జీవించగలిగే హక్కు
3. ఏ రకమైన పనినైనా చేయగలిగే హక్కు
4. దోపిడి నుండి కాపాడబడే హక్కు
5. విద్యను పొందే హక్కు

### 13.2.3 బాలల హక్కుల కొరకు ఐక్యరాజ్య సమితి చేపట్టిన కార్యక్రమాలు

ఐక్యరాజ్య సమితి ఒక అంతర్జాతీయ సంస్థగా ఆవిర్భవించిన ఆరంభం నుండి కూడా, ఈ ప్రపంచం బాలలకు ఇవ్వవలసిన హక్కుల విషయంలో అనేక చర్యలు చేపడుతూ వచ్చింది. తాను చేపట్టిన అనేక కార్యక్రమాలలో అది, బాలలను సంరక్షించడంలో మరింత ప్రత్యేక శ్రద్ధను చూపవలసిన, దానిని విస్తృతం చేయవలసిన అవసరమున్నదని స్పష్టంగా పేర్కొన్నది. 1948 సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన 'బాలల హక్కులను' గుర్తించింది. 1959వ సం॥లో ఐక్యరాజ్యసమితి యొక్క సాధారణ సభ 'బాలల హక్కుల ప్రకటన' చేసింది. 1966వ సం॥లో సాధారణ సభ పౌర మరియు రాజకీయ హక్కులకు సంబంధించిన ఒక అంతర్జాతీయ ఒడంబడికను ఏర్పరచింది. 1960వ సం॥లోనే ప్రజల

ఆర్థిక, సాంఘిక మరియు సాంస్కృతిక హక్కులకు సంబంధించిన ఒక అంతర్జాతీయ ఒడంబడికను కూడా 'సాధారణ సభ' ఏర్పరచియున్నది. ఈ ఒడంబడిక, బాలల హక్కులను కూడా తనలో ఒక భాగంగా చేర్చుకున్నది. వీటన్నింటితోపాటు, 1989లో 'బాలల హక్కుల ఒడంబడిక' (Convention of Rights of the Child - CRC)ను ఏర్పరచడమనేది ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల దిశలో చేసిన పెద్ద ప్రయత్నమని చెప్పవచ్చు.

ఈ బాలల హక్కుల ఒప్పందము లేదా బాలల హక్కుల ఒడంబడిక (CRC) అనేది మానవ హక్కుల మీద వేయబడిన కమిషన్ చేత లిఖించబడింది. ఈ ఒప్పందాన్ని 1989 నవంబర్ 20వ తేదీన ఐక్యరాజ్యసమితి యొక్క సాధారణ సభ ప్రవేశపెట్టింది. ఆ తరువాత ఇది దాని సభ్య దేశాల చేత ఆమోదించబడి, సంతకాలు చేయబడిన అనంతరం 1990 సెప్టెంబర్ 2వ తేదీ నుండి అమలులోకి వచ్చింది.

ఈ ఒడంబడిక బాలలు ఎవరు? బాలల హక్కులేమిటి? మరియు బాలలు తమ బాల్యాన్ని సంతోషంగా గడపడానికి వారికొరకు ఎలాంటి అనుకూల వాతావరణాన్ని నిర్వహించాల్సి ఉంది? అనే విషయాల్ని చాలా స్పష్టంగా గుర్తించింది. మరొక విధంగా చెప్పాలంటే, బాలల హక్కులకు విఘాతం కలిగించడానికి ఎవరికీ, ఏ మాత్రం అవకాశం లేదు. CRC మీద సంతకం చేసిన దేశాలన్నీ తమ దేశాలలో బాలలకు ఈ బాలల హక్కులు తప్పకుండా వర్తింపజేసే హామీనివ్వాల్సి ఉంటుంది. భారతదేశం కూడా ఈ ఒడంబడిక మీద సంతకం చేసింది. తదనుగుణంగా మనదేశంలోని బాలలందరికీ వారి వారి హక్కులను పూర్తిగా వర్తింపజేయడానికి మన ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తోంది.

ఐక్యరాజ్యసమితిలోను మరియు ఇతర అంతర్జాతీయ సంస్థలలోనూ బాలల సంక్షేమానికి సంబంధించిన అంశాల గురించి కృషి చేసే ప్రత్యేక శాఖలు లేదా విభాగాలు ఉన్నవి. యునెస్కో (UNESCO), యూనిసెఫ్ (UNICEF), ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) మరియు అంతర్జాతీయ బాలకార్మిక సంస్థ (ILO) మొదలగునవి ఆ అంతర్జాతీయ సంస్థల యొక్క నియమాలు మరియు కార్యక్రమాలు. ఇవి ప్రపంచ బాలల యొక్క సంక్షేమం కొరకుఉద్దేశించబడినవి. ఇవి పరోక్షంగా బాలల హక్కుల సంరక్షణకు దోహదపడుతున్నవి. బాలల హక్కుల విషయంలో ఇవి చేసిన కృషిని మరియు పనులను తెలుసుకోవాలని మీకు చాలా ఆసక్తిగా ఉండవచ్చు. వాటిని తెలుసుకునే ప్రయత్నం చేయండి.

## మీ ప్రగతిని సమీక్షించుకోండి 3

I **ఖాళీలలను పూరించండి**

1. బాలల హక్కుల ఒడంబడిక సిఆర్‌సి లోని అంశాలు -------పై వేసిన కమిషన్ ద్వారా లిఖించబడినవి.
2. బాలల హక్కుల ఒడంబడిక సిఆర్‌సి అనేది ------ సం॥ నుండి అమలులోనికి వచ్చింది.

3. బాలల హక్కుల ఒడంబడిక సిఆర్‌సిలో బాలలంటే ఎవరు? ------ మరియు వారికి హక్కులను హామీనివ్వడానికి వారి బాల్యం కొరకై ఎలాంటి అనుకూల వాతావరణాన్ని నెలకొల్పాలి? అనే విషయాలు అంతర్భాగంగా ఉన్నవి.

4. బాలల సంక్షేమంతో సంబంధం కలిగినటువంటి ఐక్యరాజ్యసమితి యొక్క రెండు ఏజెన్సీలు ------ మరియు -------

### 13.2.4 బాలల ఉచిత నిర్బంధ విద్యా హక్కు

**2009 విద్యాహక్కు చట్టం మరియు బాలల హక్కులు**

గత ఉపవిభాగంలో మీరు బాలల హక్కులకు సంబంధించి ఐక్యరాజ్య సమితి చేపట్టిన కార్యక్రమాల గురించి అధ్యయనం చేసి ఉన్నారు. విద్యా హక్కు అనేది బాలల హక్కులలో ఒకటని మీకు తెలుసు. ఏదేమైనా మనదేశంలో బడి ఈడు కలిగిన పిల్లలలో చాలా మంది బడిలోపల లేరు. ఎలిమెంటరీ స్థాయిలో సార్వత్రికంగా ఉచిత నిర్బంధ విద్య అమలులో ఉన్న పరిస్థితులలో కూడా, ఇలా పిల్లలు పాఠశాల బయట ఎందుకు ఉండిపోవలసి వస్తున్నదో ఆలోచించండి. మీ ప్రాంతంలో పాఠశాలకు వెళ్ళకుండా పిల్లలెవరైనా బయట ఉన్నారా? ఉంటే దానికి కారణాలేవై ఉంటాయి? ఆ కారణాలను ఈ క్రింద ఒక జాబితాగా వ్రాయండి.

-----------------------------------------------------------

-----------------------------------------------------------

-----------------------------------------------------------

-----------------------------------------------------------

అక్కడి సమాజం లేదా వారి తల్లిదండ్రులు విద్యను ఒక ముఖ్యమైన విషయంగా సీరియస్‌గా పరిగణించకపోవడం అనేది ఆ కారణాలలో ఒకటిగా ఉండి తీరుతుంది. 1949లో మనం రాజ్యాంగాన్ని ఏర్పరచుకున్నప్పుడే అందులోని ఆర్టికల్ 45, రాష్ట్రాలు 14 సం॥ల లోపు వయసున్న బాలలందరికీ 10 సం॥ల వ్యవధిలో ఉచిత నిర్బంధ విద్యనందించాలని పేర్కొన్నది. కానీ అది ఈనాటి వరకు కూడా పూర్తిగా సాధించబడలేదు.

విద్య అనేది ఏ దేశానికైనా ఒక ప్రాథమిక అవసరం. మనలాంటి ప్రజాస్వామిక దేశానికి ఇది మరింత ఆవశ్యకమైనది. ప్రజలు విద్యాహక్కును పొందలేకపోతే ప్రజాస్వామ్యమనేది కుంటుపడుతుంది. అందుకే దేశంలో బాలలకు విద్యనందించే, ఎలిమెంటరీ విద్యను సార్వత్రికం చేసే ప్రయత్నాల దిశలో బాలలకు ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం RTE 2009 అనేది ఒక గుర్తింపునొందిన ప్రయత్నంగా పేరుగాంచింది. ఇది 2010, ఏప్రిల్ 1వ తేదీ నుండి అమలులోనికి వచ్చింది. ఆనాటి నుండి ఎలిమెంటరీ విద్య అనేది ఒక ప్రాథమిక హక్కుగా రూపొందింది.

విద్యాహక్కు చట్టం 6 నుండి 14 సం॥లోపు బాలలందరికీ రాష్ట్రాలు తప్పనిసరిగా ఉచిత నిర్బంధ విద్యనందిచాలని మరియు అందుకు తగిన రాజ్యాంగ విలువలతో, విద్యా ప్రామాణికాలతో

నోట్స్

కూడిన విద్యా ప్రణాళికను తయారుచేయాలని తెలియజేస్తుంది. పాఠశాలకు తగిన నియమనిబంధనలు రూపొందించడం ద్వారా, అర్హతలు కలిగిన ఉపాధ్యాయులనందించడం ద్వారా గుణాత్మక విద్యను సాధించాలనే లక్ష్యాన్ని ఇది కలిగియుంది. ఈ చట్టం బాలలను రంక్షించడం కొరకు, సాంఘిక పునర్నిర్మాణం కొరకు తనవంతు ప్రయత్నాలను చేస్తుంది. ఇది విద్యార్థులపై పరీక్షా భారాన్ని తగ్గిస్తుంది. మరియు ఉత్తమ పౌర సమాజం కొరకు ఒక ఆదర్శవంతమైన నమూనానిస్తుంది. ఈ విద్యాహక్కు చట్టం బాలల హక్కులు మరియు విద్య విషయంలో ప్రభుత్వం యొక్క, స్థానిక సంస్థల యొక్క, పాఠశాల మరియు ఉపాధ్యాయుల యొక్క, ఇంకా... తల్లిదండ్రులు మరియు సమాజం యొక్క బాధ్యతలను చాలా స్పష్టంగా పేర్కొన్నది.

ఈ విద్యాహక్కు చట్టం కలిగించే సదుపాయాల గురించి బాగా అధ్యయనం చేసినవారికి, విద్యాహక్కు చట్టానికి మరియు బాలల హక్కులకు చాలా దగ్గరి సంబంధమున్నదని అర్థమవుతుంది. విద్యాహక్కు చట్టం ఆర్.టి.ఇ. - 2009 అనేది సమాన న్యాయాన్ని, అవసరమైన చోట ప్రత్యేక శిక్షణను, అభ్యాసకుని కేంద్రీకృత విద్యను, వ్యక్తిగత విద్యా ప్రణాళికను, శిక్షలను మరియు వేదింపులను నిషేధించడాన్ని, స్వేచ్ఛగా భావ ప్రకటన చేయడాన్ని, ఇంకా తదితర మార్గదర్శకాల సదుపాయాన్ని కలిగించింది. ఇవన్నీ కూడా బాలల విద్యాహక్కుతో సంబంధం కలిగిన అంశాలే. బడి ఈడు వయసున్న బాలబాలికలందరూ బడిలోనే ఉండేలా చూడటం, వారు సమానమైన, న్యాయమైన విద్యను పొందేలా, వారు ఏ విధమైన శారీరక శిక్షలకు గానీ, మానసిక వేదింపులకు గానీ, లోనుగాకుండా చూడటం. వారు స్వేచ్ఛగా, సంతోషంగా ఉచిత నిర్బంధ విద్యయైన ఎలిమెంటరీ స్థాయి విద్యను పూర్తి చేయగలిగేలా చూడటం అనేవి ప్రతి ఒక్క భారతీయుని బాధ్యత అని గుర్తించాలి.

### మీ ప్రగతిని సమీక్షించుకోండి 4

**1. ఖాళీలను పూరించండి**

అ) విద్యాహక్కు చట్టం RTE -------- నుండి అమలులోకి వచ్చింది.

ఆ) విద్యాహక్కు చట్టం RTE 2009 బాలబాలికలందరికీ --------- మరియు --------- విద్యాసదుపాయాన్ని కలిగిస్తుంది.

ఇ) విద్యాహక్కు చట్టం RTE 2009 ప్రకారంగా బడి ఈడు పిల్లల వయసు ------ సం॥ల నుండి ----- సం॥ వరకు ఉంటుంది

ఈ) విద్యాహక్కు చట్టం RTE 2009 -------- కేంద్రీకృత విద్యకు ప్రాధాన్యతనిచ్చింది.

నోట్స్

## 13.3 బాలల హక్కుల రక్షణ

### 13.3.1బాలల హక్కుల అతిక్రమణ

బాలల హక్కుల రక్షణకు సంబంధించి ఎన్నో అంతర్జాతీయ విధానాలు, ఒడంబడికలు చాలా అద్భుతంగా ఏర్పరచబడినప్పటికీ, వాస్తవంలో ఆచరణలో చూస్తే అవి అంత శక్తివంతంగా పనిచేయడం లేదు. ఈ ప్రపంచంలో ఇంకా మిలియన్ల కొద్దీ బాలలు, వారు కనీసం మనుషులమని చెప్పుకోవడానికి అవసరమైన కనీస సౌకర్యాలు కూడా లేని స్థితిలో దుర్భరమైన, దయనీయమైన జీవితాలను గడుపుతున్నారు. వారంతా పట్టెడన్నం కోసం పనిచేయవలసి వస్తోంది. వారికి, వారి బాల్యాన్ని సంతోషంగా గడిపే అవకాశం అంతంతమాత్రమే. ఈ క్రింది చిత్రాల్ని చూడండి. అవి ఏం తెలియజేస్తున్నవి? మరి మన పిల్లలు వారి హక్కుల్ని అనుభవిస్తున్నారా?



(గూగుల్ సెర్చ్ నుండి తీసుకోబడిన చిత్రాలు)

మన దేశంలో కూడా మిలియన్ల కొద్దీ బాలలు పాఠశాలకు వెళ్ళడానికి బదులు పనికి వెళ్తున్నారు. వారు బాలకార్మికులుగా తమ బాల్యాన్ని బలిపెట్టుకుంటున్న దుస్థితిలో ఉన్నారన్న వాస్తవం మనందరికీ తెలుసు.

'బాలకార్మికులు' అనే పదం యొక్క నిర్వచనం సాధారణంగా 'బాలలు ఏదైనా ఒక పనిలో అది వారికి హాని కలిగించేదైనా, వారిని దోపిడీ చేసేదైనా, శారీరకంగా, మానసికంగా, నైతికంగా వారికి వేదనను కలిగించేదైనా లేక పాఠశాలకు, విద్యకు అందుబాటును బాలలకు మూసివేసేదైనా....' అలాంటి పనిలో బాలలు మ్రగ్గిపోతుంటే వారిని బాలకార్మికులుగా గుర్తించాలని చెబుతుంది.

ఏదేమైనా 'బాలకార్మికులు' అనే పదానికి ప్రపంచవ్యాప్తంగా, సార్వత్రికంగా అంగీకరించబడిన నిర్వచనమేదీ లేదు. అంతర్జాతీయ సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు, ట్రేడ్ యూనియన్లు మరియు ఇతర ఆసక్తిదాయక సమూహాలు 'బాలకార్మికులు' అనే పదానికి తమ తమ సొంత, భిన్నమైన నిర్వచనాలు ఇస్తున్నవి. అంతర్జాతీయ బాలకార్మికుల సంస్థ ILO, 2000లో వ్యక్తపరచిన అంచనా ప్రకారముగా,

5 నుండి 17 సం॥ల మధ్య వయసు గల పిల్లలు 246 మిలియన్లు బాలకార్మికులుగా ఉన్నారు. వారిలో 171 మిలియన్ల పిల్లలు వారి భద్రతకు ముప్పు కలిగిన, వారి శారీరక, మానసిక మరియు నైతిక అభివృద్ధిని అడ్డుకునేదైన, హానికరమైన పనిలో మ్రగ్గిపోతున్నారు. ఇంకా 8.4 మిలియన్లకు పైగా బాలలు ప్రమాదకరమైన, ఏ రకమైన షరతులు లేనటువంటి అధ్వాన్నమైన పనులలో బాలకార్మికులుగా ఉంటున్నారు. ఆ పనులు వెట్టిచాకిరి, బలవంతపు చాకిరి, అనధికారిక ఆయుధాల పంపిణీ, అక్రమ రవాణా మరియు లైంగిక దోపిడీకి సంబంధించిన పనులు, తదితరాలుగా ఉన్నవి.

రేపటి పౌరులు, రేపటి దేశ భవిష్యత్తు కాబోతున్న నేటి బాలల పరిస్థితి గురించి ఆలోచించండి. ఈనాటి నుండి 2020 సం॥లోపు ఎవరి నైపుణ్యాలు మరియు అవసరాలు ప్రపంచ ఆర్థిక స్థితిని నిర్మిస్తాయో, సమాజ స్థితిని నిర్ణయిస్తాయో, అలాంటి ఒక విశాలమైన సమూహపు అధిక సంఖ్యాక పనివాళ్ళు, పౌరులు, వినియోగదారులు అభివృద్ధి చెందుతున్న దేశాల నుండే వస్తారు. అప్పుడు వారిలో ఎంత మంది తమ బాల్యాన్ని విధ్వంసం చేసుకొని, తమ ఆరోగ్యాన్ని నాశనం చేసుకొని, తమ విద్యను ఫణంగా పెట్టి బాలకార్మికులుగా పనిచేసి ఉండి ఉంటారు? ఒక వేళ మన పిల్లల విద్య, ఆరోగ్యం, వారి సంతోషం మరియు సర్వతోముఖాభివృద్ధి ప్రమాదకర స్థితిలో ఉన్నట్లయితే అప్పుడు మనం, మన దేశానికి ఒక బలమైన భవిష్యత్తును నిర్మించే స్థితిలో ఉండగలమా?

పిల్లలు వారి వయసుకు తగని పనులలో, వత్తిడిలో బాలకార్మికులుగా జీవనం కొనసాగించడానికి, వారి బాల్యం, విద్య ధ్వంసం కావడానికి ఒక ప్రధానమైన మరియు ప్రబలమైన కారణం 'పేదరికం' అని గుర్తించబడింది. కానీ, దీనితో పాటు మరికొన్ని ఇతర కారణాలు కూడా స్పష్టంగానే కనిపిస్తున్నవి. అవి కుటుంబ పరిస్థితులు, అంచనాలు, ఆచార సంప్రదాయాలు, పిల్లల పట్ల తిరస్కృతి, చిన్న చూపు, మంచి పాఠశాలలు అందుబాటులో లేకపోవడం, పసిపిల్లల సంరక్షణ కేంద్రాలు లేకపోవడం, పట్టింపులేని స్థితిలో పెరగడం, పనిచేసే చోట యజమానుల నిర్లక్ష్యం, తల్లిదండ్రులకు ఉపాధిలేకపోవడం మున్నగునవి ఆ కోవలోకి వస్తాయి.

మీ రాష్ట్రంలో ఎక్కడైనా బాలకార్మిక వ్యవస్థ ఉందా. ఉంటే, దానికి గల నాలుగు ముఖ్య కారణాలను వ్రాయండి.

1. ..........................................................................................

2. ..........................................................................................

3. ..........................................................................................

4. ..........................................................................................

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఒకవైపు రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలతోపాటు, మరోవైపు నుండి జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రయత్నాలు జరుగుతున్నవి. 2009లో వచ్చిన విద్యాహక్కు చట్టం RTEని అనుసరించి, విద్య అనేది బాల బాలికలందరికీ ఉచితమూ మరియు నిర్బంధమూ చేయబడింది. ఎన్నో ప్రభుత్వేతర సంస్థలు (ఎన్జీవోలు) బాలలకు

నోట్స్

మరియు వారి కుటుంబాలకు జీవించడానికి కష్టమౌతున్న పరిస్థితులలో, తీవ్రంగా జబ్బుపడిన పరిస్థితులలో, ఇల్లు లేదా ఆశ్రయము లేనటువంటి పేదరిక పరిస్థితులలో వారిని నిలబెట్టడానికి సహాయపడుతున్నవి. తద్వారా ఆ బాలలు పాఠశాలకు చేరడానికి తమవంతు కృషిని చేస్తున్నవి.

ILO యొక్క "బాలకార్మిక వ్యవస్థను తుదముట్టించే అంతర్జాతీయ కార్యక్రమం" (International Programme for the Elimination of Child Labour - IPEC) బాలకార్మికులకు సహాయపడటానికి ఎన్నో కార్యక్రమాలను అన్వేషించి, రూపొందించింది. www.ilo.org అనే వెబ్‌సైట్ IPEC యొక్క పత్రాలను (documents) మీరు చూడవచ్చు. వాటిని పరిశీలించి IPEC యొక్క ప్రత్యేక కార్యక్రమాల గురించి తెలుసుకోండి. వాటిలో నుండి ఏవైనా రెండింటిని ఈ క్రింద వ్రాయండి.

1. ..........................................................................................................

2. ........................................................................................................

1989 'బాలల హక్కుల ఒడంబడి' కూడా బాలలను, వారి జీవితాలను ప్రభావితం చేస్తున్న లేదా నష్టపరుస్తున్న అంశాల గురించి మాట్లాడమని పిలుపునిచ్చింది. 1979లో భారత ప్రభుత్వం, బాల కార్మిక వ్యవస్థ అనే సమస్యను అధ్యయనం చేయడానికి మరియు దానిని రూపుమాపడానికి అవలంబించవలసిన వ్యూహాలను సూచించడానికి ఒక కమిటీని నియమించింది.

ప్రమాదకర వృత్తులలో పనిచేస్తున్న బాలలను తిరిగి వారి ఇళ్లకు చేర్చే ఉద్దేశ్యంతో 1987లో బాలకార్మిక వ్యవస్థ మీద ఒక జాతీయ విధానం రూపొందించబడింది. 1988 నుండి ఉపాధి మరియు కార్మిక మంత్రిత్వ శాఖ 100కు పైగా 'పరిశ్రమల ఆధారిత జాతీయ బాలకార్మికుల ప్రాజెక్టులను' అమలుపరచం ద్వారా బాలకార్మికులను తిరిగి వారి ఇళ్ళకు చేర్చే ప్రయత్నం చేసింది.

భారతదేశంలో బాలకార్మిక వ్యవస్థను అంతమొందించడానికి అనేక ప్రభుత్వేతర సంస్థలు (ఎన్జీవోలు) కృషిచేస్తున్నవి. వాటిలో కొన్ని: కేర్ ఇండియా (CARE India), ఛైల్డ్ రిలీఫ్ అండ్ యు (Child Relief and You - CRY), గ్లోబల్ మార్చ్, ఎగనెస్ట్ ఛైల్డ్ లేబర్ (Global March against Child Labour), ప్రథమ్ (Pratham) మొదలగునవి.

బాలల పాఠశాలకు వెళ్ళే అవకాశాన్ని అడ్డుకోవడానికి, వారిని వారి ఆటలను, విశ్రాంతిని, ఆనందాన్ని అనుభవించనీయకుండా చేయడానికి సంబంధించిన ఉదాహరణలు అనేకం ఉన్నాయి. అంతేకాకుండా, ఇంకా ఆ బాలలు వారి ఆరోగ్యానికి, జీవితానికి, భవిష్యత్తుకు ప్రమాదకరమైన చోట పనులలో చేర్చుకోబడుతున్నారు.

బాలల హక్కులు అనేవి అనేక కారణాలవలన ఉల్లంఘించబడుతున్నవి. ఆ కారణాలలో పేదరికము, వివక్ష, నిర్లక్ష్యము మొదలగునవి కలవు. బాలలు వారి ఆకలిని తీర్చుకోవడానికి బలవంతంగా పనులలోకి వెళ్ళవలసి వస్తున్నది. అక్కడ కూడా వారు ఆకలికి మాడ్చబడుతున్నారు. పనిచేయమని బలవంతం చేయబడుతున్నారు. యజమానుల చేత దెబ్బలు తింటున్నారు. వారు చాలా బరువులను మోయవలసి వస్తున్నది. ఇంకా వారు, చాలా ఎక్కువ గంటలు పనిచేయవలసి వస్తున్నది. చాలామంది

పిల్లలు వారు పనిచేసే చోట తగిన ఆరోగ్య సంరక్షణా సౌకర్యాలను కలిగిలేరు. ఇలాంటి పరిస్థితుల నడుమ బాలల హక్కులు అతిక్రమణకు గురౌతున్నవి. ఒక పాఠశాలగా, సమాజంగా, ప్రభుత్వంగా ఈ సమస్యను రూపుమాపడానికి మనమేమైనా చేయగలమా? మీ ప్రాంతంలో మీకెప్పుడైనా బాలల హక్కులు ఉల్లంఘించబడిన సందర్భాలు తారసపడ్డాయా? అలాంటి ఒక సందర్భం గురించి సమాచారాన్ని సేకరించండి.

బాలలను, వారి హక్కులను ఉల్లంఘించబడిన సందర్భాల నుండి కాపాడటానికి అనేక చట్టాలు ఉన్నవి. కానీ, మనం బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించగలిగామా? మీ రాష్ట్రంలో లేదా కేంద్రపాలిత ప్రాంతంలోని బాలల హక్కులను సంరక్షించే మరియు బాలకార్మిక వ్యవస్థను నిరోధించే చట్టాలను గురించి తెలుసుకోవడానికి ప్రయత్నించండి.

ఏదేమైనా, బాలకార్మిక వ్యవస్థ అనేది ఈ సమాజానికి ఒక మాయని మచ్చగా మిగిలి ఉంది. కుటుంబంలో, పాఠశాలలో, సమాజంలో మరియు ప్రతి చోట కూడా బాలల హక్కులు రకరకాలుగా అతిక్రమించబడుతున్నవి. రాబోయే ఉపవిభాగంలో మనం, పాఠశాల లోపల బాలల హక్కులెలా ఉల్లంఘనకు గురౌతున్నాయో తెలుసుకుందాం.

### మీ ప్రగతిని సమీక్షించుకోండి 5

1. క్రింద ఇవ్వబడిన చిత్రాన్ని చూడండి.



ఈ చిత్రంలో బాలల యొక్క ఏ హక్కు ఉల్లంఘించబడింది?

2. కొందరు పిల్లలకు సంబంధించిన విషయాలు క్రింది వాక్యాలలో ఇవ్వడమైనవి. వాటిలో ఏది బాలల హక్కుల ఉల్లంఘనకు సంబంధించినదో, దానిని ✓ గుర్తు చేత సూచించండి.

   అ) రాధ పాఠశాలకు పంపబడింది.

   ఆ) ఇసాన్ కారు గ్యారేజీలో పనిచేయడానికి పంపబడ్డాడు.

   ఇ) ఖాళీ సమయంలో ఇస్మాయిల్ మరియు కాటీ చెట్టు ఎక్కుతున్నారు.

   ఈ) కాథరిన్ జ్వరంతో బాధపడుతోంది. కానీ ఆమె తల్లిదండ్రులామెను డాక్టర్ వద్దకు తీసుకెళ్ళలేదు.

   ఉ) జన్‌ప్రీత్‌కు చెడిపోయిన ఆహారం వడ్డించబడింది.

నోట్స్

ఊ) 'దుగ్గా' తన పేరును మార్చుకోవాలని అనుకుంటున్నాడు.

ఎ) రేణు తల్లిదండ్రులు విడిపోయారు. ఆమె తన తల్లితో ఉండాలని అనుకుంటున్నది. కానీ, ఆమె తండ్రి ఆమెను తనవెంట తీసుకొని వెళ్ళాడు.

3. IPECను విస్తరించండి. దాని ఉద్దేశ్యాన్ని వ్రాయండి.

4. ప్రమాదకర స్థలాలలో పనిచేస్తున్న బాలకార్మికులను విముక్తిచేసి, తిరిగి వారిని వారి ఇళ్ళకు చేర్చడానికి మనదేశంలో జాతీయస్థాయిలో చట్టంగా తీసుకురాబడిన విధానమేది?

## 13.3.2 పాఠశాల లోపల బాలల హక్కుల ఉల్లంఘన

ఇప్పటివరకు మీరు, బాలల హక్కులనేవి ఎలా, ఎవరిచేత ఉల్లంఘనకు గురౌతున్నాయో తెలుసుకున్నారు. పాఠశాలల్లో కూడా బాలల హక్కులు ఉల్లంఘనకు గురౌతాయనే విషయాన్ని మీరు నమ్ముతారా? అలాంటి సందర్భాలకు అనేక ఉదాహరణలున్నవి. ఇప్పుడు మనం, పాఠశాల లోపల బాలల హక్కులు ఉల్లంఘించబడుతున్న విషయం గురించి తెలుసుకుందాం.

బాలబాలికలు అనేవారు పాఠశాల యొక్క ఒక కీలక భాగమని మరియు వారంతా వేరువేరు సామాజికార్థిక మరియు సాంస్కృతిక నేపథ్యాల నుండి పాఠశాలకు వస్తారని మనకందరికీ తెలుసు. పాఠశాల అనేది సమాజానికి ఒక చక్కని ప్రతిబింబం. ఇక్కడ బాలబాలికలందరూ ఒకేవిధమైన పాఠ్యపుస్తకాలను చదవాల్సి ఉంటుంది. ఒకేరకమైన పనులు చేయవలసి ఉంటుంది. ఒకే రకమైన నియమనిబంధనలు పాటించవలసి ఉంటుంది. అదేవిధంగా, ఉన్నత విద్యాప్రమాణాలను సాధించవలసి ఉంటుంది. ఒకవేళ వారు పాఠశాల అంచనాలకు తగినట్లుగా ప్రవర్తించకపోయినా, ఫలితాలను సాధించలేకపోయినా చాలాసార్లు వారు నిరాదరణకు గరౌతారు. నిందించబడతారు లేదా శిక్షించబడతారు.

పాఠశాలలో శిక్షలనేవి, తరగతి గదిలో నిలబెట్టడం దగ్గరనుండి హింసించడం వరకూ రకరకాలుగా ఉంటాయి. పిల్లలు ఏవిధంగా శిక్షించబడుతున్నారో మరియు వారి హక్కులెలా ఉల్లంఘించబడుతున్నాయో అనే విషయాన్ని ప్రచార, ప్రసార సాధనాలు వెలుగులోకి తెచ్చాయి. పిల్లలు తరగతి గదిలో డస్టరుతో, స్కేలుతో, కర్రతో లేదా టీచరుకు ఏ వస్తువు అందుబాటులో ఉంటే ఆ వస్తువుతో కొట్టబడతారు. పిల్లలను ఎండలో నిలబెట్టిన, వంగబెట్టిన, మోకాళ్ళమీద కూర్చోబెట్టిన, గుంజీళ్ళు తీయించిన సందర్భాలకు చాలా ఉదాహరణలున్నవి. వారి వారి విద్యావిలువలతో సంబంధం లేకుండా శిక్షలు విధించబడతాయి. (ఎక్కువసార్లు వ్రాసుకొని రమ్మనడం వంటివి). విరామ సమయంలో కూడా పిల్లలు బలవంతంగా చదివించబడతారు. తరగతిలో, పాఠశాలలో, ఇతరుల ముందు వారు మానసికంగా వేదించబడతారు కూడా! పిల్లలు గుణాత్మక విద్యను పొందే హక్కును కలిగియున్నప్పటికీ, కొన్ని పాఠశాలలు తగినంతమంది అర్హతలున్న ఉపాధ్యాయులను నియమించడం లేదు. ఉన్నంతలో పాఠశాలల్ని నడిపిస్తున్నారు. మరుగుదొడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నవి. మరియు త్రాగునీటి సౌకర్యములు అరకొరగానే ఉంటున్నది. చాలా ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలు చలికాలంలోనూ, వానాకాలంలోనూ

క్రిందనే, అనగా మట్టిలోనే లేదా బండలు పరచిన నేలపైనే కూర్చోవలసి వస్తున్నది. చాలా మంది పిల్లలు, వాళ్ళ మాతృభాషతో సంబంధంలేని, వారికి అర్థం కాని భాషలో బోధించబడుతున్నారు.

పాఠశాలలు చాలా తరచుగా, బాలలకు సంతోషాన్నిచ్చే స్థలాలుగా కాకుండా, శిక్షలను మరియు హింసను ఇచ్చే ప్రదేశంగా మారిపోతున్నాయి. అక్కడ పిల్లల భద్రతకు మరియు రక్షణకు ఎలాంటి హామీ లేకుండాపోయింది. ఈ వాస్తవాలను మీరు అంగీకరిస్తారా? బాలల హక్కుల ఈ ఉల్లంఘనలన్నీ పాఠశాలలోపలనే సంభవించడం లేదా?

మీ పాఠశాలలో బాలల హక్కులు ఏవిధంగా ఉల్లంఘించబడుతున్నవి? వాటిలో ఏవైనా మూడు సందర్భాలను వ్రాయండి.

1. ..........................................................................................

2. ..........................................................................................

3. ..........................................................................................

ఇవన్నీ బాలుడు / బాలిక పాఠశాలను ఇష్టపడేలా చేస్తాయా? ఇలా అయితే బాలలు పాఠశాలకు రావడానికి ఇష్టపడతారా? వారు పాఠశాలలో ఉంటారా? లేక పారిపోతారా? పాఠశాల ముగియగానే చివరిగంట విన్నప్పుడు పిల్లలంతా ఎందుకు సంబరంగా ఉంటారు? ఉపాధ్యాయులు బడికి రానిరోజున, సెలవుపెట్టిన రోజున పిల్లలెందుకు సంతోషంగా ఉంటారు. పిలల్ని, సెలవులకోసం ఆతృతగా ఎందురుచూసేలా చేస్తున్నదేమిటి?

ఏ పాఠశాల కూడా, ఏ బాలుడు / బాలికను శిక్షించకూడదని మనందరికీ తెలుసు. బాలల హక్కులను పరిరక్షించడానికి కమీషన్లు, ప్రభుత్వ విధానాలు ఎన్నో ఉన్నవి. తదుపరి ఉపవిభాగంలో మనం వీటి గురించి తెలుసుకుందాం.

## మీ ప్రగతిని సమీక్షించుకోండి 6

1. ఒక పాఠశాలలో ఈ క్రింది పరిస్థితులు క్రమంతప్పకుండా కొనసాగుతున్నవి. వాటిలో ఏవి బాలల హక్కుల ఉల్లంఘన క్రిందికి వస్తాయో వాటిని ✓ గుర్తుతో సూచించండి.

   అ) పిల్లలందరూ తమ తరగతి గదులను ఊడ్చుతారు

   ఆ) కొందరు పిల్లలు ఉపాధ్యాయుల స్టాఫ్‌రూంలోని భోజనాల బల్లను తుడవవలసి వస్తున్నది.

   ఇ) 7వ తరగతి విద్యార్థులు మధ్యాహ్నభోజన సమయంలో ప్రాథమికస్థాయి విద్యార్థులకు త్రాగునీటిని అందిస్తున్నారు.

   ఈ) పదవ తరగతి విద్యార్థులు ప్రాథమిక తరగతుల పిల్లలకు భోజనానంతరం పళ్ళాలు కడుక్కొనే విషయంలో సహాయపడుతున్నారు.

   ఉ) ప్రార్థనకు ఉదయం ఆలస్యంగా వచ్చిన పిల్లలందరినీ పాఠశాల చుట్టూ పది రౌండ్లు పరుగెత్తమని చెప్పారు.

నోట్స్

ఎ) పిల్లలు పాఠశాలలో ఒక మొక్కను నాటడానికి గుంతను తవ్వారు

ఏ) ఫాతిమా బురఖా ధరించుటకు అనుమతించబడలేదు.

### 13.3.3 బాలల హక్కుల రక్షణ కమీషన్లు మరియు చట్టాలు

**సదుపాయాలు**

మనదేశంలో బాలల హక్కులను రక్షించడానికి అనేక ఏజెన్సీలు, ప్రభుత్వేతర సంస్థలు (ఎన్జీవోలు) కూడా పనిచేస్తున్నవి. మన భారతదేశం సమాఖ్య లక్షణాలతో ఏర్పడింది. కాబట్టి బాలల హక్కులను రక్షించడానికి జాతీయస్థాయిలో ఒక కమీషన్ (National Commission ofr Protection of Child Rights - NCPCR) మరియు రాష్ట్ర స్థాయిలో ఒక కమీషన్ (State Commission for Protection of Child Rights - SCPCR) ఉన్నవి NCPCR అనేది, మన రాజ్యాంగం బాలలకు హామీనిచ్చిన హక్కులను పర్యవేక్షించుటకు మరియు పరిరక్షించుటకు, 2007 మార్చి 5వ తేదీన ఏర్పాటు చేయబడింది. ఈ హక్కులలో చట్టం ముందు పిల్లలందరికీ సమానత్వం, 6 నుండి 14 సం॥ల మధ్య వయసు గల బాలబాలికలందరికీ ఉచిత నిర్బంధ విద్య, అక్రమ రవాణా మరియు బలవంతపు చాకిరి నుండి నిరోధించబడుట మరియు బాలకార్మికులుగా మారుటనుండి నిరోధించబడుట మొదలగునవి కూడా చేర్చబడి ఉన్నవి. ఇవి విధానపరమైన మార్గదర్శకాలకు సంబంధించిన అంశాలను మరియు శారీరక శిక్షల నిషేధానికి సంబంధించిన తగవులను పరిష్కరిస్తాయి. రాష్ట్రంలో SCPCR అనేది, జాతీయస్థాయిలోని NCPCR యొక్క మార్గదర్శకాలననుసరించి పనిచేస్తుంది. మీ రాష్ట్రంలో SCPCR ఉన్నదా? ఉంటే అది సాధించిన అంశాలను గురించి తెలుసుకోండి. మరియు ఆ విషయాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించండి.

బాలల హక్కులకు సంబంధించి బాగా ప్రసిద్ధి చెందిన ఒక ప్రభుత్వేతర సంస్థ (ఎన్జీవో) CRY - Child Rights and You. ఇది UNCRC చేత నిర్వచింపబడిన నాలుగు ప్రాథమిక బాలల హక్కుల మీద దృష్టిని కేంద్రీకరించింది. అవి పిల్లల మనుగడ / జీవనం, అభివృద్ధి, రక్షణ మరియు భాగస్వామ్యం. మీ రాష్ట్రంలోగానీ లేదా మీ ప్రక్క రాష్ట్రంలోగానీ, ఈవిధంగా బాలల హక్కులను రక్షించే ఏవైనా ప్రభుత్వేతర సంస్థలు ఉన్నాయా? అలాంటి ఏజెన్సీల చేత ఏదైనా ఒక బాలల హక్కు పరిష్కరించబడిన సందర్భానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించండి.

బాలల హక్కులను ఎవరూ కాదనడానికి వీల్లేదు. ఒకవేళ ఎవ్వరైనా బాలల హక్కులను నిరాకరిస్తే, వాటిని కాపాడడానికి అనేక చట్టపరమైన సదుపాయాలున్నాయి. బాలకార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా చట్టాలున్నాయి. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకమైన న్యాయవ్యవస్థ కూడా ఉంది. విద్యాహక్కు చట్టం RTE-2009 కూడా బాలల హక్కులను పరిరక్షిస్తుంది. వీటన్నింటి దృష్ట్యా బాలుడు/ బాలిక కూడా శారీరకంగా శిక్షించబడటానికిగానీ లేదా మానసికంగా వేదించబడటానికిగానీ వీల్లేదు. ప్రతి బాలుడు / బాలిక కూడా 'మనిషి' మరియు వారు ఆ మానవీయతా విలువల నుండి మినహాయించబడకూడదు. అందువలన బాలల్ని ఎవరూ శిక్షించకూడదనే విషయాన్ని పాఠశాలలు

అర్థం చేసుకోవాలి. అలాగే పాఠశాలలు బాలల కొరకు ప్రాథమిక వసతుల్ని, ప్రత్యేక శిక్షణ మరియు నాణ్యమైన బోధనను అందించాలి.

కొన్ని రాష్ట్రాలలో బాలల హక్కుల సెల్‌లు ఉన్నవి. ఎక్కడైనా బాలల హక్కులు ఉల్లంఘించబడితే, బాలలు లేదా ప్రజలు కేవలం ఒక్క ఫోన్ కాల్‌తో తమ ఫిర్యాదును అక్కడ నమోదు చేయవచ్చును. మీ రాష్ట్రంలో అలాంటి సెల్ ఉందా? ఉంటే అది పరిష్కరించిన అంశాల గురించి సమాచారం సేకరించండి.

**మీ ప్రగతిని సమీక్షించుకోండి 7**

I. **ఖాళీలలను పూరించండి**

1. భారత రాజ్యాంగం చేత హామీనివ్వబడిన ఒక బాలల హక్కు ఏమిటంటే, ------- నుండి నిరోధించబడుట
2. 2007వ సం॥లో భారతదేశం బాలల హక్కులను పరిరక్షించుటకై --------- -------------------- ను ఏర్పాటు చేసింది
3. SCPCR యొక్క విస్తరణ రూపం -------------------------
4. ఈ క్రింది హక్కులలో వేటిని UNCRC ప్రతిపాదించింది. వాటికి వృత్తం చుట్టండి.

   i) మనుగడ / జీవించుట    ii) ఉన్నత విద్య

   iii) రక్షణ    iv) విదేశీ పర్యటనలు

   V) ఏ పాఠశాల కూడా బాలలను మానసికంగా వేదించకూడదు మరియు ------------ శిక్షించకూడదు.

## 13.3.4 బాలల హక్కులను పరిరక్షించడంలో ఉపాధ్యాయుని పాత్ర

గత విభాగంలో మీరు, పాఠశాలలో తరచుగా బాలల యొక్క కొన్ని హక్కులు నిరాకరించబడటాన్ని లేదా ఉల్లంఘించబడటాన్ని గురించి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుడనేవాడు పాఠశాల వ్యవస్థలో చాలా కీలకమైన వ్యక్తి, ఎందుకంటే అతడు/ఆమె బాలలతో ప్రత్యక్ష సంబంధాన్ని కలిగియుంటుయేకాక, బాలల యొక్క సర్వతోముఖాభివృద్ధిలో చాలా క్రియాశీలక పాత్ర పోషిస్తారు.

**బాలుడు / బాలిక యొక్క హుందాతనాన్ని గౌరవించుట**

పాఠశాలకు ప్రతి బాలుడు / ఆలిక కూడా ప్రత్యేకమైనవారే. బాలల యొక్క మానవీయ హుందాతనాన్ని పాఠశాల గౌరవించి తీరాలని బాలల హక్కుల కమీషన్ CRC పేర్కొన్నది. పాఠశాల అనేది బాలలకు నియత విద్యనందించడానికి మరియు వారిలో స్వీయ క్రమశిక్షణను పెంపొందించడానికి ఉద్దేశించబడినట్టిది. వీటిని సాధించడానికి పాఠశాలలు అనుసరించే పద్ధతులు శాస్త్రీయమైనవై మరియు బాలల హక్కుల కమీషన్ సిఆర్‌సి యొక్క సూచనలకు అనుసరించబడినవై ఉండాలి. పాఠశాలలు బాలల మానవీయ హుందాతనాన్ని వారి వ్యక్తిత్వాన్ని కాపాడుటలో ఎలాంటి రాజీ పడకూడదు.

నోట్స్

ఉపాధ్యాయునిగా మనం, పిల్లలలో క్రమశిక్షణను సాధించే ఉద్దేశ్యంతో వారిపట్ల కఠినంగా ఉండటాన్ని, శారీరక శిక్షలకు పాల్పడటాన్ని మానుకోవాలి. పిల్లల్లో క్రమశిక్షణా భావము అంతర్గతంగా పెంపొందించడానికి కృషిచేయాలి. పాఠశాలలో పిల్లలకు ఏర్పడే ప్రతిసంబంధమూ కూడా వారికి చాలా ముఖ్యమైనది కావడంవల్ల, మనం వారితో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తూ, వారిని మనం చాలా జాగ్రత్తగా చూసుకుంటామనే విషయాన్ని వారికి తెలిసేలా ప్రదర్శించాలి. ఉపాధ్యాయుడు బాలల మానవీయ హుందాతనాన్ని గౌరవించడాన్ని చూసే సందర్భాలకు ఏవైనా రెండు ఉదాహరణల్ని వ్రాయండి.

1. ..............................................................................................

2. ..............................................................................................

**బాలల భాగస్వామ్యాన్ని పెంచుట**

బాలలకోసం ప్రజాస్వామికమైన పాఠశాల వాతావరణాన్ని ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను సిఆర్‌సి చెప్పింది. బాలలు తమ భావాలను స్వేచ్ఛగా ప్రకటించే అవకాశం పాఠశాలలో ఉండాలని మరియు పాఠశాలలో వారికి తగిన ప్రాధాన్యత తప్పకుండా ఉండాలని సిఆర్‌సి పేర్కొన్నది. తరగతి ప్రక్రియలో పిల్లల భాగస్వామ్యాన్ని స్వాగతించుటకు ఉపాధ్యాయుడు తగిన ప్రజాస్వామిక వాతావరణాన్ని అందించాలి. ఇది మానవ హక్కులకు హామీనివ్వడంతోపాటు, విద్యార్థులు ప్రజాస్వామిక విలువలను అర్థం చేసుకొని గౌరవించేలా మరియు వారి క్రియాశీలక అభ్యసన ప్రక్రియ కొరకు తగిన షరతులను వారే రూపొందించుకునేలా చేస్తుంది. విద్యార్థులకు ప్రత్యేక సంబంధం కలిగిన పాఠశాల కార్యక్రమాలన్నింటిలోనూ కౌన్సిల్ జోక్యం కలిగించుకోవచ్చును. అందులో ఒకటి, పాఠశాలల్లో జాతీయ పండగలను నిర్వహించుట. మీ పాఠశాలలో పిల్లలందరూ పాల్గొనే ఏవైనా రెండు కార్యక్రమాలను పేర్కొనండి.

1. ..............................................................................................

2. ..............................................................................................

**బాలల కొరకు పాఠశాలలో భయరహిత, ఆందోళన రహిత, ఉద్రేక రహిత వాతావరణాన్ని సృజించుట**

చాలా పాఠశాలల్లో పిల్లలు తరచుగా, కొందరు ఉపాధ్యాయులకు, కొన్ని విషయాలకు భయపడతారు. మరియు కొన్ని పనులంటేనే విపరీతంగా నొచ్చుకుంటారు. మదింపులు మరియు పరీక్షల సమయంలో పిల్లలలో విపరీతమైన ఆందోళన, ఉద్రేకం ఉంటాయి. పిల్లల వ్యక్తిగత స్థాయిలో మరియు పిల్లలు సాధించే విద్యాప్రమాణాల స్థాయిలో భేదాలున్నప్పటికీ, అన్ని పాఠశాలలు విద్యార్థులందరికీ ఒకేరకమైన పరీక్షాంశాలను ఇస్తాయి. దీనివల్ల, పిల్లలు, ఆ పరీక్షాంశాలను సరిగ్గా ఎదుర్కోలేని సందర్భంలో వారిలో విపరీతమైన భయాందోళనలు కలుగుతాయి. పిల్లల యొక్క వైయక్తిక భేదాలను దృష్టిలో పెట్టుకొని, వారి అవసరాలను గౌరవిస్తూ, వారికనుగుణమైన పరీక్షా మరియు మూల్యాంకనా విధానాలను వేరువేరుగా అవలంబిస్తూ, ఉపాధ్యాయుడు పిల్లల కొరకు ఒక అనుకూల వాతావరణాన్ని సృజించగలడు. తద్వారా వారిలో భయాందోళనల్ని నిరోధించగలడు.

మీ పాఠశాలలో విదార్థులెప్పుడు ఎక్కువ భయాందోళనలకు గురవుతారు?

నోట్స్

1. ..........................................................................................................

2. ..........................................................................................................

3. ..........................................................................................................

విద్యార్థులలో భయాందోళనల్ని తగ్గించడానికి ఒక ఉపాధ్యాయునిగా మీరేం చేస్తారో ఏవైనా రెండు మార్గాలను వ్రాయండి.

1. ..........................................................................................................

2. ..........................................................................................................

**లింగ సమానతను ప్రదర్శించుట**

లింగ సమానత అనేది ప్రతి బాలుడు / బాలిక యొక్క హక్కు. పాఠశాల బాలురను, బాలికలను అన్ని విషయాలలోనూ, ప్రధానంగా బాధ్యతలను పంపిణీ చేసే సందర్భాలలో సమానంగా పరిగణించాలి. లింగపరమైన పాత మూసవిధానాలకు సంబంధించిన సంప్రదాయక వ్యక్తిత్వాలను (తరతరాలుగా పాతుకుపోయిన ఆలోచనలు... ఉదా: అమ్మాయిలు గదిని ఊడ్చడం, శుభ్రపరచడం, అబ్బాయిలు కుర్చీలు, బెంచీలు ఎత్తి బయటపెట్టడం వంటివి) నిరోధించాలి.

బాధితులకు లేదా నిష్ప్రయోజన సమూహాలకు అవసరమైన చోట ప్రత్యేక ప్రాధాన్యతలిచ్చే లేదా ప్రత్యేక సదుపాయాలను కలుగజేసే ధనాత్మక పక్షపాతమును ఆచరించవచ్చును. ఉదాహరణకు పాఠశాలల్లో ఆడపిల్లల కొరకు ఒక విశ్రాంతి గదిని నిర్మింపజేయుట.

పాఠశాలలో బాలురకు, బాలికలకు విడివిడిగా ఇంకా ఏమేం ఉంటే బాగుంటుందని మీరు అనుకుంటున్నారు?

..........................................................................................................

ఇప్పటి వరకు మనం, బాలల హక్కులను పరిరక్షించడానికి ఉపాధ్యాయులు అనుసరించదగిన కొన్ని మార్గాలను గురించి చర్చించాం. ఇంకా ఏ ఇతర మార్గాలు, పద్ధతుల ద్వారా ఉపాధ్యాయులు బాలలకు హక్కులను హామీనివ్వగలరు? ఏవేని ఐదింటిని ఈ క్రింద వ్రాయండి.

1. ..........................................................................................................

2. ..........................................................................................................

3. ..........................................................................................................

4. ..........................................................................................................

5. ..........................................................................................................

ఆ విధంగా, ఉపాధ్యాయుడనేవాడు పాఠశాలలో బాలల హక్కుల్ని పరిరక్షించే ఒక ముఖ్యమైన ఉపకరణముగా ఉండగలడు. ఇది కేవలం బాలలకు పాఠశాలను సంతోషకరమైన అనుభవంగా మార్చడం మాత్రమేగాక, వారి యొక్క సర్వతోముఖాభివృద్ధికి కూడా తోడ్పడుతుంది.

నోట్స్

### మీ ప్రగతిని సమీక్షించుకోండి 8

1. సరియైన సమాధానాన్ని ✓ గుర్తుతో సూచించండి.

1. బాలలు హక్కులను పరిరక్షించాల్సిన అవసరముంది ఎందుకంటే...

   అ) బాలలకు వారి హక్కులను గురించి తెలియదు

   ఆ) బాలలకు వారి హక్కులను అనుభవించడం తెలియదు

   ఇ) బాలలు పెద్దలు చెప్పినట్లుగా వింటారు

   ఈ) బాలలు అపరిపక్వంగా ఉంటారు

2. బాలల హక్కులను పరిరక్షించానికి సంబంధించి, ఈ క్రిందివానిలో ఏది 'నిర్ధారణ' కాదని చెప్పగలం?

   అ) విద్యార్థి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం

   ఆ) విరామ సమయంలో బోధన జరుపడం

   ఇ) పిల్లలు తమ భావాలను స్వేచ్ఛగా ప్రకటించేలా చూడటం

   ఈ) వైయుక్తిక భేదాలను గౌరవించడం

3. ఈ క్రింద ఇవ్వబడిన వానిలో ఉపాధ్యాయుడు పాటించే ఏ చర్య, అతడు బాలల హక్కులను గౌరవిస్తున్నాడని తెలియజేస్తుంది. ✓ గుర్తుతో సూచించండి.

   అ) అభ్యాసకుని కేంద్రీకృత బోధన.

   ఆ) అభ్యసనలో వెనుకబడినవారిని పాఠశాల నుండి పంపివేయుట.

   ఇ) పిల్లల వ్యక్తిగత అవసరాలను బట్టి అభ్యసన వాతావరణాన్ని కల్పించుట.

   ఈ) కఠినతరమైన పరీక్షల షెడ్యూల్ రూపొందించుట.

   ఉ) ఆట వస్తువులను సమకూర్చుట.

   ఊ) జబ్బుపడిన పిల్లలకు వైద్య చికిత్స తీసుకోమని సలహానిచ్చుట.

   ఎ) ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ప్రత్యేక అవసరాలు గల వారికోసం ఏర్పాటుచేయబడిన ప్రత్యేక పాఠశాలలకు వెళ్ళమని సలహా ఇచ్చుట.

## 13.4 సారాంశం

ఈ యూనిట్‌లో మీరు హక్కులు మరియు బాలల హక్కులను గురించిన పలు అంశాలను అధ్యయనం చేశారు. హక్కులనేవి వ్యక్తుల యొక్క మరియు సమాజం యొక్క సంక్షేమానికి అత్యంతావశ్యకమైనవనే విషయం మీకు తెలుసు. ప్రపంచంలోని ప్రజలకు హక్కులను హామీ ఇవ్వడానికి, ఒక అంతర్జాతయ సంస్థగా ఐక్యరాజ్యసమితి అనేక ప్రయత్నాలను చేసింది. వాటిలో పేర్కొనదగినది, 1948 మానవ హక్కుల ప్రకటన. ఇది ఒక ప్రాంతంలోని ప్రజల హక్కులను గౌరవించడాన్ని మరియు ఆ హక్కులను

పరిరక్షించడానికి తగిన పరిస్థితులను కల్పించడాన్ని గురించి నొక్కి చెప్పింది. మరియు ఆ విషయాలకు తగిన గుర్తింపును తెచ్చింది. UNDHRలో బాలల హక్కులు ఒక భాగంగా ఉన్నప్పటికీ కూడా, ప్రపంచంలోని బాలల యొక్క దుర్భరమైన దయనీయమైన, పేదరికపు పరిస్థితులను గమనించిన ఐక్యరాజ్యసమితి, బాలల హక్కులకు అత్యధిక ప్రాధాన్యతనివ్వవలసిన అవసరమున్నదని గుర్తించింది. దాంతో, 1989లో అది 'బాలల హక్కుల ఒడంబడిక'ను ఏర్పరచడమే గాకుండా, ఆ ఒడంబడికపై సంతకం చేసిన దేశాలన్నీ తమ తమ ప్రాంతాలలో బాలల హక్కులకు హామీనివ్వడం తప్పనిసరి చేసింది. భారతదేశం కూడా 'బాలల హక్కుల ఒడంబడిక'పై సంతకం చేసినందున, ఆ నిబంధనలకు కట్టుబడి, అది దేశంలోని ప్రతి బాలుడు/బాలిక సంతోషకరమైన బాల్యాన్ని అనుభవించడానికి మరియు బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి తన శాయశక్తులా కృషి చేస్తున్నది. వీటిని సాధించడానికి అనేక విధానాలు మరియు కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింది. ఈ దిశలో బాలలకు ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం RTE-2009 అనేది ఒక ముందడుగుగా చెప్పవచ్చు. అందువల్ల, ఉపాధ్యాయులుగా మనం పాఠశాలలో పిల్లలకు స్నేహపూరిత వాతావరణాన్ని నెలకొల్పడంలో మరియు పాఠశాల అనుభవం పిల్లలకు సంతోషకరమైనదిగా, ఇష్టమైనదిగా, స్వేచ్ఛాపూరితమైనదిగా ఉండేలా చూడటంలో పూర్తి బాధ్యతను కలిగియున్నామనే విషయాన్ని గుర్తించాలి.

## 13.5 మీ ప్రగతిని సమీక్షించుకోండి - సమాధానాలు

### మీ ప్రగతిని సమీక్షించుకోండి - 1

1. క్రింది కొన్ని వాక్యాలు ఇవ్వబడినవి. వాటిలో ఏవి హక్కుల లక్షణాలను కలిగియున్నవో వాటిని ✓ గుర్తుతో సూచించండి.

   ప్రజలకు

   ప్రజలు తమ హక్కుల రక్షణ కోసం డిమాండ్ చేయగలరు

2. క్రింది కొన్ని హక్కులు ఇవ్వబడినవి. వాటిలో మానవ హక్కులు ఏవో గుర్తించి, వాటికెదురుగా 'H' అనే అక్షరాన్ని వ్రాయండి.

   ఆహారాన్ని పొందడం H

   శుభ్రమైన మంచి, త్రాగునీటిని పొందే సదుపాయ H

   భావప్రకటన చేయడము H

3. ఖాళీలను పూరించండి

   అ) ప్రజలు / పౌరులు

   ఆ) Universal Declaration of Human Rights

   ఇ) డిసెంబర్, 10 వ తేదీన

   ఈ) State Commission on Protection of Human Rights

నోట్స్

## మీ ప్రగతిని సమీక్షించుకోండి – 2

I ఈ క్రింది వాక్యాలు సత్యమో లేక అసత్యమో గుర్తించండి. వాక్యాల కెదురుగా ఇవ్వబడిన గడులలో సత్యము అయితే 'T' అని, అసత్యము అయితే 'F' అని వ్రాయండి.

1. బాలుడు / బాలికగా ఉండటానికి గరిష్ట వయసు పరిమితి 18 సం॥లు (T)
2. పిల్లలకు ఇతరుల గురించి తప్పుగా మాట్లాడే హక్కు ఉంది (F)
3. బాలల హక్కుల్ని అన్ని సందర్భాలలో గౌరవించాల్సిన అవసరం లేదు (F)
4. ప్రపంచంలోని చాలా ప్రాంతాలలో బాలలు సురక్షితంగా లేరు (T)
5. బాలల సంక్షేమం కోసం పనిచేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలకున్నది (T)

II. ఈ క్రిందివానిలో ఏవి బాలల హక్కులో వానిని గుర్తించి, వాటిని ✓ గుర్తుతో సూచించండి.

1. విరామ సమయాన్ని పొందగలిగే హక్కు ✓
2. కుటుంబంతోపాటు జీవించగలిగే హక్కు ✓
3. ఏ రకమైన పనినైనా చేయగలిగే హక్కు ×
4. దోపిడి నుండి కాపాడబడే హక్కు ✓
5. విద్యను పొందే హక్కు ✓

## మీ ప్రగతిని సమీక్షించుకోండి – 3

I. ఖాళీలలను పూరించండి.

1. మానవ హక్కుల
2. 1990
3. బాలల హక్కులేమిటి?
4. UNESCO మరియు UNICEF

## మీ ప్రగతిని సమీక్షించుకోండి – 4

I. ఖాళీలను పూరించండి.

1. ఏప్రిల్ 1, 2010
2. ఉచిత మరియు నిర్బంధ
3. 6 నుండి 14
4. అభ్యాసకుని కేంద్రీకృత లేదా శిశుకేంద్రీకృత

నోట్స్

## మీ ప్రగతిని సమీక్షించుకోండి – 5

1. బాలకార్మిక వ్యవస్థ నుండి నిరోధించబడే హక్కు.
2. కొందరు పిల్లలకు సంబంధించి విషయాలు క్రింది వాక్యాలలో ఇవ్వబడినవి. వాటిలో ఏది బాలల హక్కుల ఉల్లంఘనకు సంబంధించినదో, దానిని ✓ గుర్తు చేత సూచించండి.

   ఆ) ఇషాన్ కారు గ్యారేజీలో పనిచేయడానికి పంపబడ్డాడు ✓

   ఈ) కాథరిన్ జ్వరంతో బాధపడుతోంది. ఆమె తల్లిదండ్రులు ఆమెను డాక్టరు వద్దకు తీసుకెళ్ళలేదు. ✓

   ఉ) జన్‌ప్రీత్‌కు చెడిపోయిన ఆహారం వడ్డించబడింది ✓

   ఊ) రేణు తల్లిదండ్రులు విడిపోయారు. ఆమె తన తల్లితో ఉండాలని అనుకుంటున్నది. కానీ, ఆమె తండ్రి ఆమెను తనవెంటన తీసుకొని వెళ్ళాడు. ✓
3. International Programme for Elimination of Child Labour. బాలకార్మిక వ్యవస్థను రూపుమాపడం
4. A National Policy on Child Labour. ఇది 1987లో రూపొందించబడింది.

## మీ ప్రగతిని సమీక్షించుకోండి – 6

1. ఒక పాఠశాలలో ఈ క్రింది పరిస్థితులు క్రమంతప్పకుండా కొనసాగుతున్నవి. వాటిలో ఏవి బాలల హక్కుల ఉల్లంఘన క్రిందికి వస్తాయో, వాటిని గుర్తుతో ✓ సూచించండి.

   ఆ) కొందరు పిల్లలు ఉపాధ్యాయుల స్టాఫ్ రూంలోని భోజనాల బల్లను తుడవవలసి వస్తున్నది ✓

   ఉ) ప్రార్థనకు ఉదయం ఆలస్యంగా వచ్చిన పిల్లలందరినీ పాఠశాల చుట్టూ పది రౌండ్లు పరుగెత్తమని చెప్పారు. ✓

   ఊ) పిల్లలకు ఆటవస్తువుల సౌకర్యం పాఠశాలలో ఉన్నప్పటికీ, వారు ప్రతిరోజూ ఏ ఆటవస్తువులూ లేకుండానే ఆడుకొంటున్నారు ✓

   ఏ) ఫాతిమా బురఖా ధరించుటకు అనుమతించబడలేదు ✓

## మీ ప్రగతిని సమీక్షించుకోండి – 7

I ఖాళీలను పూరించండి.

1. బాలకార్మిక వ్యవస్థ
2. National Commission on Protection of Child Rights
3. State Commission on Protection of Child Rights

నోట్స్

4. ఈ క్రింది హక్కులలో వేటిని UNCRC ప్రతిపాదించింది. వాటకి వృత్తం చుట్టండి.

   (i) మనుగడ జీవించుట (ii) ఉన్నత విద్య

   (iii) రక్షణ (iv) శారీరకంగా శిక్షించకూడదు

**మీ ప్రగతిని సమీక్షించుకోండి - 8**

I సరియైన సమాధానాన్ని ✓ గుర్తుతో సూచించండి

1. ఈ) బాలలు అపరిపక్వంగా ఉంటారు ✓
2. ఆ) విరామ సమయంలో బోధన జరుపడం ✓
3. ఈ క్రింద ఇవ్వబడిన వాటిలో ఉపాధ్యాయుడు పాటించే ఏ చర్య, అతడు బాలల హక్కులను గౌరవిస్తున్నాడని తెలియజేస్తుంది. ✓ గుర్తుతో సూచించండి

   అ) అభ్యాసకుని కేంద్రీకృత బోధన ✓

   ఇ) పిల్లల వ్యక్తిగత అవసరాలను బట్టి అభ్యసనన వాతావరణాన్ని కల్పించుట ✓

   ఉ) ఆటవస్తువులను సమకూర్చుట ✓

   ఊ) జబ్బుపడిన పిల్లలకు వైద్యచికిత్స తీసుకోమని సలహానిచ్చుట ✓

## 13.6 సంప్రదింపు గ్రంథాలు


- Dev Arjun, Dev Indira and Das Supta (1996), Human Rights - A Source book, News Delhi. NCERT
- NPE (1986). National Policy on Education, New Delhi. MHRD
- Rao, Digumart Bhaskara (2011). Right to Education. Hyderabad. Neelkamal Publication Pvt Ltd.
- Gazettee (2009) The Gazettee of India. New Delhi. Authority. 27th August.


## 13.7 అభ్యసన కృత్యాలు

1. మానవ హక్కులు మనకెందుకు ముఖ్యమైనవి?
2. మీ పాఠశాలలో మీరు, మానవహక్కుల దినోత్సవాన్ని ఎలా జరుపుకుంటారో వ్రాయండి.
3. పాఠశాలలో ఏదైనా ఒక బాలల హక్కు ఉల్లంఘించబడిన సందర్భానికి ఉదాహరణను పేర్కొనండి. ఆ సందర్భంలో మీరు ఉండి ఉంటే ఏవిధంగా ఆ బాలల హక్కును పరిరక్షిస్తారో వివరించండి.
4. ఎవరైనా కొందరు బాలకార్మికులను కలుసుకోండి. వారు పాఠశాలకు రాకపోవడానికి గల కారణాలను వారితో చర్చించండి. అలాంటి పిల్లల కొరకు పాఠశాల ఏం చేయగలదు?
5. ప్రపంచంలోని బాలలందరికీ బాలల హక్కులను వర్తింపజేయడానికి, ఐక్యరాజ్యసమితి చేసిన కృషిని, ప్రయత్నాలను వివరించండి.

6. పాఠశాలలో బాలలకు తప్పనిసరిగా సదుపాయం కల్పించవలసిన ఏవేని రెండు బాలల హక్కులను పేర్కొనండి. ఆ హక్కులను పాఠశాలలో వారు స్వేచ్ఛగా అనుభవించడానికి తగిన వాతావరణాన్ని మీరెలా ఏర్పరుస్తారో తెలియజేయండి.
7. పాఠశాల అనేది బాలలకు ఒక సంతోషకరమైన ప్రదేశంగా ఉండేలా, పాఠశాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుని పాత్ర ఎట్టిదో చర్చించండి.
8. పాఠశాలలో బాలురను బాలికలను సమానంగా పరిగణించి గౌరవించేలా, ఏదైనా ఒక సహపాఠ్యాంశ కార్యక్రమాన్ని రూపొందించి, దానిని వివరించండి.
9. బాలల హక్కులను పరిరక్షించడం గురించి విద్యాహక్కు చట్టం RTE – 2009 ఏం చెబుతోంది?
10. బాలల హక్కుల పరిరక్షణ కొరకు, ప్రతి రాష్ట్రంలో 'రాష్ట్ర బాలల హక్కుల కమిషన్' ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను వివరించండి.